ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-1-2023 సోమవారం సంపుటి : 28 సంచిక : 353, పేజీలు : 10+6 వెల : 6.50

అసోం సీఎంకు షారుఖ్ ఫోన్

మోడీ సెక్యూరిటీలోకి బోగస్ ఎన్ఎస్‌జి గార్డు

5లో



కోనసీమ ప్రాంతంలో ప్రాచుర్యం పొందిన ప్రభల తీర్థం

## గణతంత్ర ఉత్సవాలకు 'ప్రభల తీర్థం'

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు మన పల్లె సం ప్రదాయాలకు, ఆచారాలకు అద్దం పట్టే ప్రభల తీర్థం ఒక శకటంగా ఎంపికైంది. అంబేద్కర్ కొనసీమలో సంక్రాంతి సందర్భంగా ప్రజలంతా వర్గ,వర్ణ సామాజిక రహితంగా పాలు పంచుకునే ఉత్సవం ప్రభల తీర్థం, ప్రభలన్ని మన ప్రకృతిని, సంప్రదాయక కళానైపుణ్యాన్ని ప్రతిబింబిస్తూ, మూర్తిత్వాన్ని సజీవకతను నిస్తూ తీర్థంలో పాల్గొం టాయి. ఈ ఏడాది రిపబ్లిక్ ఉత్సవాల సందర్భంగా ఢిల్లీలో జరిగే శకటాల ప్రదర్శనకు ప్రభ తీర్థం ఎంపికైంది.మొత్తం 17 శకటాలు గణతంత్ర ఉత్సవ కార్నివాల్‌కు ఎంపికైతే అందులో మన ప్రభల తీర్థం ఉండటంవిశేషం. సంక్రాంతి ఉత్సవాల ఇతివృత్తంగా, సహస్ర వృత్తుల సంఘటిత జీవనానికి ఈ శకటం ఆనవాలు.దగ్గర చూస్తే ప్రభ పారవశ్యానికి లోను చేస్తోంది.గణతంత్ర ఉత్సవాల్లో ప్రభల తీర్థం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కోనసీమ సంప్రదాయానికి కాదు,మొత్తం ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రభలతీర్థాలను తీసుకుని వెళ్లడం ఆనవాయితీ.

# నిరుద్యోగానికి ఇక ఫుల్‌స్టాప్

## ● రాష్ట్రంలో మానవవనరుల సద్వినియోగానికి అధిక ప్రాధాన్యం ● యువత ప్రతిభకు తగిన గుర్తింపు ● కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు: సీఎం జగన్

**విజయవాడ. జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మానవవనరులను సద్వినియోగం చేసే దిశలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో ప్రపంచ దేశాల్లో ఉత్పత్తి అయ్యే యాంత్రీక,సాంకేతిక పరికరాలను కేవల అక్షర జ్ఞానం లేకున్నా ఒక్కసారి చూసి,తిరిగి రూపొందించగలిగే యువ పనితనపు నేర్పరులున్నారు, అటువంటి వారు తగిన అవకాశాలు లేక నిస్పృహ, నైరాశ్యానికి లోనవుతున్న పరిస్థితులున్నాయన్నారు. ఇక పరిస్థితి ఉండదన్నారు. పని నిపుణత ఉన్న వారికి మరింతగా శిక్షణను ఇస్తామన్నారు. సుశిక్షితులైన ఈ మానవ వనరులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పూర్తిగా నియంత్రిస్తామన్నారు. మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించామన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు.

స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒకనిర్దిష్ట కార్యచరణ ఉండాల న్నారు. సిల్క్ డెవలప్‌మెంట్ కళాశాలల కోసం ఇప్పటి వరకు 20స్థలాలను గుర్తించినట్లు సిఎం జగన్మోహనరెడ్డికి అధికారులు వివరించారు. వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.



ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నాయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకి పైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వేచేసి దాని ప్రకారం కోర్సులను ≫2

## సలహాదారులకు ఇక స్వస్తి!

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నలుగురైదుగురుకు మించి సలహాదారులను ఉంచి మిగిలిన వారిని తొలిగించే దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో 40-50 మంది వరకు సలహాదారులు భారీవేతనాలపై పని చేస్తున్నారు. వీరిలో 4-6 మాత్రమే ప్రభుత్వానికి కొన్నిరంగాలకు మధ్య వారధులుగా తీసుకుంటున్నారు. పోనీ సలహదారుల పదవులు రాజకీయ పునరావాసాలను అనుకుంటే కొన్ని విభాగాలపై కనీస పరిజ్ఞానంలేని వారుంటున్నారు. ప్రభుత్వంనుంచి వేతనం తీసుకోవడం, ఇతర సదుపాయాలు,విఐపి ట్రిట్‌మెంట్‌లు తప్పించి వారి వల్ల ప్రభుత్వానికి ఒరిగిందిలేదు, ట్రబుల్ షూటరులైన, ఇతర కీలక పరిస్థితుల్లోనైనా ప్రభుత్వానికి 4-6గురు ఉపయోగ పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో దేవాదాయ శాఖకు సలహదారులను నియమించడంపై హైకోర్టులో కేసు నడు ≫2

# నిధులు కేంద్రానివి.. సోకులు రాష్ట్రానివి!



ఆదివారం పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి దేవాన్ష్ చౌహాన్

## కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవాన్ష్ చౌహాన్

**పుట్టపర్తిటౌన్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పథకాలకు మరియు సంక్షేమ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంటే రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ పేర్లతో ప్రచారం చేసుకుంటున్నదని కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి దేవాన్ష్ చౌహాన్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలోని సాయి అరామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లాలో రెండు రోజల పర్యటనలో తనకు పలు విషయాలు తెలిశాయని, కేంద్రం మంజూరు చేస్తుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి పేరు మార్చి తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారే కానీ, చేస్తున్న అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు, దిగువ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధికి ఏమాత్రం పొంతన లేదని, గరీబ్ కళ్యాణ్ ద్వారా ఒక్కొక్క ఇంటికి రూ.1,80,000లను కేంద్ర మంజూరు చేస్తుంటే వాటిని తాము అమలు చేస్తున్నట్లు జగనన్న గృహాల పేరు పెట్టుకోవడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఆరోగ్య సురక్ష బీమా క్రింద కేంద్రం రూ.5 లక్షలు ఇస్తుండగా, తమ పథకమని చెప్పుకోవడం సమంజసంగా లేదని, అన్నయోజన ద్వారా ఉచిత బియ్యం ఇస్తుంటే రాష్ట్రం ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ పంపిణీలో ఈ ప్రభుత్వం విఫలమైందన్నారు.

కేంద్రం ఇస్తున్న నిధులు ప్రక్కదారి పడుతున్నాయని, శ్రీసత్యసాయి జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి వందల కోట్లు కేంద్రం మంజూరు చేస్తే స్థానిక ప్రజా ప్రతినిధులు, తమ పథకాలుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వాలంటీర్ల ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నాశనం చేస్తున్నదని, అన్ని రకాలుగా ప్రజలను ప్రక్కదోవ పట్టిస్తోందన్నారు. రాష్ట్రంలో వాలంటీర్లు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలుగా మారారని, ప్రభుత్వం ద్వారా జీతాలు చెల్లిస్తుంటే పార్టీ కార్యక్రమాలకు వినియోగించు కుంటున్నారన్నారు. భారతీయ ≫2

## ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక మరో పదేళ్లు

**విజయవాడ,జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి ప్రత్యేక ఉప ప్రణాళిక (సబ్‌ప్లాన్)ను అమలు చేస్తోంది. పదేళ్ళుగా అమలు ఉన్న ఈ ప్లాన్‌ను మరో పదేళ్ల పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ ప్రణాళిక ద్వారా ఎస్సీ,ఎస్టీ పథకాలకు ప్రత్యేకించి నిధులు కేటాయిస్తారు. సంబంధిత సంక్షేమానికి వినియోగిస్తారు.గడువు ముగిసిన తరుణంలో ప్రణాళిక అమలును పొడిగించాలనే డిమాండ్‌లు సర్వత్రా వస్తున్న తరుణంలో సీఎం జగన్ సానుకూలరీతిలో స్పందించారు. ఈమేరకు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పొడిగిస్తూ తాజా ఆర్డినేన్స్‌ను ఏపీ ప్రభుత్వం జారీ చేసింది. ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్‌ద్వారా నిధుల ప్రణాళిక, కేటాయింపు, వినియోగం ప్రభుత్వం చేయనున్నది. ఎస్సీ,ఎస్టీ సంక్షేమానికి ప్రత్యేక ఉప ప్రణాళికను అమలును మరో 10ఏళ్ల పెంచడం పట్ల వైఎస్సార్సీ రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షుడు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ హర్షం వ్యక్తం చేసారు. పేద వర్గాల పట్ల ముఖ్య మంత్రి ప్రేమాపాయ్యతకు ఇది చిహ్నమని తెలిపారు.

## 'అమృత్' కింద పట్టణాలు, నగరాల్లో 239 ప్రాజెక్టులు

**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.3,151 కోట్లతో 239 ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సిఎం జగన్ ప్రభుత్వం పరిపాలనానుమతులను మంజూరు చేసింది.అమృత్-2.0 పథకం తొలి విడుతలో రాష్ట్రంలోని 106 పురపాలక సంఘాలు నగర పాలక సంస్థల పరిధిలో, నగర పాలక సంసకథల పరిధిలలో ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు. ఇందుకు సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనానుమతులు మంజూరు చేసింది. మొత్తం ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని అందిస్తోంది, ప్రాజెక్టు వ్యయంలో కొంత కేంద్రం, కొంత రాష్ట్రం, కొంత పురపాలక/ నగర పాలక సంస్థలు భరించాలి.ప్రస్తుత ప్రాజెక్టుల వ్యయాన్ని అనుసరించి కేంద్ర వాటాగా నిర్మాణ నిధులు 1,065.59 కోట్లుగా ఇస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.1,189,80 కోట్లు ≫2

# నిఘాపై నీలినీడలు!



## ఆలయంపై డ్రోన్ కెమెరా చిత్రీకరణ నిజమే..

## టిటిడిలో దుమారం రేపుతున్న వివాదం

### ఆంక్షలు సాధారణ ప్రజలకేనా? అని ప్రశ్నిస్తున్న భక్తులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "చేతులు కాలాక ఆకులు పట్టుకున్న" చందంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయభద్రత విషయంలో అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాల్సిన నిఘాభద్రత విభాగం పనితీరు తీసికట్టుగాతయారైంది. మూడునాలుగు నెలలక్రిందట ఆలయంముందుభాగం, ఆలయాన్ని ఓ డ్రోన్ కెమెరా సాయంతో వీడియో చిత్రీకరించినా భద్రత సిబ్బంది కంటపడకపోవడం, గుర్తించి చర్యలు తీసుకోలేకపోవడం టిటిడి నిఘాభద్రత విభాగం సిబ్బంది పనితీరును వెక్కిరిస్తోంది. వీడియో సామాజిక మాధ్యమాల్లో ప్రచారమై హల్‌చల్ చేయడంతో వెంటనే మేలుకున్న నిఘా భద్రత విభాగం అధికారులు, ఈ వ్యవహారం సాధ్యం కాదని కొందరు, ఒకవేళ ఆలయాన్ని చిత్రీకరించినా పాత గూగుల్‌ఫోటోను 3డి మార్పుచేశారని ఇంకొందరు కప్పిపుచ్చుకునే రీతిలో వ్యాఖ్యలు చేశారు. మరీ ఏకంగా వీడియో ఘటనను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి పరిశీలిస్తున్నామని, తదుపరి చర్యలు తీసుకుంటామని ఏకంగా టిటిడి ముఖ్యనిఘాభద్రత అధికారి ప్రకటించడం మరీ విశేషం. ఆలయం ముందు భాగంలో, ఆలయంపై డ్రోన్‌కెమెరా ఎగిరినా కనిపెట్టలేని భద్రత సిబ్బంది ఉన్నారంటే వీరి ఆగడాలు, పనితీరు ఎక్కడ వరకు ఉందనేది ఆలోచనచేయాల్సిన అవసరం ఉందని శ్రీవారి భక్తులు కోరుతున్నారు. అయితే ఈ డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరణ గత ఏడాది అక్టోబర్‌లో బ్రహ్మోత్సవాలు ముగిసినతరువాత గానీ, నవంబర్ నెలలో గానీ చేపట్టి ≫2

## కాలిఫోర్నియాలో కాల్పులు 10మంది మృతి

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలో కాల్పుల ఘటన జరిగింది. లాస్ ఏంజెల్స్ సమీపం లోని మాంటేరీ పార్క్‌లో శనివారం రాత్రి 10గంటల సమయంలో ఓ వ్యక్తి విచక్షణా రహితంగా మెషీన్ గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. చైనీయుల లూనార్ న్యూ ఇయర్ ఫెస్టివల్ వేడుకలో ఈ ఘటన జరిగింది. 10 మందికిపైగా మరణించగా, మరో ఆరుగురు గాయపడినట్లు స్థానిక మీడియా తెలిపింది. కాల్పులకు పాల్పడిన వ్యక్తినిఇంకా గుర్తించలేదు. ఘటన జరిగిన వీధిలో సియాంగ్ వాన్‌చాయి అనే వ్యక్తి రెస్టారెంట్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి ముగ్గురు వ్యక్తులు ప్రాణభయంతో రెస్టారెంట్లోకి వచ్చి తలుపులు వేసుకున్నారని, బయట నుంచి ఓ వ్యక్తి కాల్పులు జరిపాడని సియాంగ్ తెలిపారు.




నాగబాబు రోడ్లను పరిశీలిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో రోడ్లలా సర్కార్ దుస్థితి

### వైఎస్సార్సీ వ్యతిరేక శక్తులన్నీ కలవాలి: నాగబాబు

**అనంతపురం, జనవరి 22 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వ పాలన కూడా అలాగే ఉందని జనసేన పిఎసి సభ్యుడు నాగబాబు అన్నారు. అనంతపురంలో పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా తాడిపత్రి రహదారిని పరిశీలించారు. ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డులో శ్రమదానం కోసం ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డు మరమ్మత్తు శ్రమదానం కోసం నాగబాబు పిలుపునివ్వడంతో ప్రభుత్వ అధికారులు నిన్నటి నుంచి హడావిడిగా ధ్వంసమైన చెరువు కట్ట రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డు ఎలా ఉన్నాయో.. రాష్ట్ర పరిస్థితి అలాగే ఉందని ఎద్దేవా చేశారు. జనసైనికులు రోడ్డు ≫2





జమ్మూలోని కతువా ప్రాంతంలో ఆదివారం భారత్ జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్

# నిరుద్యోగానికి ఇక ఫుల్‌స్టాప్

≫ నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారులో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టైన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్ట్‌మెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో వర్కులు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓ యూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు.ఆర్బీకేలు అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు. హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కూడా ఎనీలు, ప్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు.తద్వారా భారీగా ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు.ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.. కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు,ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.



భారతమాతకు మహా హారతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎం.వెంకయ్యనాయుడు. చిత్రంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి

# నిఘాపై నీలినీడలు!

≫ వుండవచ్చునే అనుమానాలు తిరుమలలో భద్రత విభాగాల్లో చర్చమొదలైంది. ఆలయం పరిసరాల్లో సామాన్యభక్తుల సంచారంపై సవాలక్ష ఆంక్షలు, కట్టుబాట్లు,నియంత్రణలు అమలుచేసే ఉనికేమాటునే విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం, ఎస్‌పిఎఫ్, ఏపిఎస్‌పి విభాగం సిబ్బంది డ్రోన్‌చిత్రీకరణపై బాధ్యత వహించేవారెవరినే కూడా సంచలనంగా మారింది. ఆలయంపై డ్రోన్ ఎగరవేసి ఆలయాన్ని పూర్తిస్థాయిలో చిత్రీకరించడం, రెండురోజుల క్రిందట సామాజిక మాధ్యమాల్లో వీడియో బయటకు రావడంతో తిరుమలలో మరోసారి భద్రత డొల్లతనం వివాదాస్పదంగా మారింది. సాక్షాత్తు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు.. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆలయ పరిసరాల్లోనేగాక సప్తగిరులపై ఎలాంటి డ్రోన్ కెమెరాలుగానీ, హెలికాప్టర్లు, విమానాలు ప్రయాణించరాదని నిబంధనలు అమలులో ఉన్నాయి. కేంద్రప్రభుత్వం ఆధీనంలోని విమానయాన శాఖ కూడా ఈ నిబంధనలు పాటిస్తోంది.

తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా కఠిన నిబంధనలు అమలవుతున్నాయి. ఆలయం ముందు పరిసరాల్లో భక్తుల సంచారం, ఎవరు ఎలావస్తున్నారనే గుర్తించడం ఆత్యాధునిక సిసికెమెరాలు డేగకన్నతో పర్యవేక్షిస్తున్నాయి. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినా, ఇంకా ఏదేని చిన్నపొరపాటుచేసినా వెంటనే సిసికెమెరాల్లో రికార్డయ్యి కొండపైనే పిఎసి4లో ఉన్న కేంద్ర కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని సిబ్బందికి సమాచారం చేరుతుంది. దీంతో వెంటనే సిబ్బంది ఆయా పరిసరాల్లో ఉన్న భద్రత సిబ్బందిని అప్రమత్తం చేసి అవాంఛనీయఘటనలు, అభద్రతకు కారణమైన వారిని పట్టుకునే వీలుంటుంది. అయితే ఇటీవల కాలంలో ఆలయం ముందు భాగంలో కొందరు టిటిడి నిఘాభద్రత సిబ్బంది చూసీచూడనట్లు ఊదాసీనంగా వ్యవహరించడంతో ఆలయం ముందు పరిసరాల్లో అనధికార హాకర్లు వ్యాపారాలు సాగించుకుంటూన్నా, నిర్భయంగా ప్రైవేటు ఫోటోగ్రాఫర్లు ఫోటోలు తీస్తున్నా అడిగేవారే లేరంటే రాజకీయ ఒత్తిళ్ల ఏ మేరకు ఉన్నాయో వేరేచెప్పవలసిన అవసరం లేదు.

**డ్రోన్ చిత్రీకరణపై నిర్లక్ష్యానికి బాధ్యులెవరు!?**

ఎప్పుడో నాలుగునెలల క్రిందట తిరుమలలో తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఓసంస్థ ప్రతినిధి కిరణ్ అనేవ్యక్తి డ్రోన్‌సాయంతో ఆలయాన్ని చిత్రీకరించి నట్లు, తాజాగా ఆతని సామాజిక మాధ్యమం నుండి వీడియో బయటకు రావడంతో ఈ తతంగం ఆతనే చేశాడని అనుమానాలతో నిర్ధారణకు వచ్చారు. అయితే ఆదివారం సాయంత్రానికి డ్రోన్ చిత్రీకరణ నిజమేనని వార్తలు కూడా వెలుగుచూస్తున్నాయి. దీంతో ఇప్పటికే తిరుమల 1టౌన్‌పోలీసులకు టిటిడి విజిఓ బాలిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై సిఐ జగన్మోహన్‌రెడ్డి ఐపిసి 447 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు. ఇంతకీ కిరణ్ ఎవరు, ఎక్కడ పనిచేస్తున్నాడు, ఈవీడియోను సామాజిక మాధ్యమాల్లో బహిరంగం చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చింది?దీనివెనుక ఉన్న అసలు దోషులెవరనే కోణంలో తిరుమల 1టౌన్ పోలీసులు ఆరాతీస్తూ ఇప్పటికే హైదరాబాద్‌కు చేరుకున్నారు. అయితే ఆతని ఆచూకీకోసం పోలీసులు తెలంగాణా ఐటీవిభాగ పోలీసులను సంప్రదించి మరింత సమాచారంతో కిరణ్‌ను తిరుమలకు తీసుకువచ్చే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. గత మూడునాలుగు నెలల క్రిందట ఈ వీడియో చిత్రీకరణ జరిగి ఉంటుందని కోణంలో ఆలయం ముందు భాగంలో బేడిఆంజనేయస్వామి ఆలయందద్దనుంచి ఆలయ మహద్వారం గేట్, ఆలయానికి వెనుకవైపు వరకు నిఘానేత్రాల (సిసిటివి)రికార్డింగ్ ఫుటేజీలను నిశితంగా తిరగేస్తున్నారు. సాధారణంగానే ఆలయం ముందు మహద్వారం గేటేవరకు సామాన్యభక్తులను కూడా అనుమతించకుండా విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది అత్యుత్సాహం మితిమీరిపోయింది. భక్తులు కూడా గొల్లమండపం వరకే అనుమతించి పూజా కార్యక్రమాలు చేసుకునేలా చూస్తుంటారు. అలాంటిది అంతపెద్ద డ్రోన్‌కెమెరా ఎగిరినా కనిపెట్టలేకపోవడాన్ని సాధారణంగానే విచా రణతో ముగిస్తే సెక్యూరిటీ సిబ్బందితప్పిదాలను సమర్థించినట్లవుతుందని పలువురు శ్రీవారి భక్తులు అభిప్రాయం వెలిబుస్తున్నారు. ఈనిర్లక్ష్యంలో ఎవరిపై వేటు పడుతుంది?ఎవరిని శిక్షిస్తారనేది ముందుముందు పోలీసుల విచారణలో వెలుగుచూడాల్సి ఉంది.

# ఇక స్వస్తి!

≫ స్తుంది. శాఖల వారిగా సలహాదారులు ఎందుకు,ప్రభుత్వానికి అందువలన ఉపయోగం ఏమిటని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రభుత్వానికి అవసరమైన సందర్భాల్లో సలహాదారులు కొందరిని తీసుకోవడంలో తప్పులేదని ఈ కేసు విచారణ సందర్భంలో హైకోర్టు వ్యాఖ్యానించింది. ఇంత మంది సలహాదారులుండటం ప్రభుత్వానికి ప్రమాదమని హెచ్చరించింది. సలహాదారుల అంశంపై ఇంకా హైకోర్టులో కేసు నడుస్తుంది. ఈ నేపథ్యంలో అనవసరమనుకున్న రంగాల్లో ఖాళీగా ఉన్న సలహాదారులను తొలగించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందంటున్నారు.

# 239 ప్రాజెక్టులు

≫ అందిస్తోంది. ఆయా మున్సిపాలిటీలను ఇందులో నగరపంచాయతీలుంటాయి, కార్పోరేషన్లు రూ.1,189.80 కోట్లు ఆయాపట్టణ స్థానిక సంస్థల వాటా కింద రూ.697.74 కోట్లు వెచ్చించాల్సి వుంటుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రతి పాదిత ప్రాజెక్టులన్నింటికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. నిధులను కూడా కేటాయించినట్లు సమాచారం. మిగిలిన 15వ ఆర్థికసంఘం నిధుల వెచ్చించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి ప్రణాళిక సిద్ధంగాఉందని పట్టణ, పురపాలకాభి వృద్ధి సంస్థ స్పష్టం చేసింది.ఈ శాఖ ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసారు.

# భారత మాతను, అమ్మ భాషను మరువకండి

## 'మహా హారతి'లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

### గిన్నిస్ బుక్‌లోకి మహా హారతి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 22 ప్రభాతవార్త :** ఎంతో ప్రతిష్టాత్మకం, మహాయజ్ఞంగా సాగిన భారత మాతకు మహాహారతి కుల మతబేధం లేదనే భావనను స్పష్టంచేస్తూ యావత్ భారతదేశం ఒక వసుదైక కుటుంబమని చాటిచెప్పిందన్నారు భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లోభాగంగా భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగాఉందని ఆయనన్నారు. ప్రజాస్వామ్య భారతదేశ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతమాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేంద్ర సాంస్కృతికశాఖామంత్రి జి.కిషన్‌రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో భారతమాతకు మహాహారతి హాజరైన అశేష జనసందోహం, బిజెపి నేతలతోపాటు అనేమంది విద్యార్థుల దేశభక్తితో దేదీపమాన్యంగా సాగుతూ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారతమాత భారీ విగ్రహం చూపరులను ఎంతగానో ఆకర్షిస్తూ కనుచూపు మరల్చకుండా చేస్తోందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పీపుల్స్ ప్లాజాలో నేత్రపర్వం, అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి డా. ముప్పవరపు వెంకయ్యనాయుడు, విశిష్ట అతిథిగా ఫౌండర్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, చింతల రామచంద్రారెడ్డి, గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.కిషన్‌రెడ్డి స్వాగతోపన్యాసంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఒకటైన వసుదైక కుటుంబ స్ఫూర్తిని భారతమాత మహాహారతి మరోమారు ప్రపంచానికి కళ్లకుకట్టిందన్నారు. అనంతరం ఎం.వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ భారతీయులు ఏనాడూ దేశవిస్తీర్ణ కోసం యుద్ధాలు చేయలేదని, కళాసంపద ప్రపంచానికి ఒక తల్లిలాంటిదని, మన దేశానికి వ్యాపారం కోసం వచ్చిన బ్రిటిష్ వారు మన సంపదను దోచుకొని వెళ్లారని, ఆర్థిక సంబంధాలను, భారత గొప్ప సంస్కృతిని నాశనం చేశారని వాపోయారు. యువత భారతదేశ ఉన్నత సంస్కృతిని తెలుసుకొని స్ఫూర్తినిపొందాలని వెంకయ్య నాయుడు పిలుపునిస్తూ కన్న తల్లిని, పుట్టిన భారత భూమిని, అమ్మభాషను ఎప్పుడూ మరవవద్దని హితవు పలికారు. మన చరిత్ర వాస్తవ పరిస్థితికి అనుగుణంగా తిరగరాసుకోవాలని, కులమత వర్గ పేరుతో ఉండే దుర్మార్గశక్తులను దూరంపెట్టాలని, ఈ మహాహారతి 135కోట్ల జనాభాకు హారతి కార్యక్రమమని అభిర్ణించారు. మన మధ్య అసమానతలు విడనాడి సమైక్యంగా ముందుకుపోవడానికి అందరూ కృషిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి నగరంలో వివిధ విద్యాసంస్థల నుండి అధికసంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులు త్రివర్ణపతాకాన్ని చేతబూని ఎంతో ఆనందోత్సాహాలతో మహాహారతి కార్యక్రమంలో పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు. గత 5 సంవత్సరాలుగా జరుగుతున్న మహాహారతి కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా విశ్వవ్యాప్తంగా ఉన్న యావత్ హిందువులు పెద్దయెత్తున ప్రశంసలు కురిపిస్తున్న ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటుదక్కించుకోవడం విశేషం.

# సోకులు రాష్ట్రానివి!

≫ జనతాపార్టీ సంఘటన కార్యకర్తల ద్వారా హిందూపురం పార్లమెంట్‌లో బిజెపి పార్టీని అభివృద్ధి పరుస్తామన్నారు. అంతకుమునుపు శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని పలు కులసంఘాలు కేంద్ర మంత్రిని కలిశారు. బెస్త సేవా సంఘంతో పాటు కురుబ సంఘ: నాయకులు, వడ్డెర్ల సంఘం, గిరిజనులు మరియు ఈడిగ కులస్తులు కేంద్ర మంత్రిని కలసిన వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఐజెయు జాతీయ కమిటీ సభ్యుడు శ్రీనివాసులు విలేకరుల సమస్యలను వినతి పత్రం రూపంలో మంత్రికి వివరించారు. బెస్త సేవా సంఘం తరపున మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెస్తచలపతి, సంఘం అధ్యక్షులు జ్యోతి చంద్రశేఖర్, కురుబ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ, శివానంద, ఈడిగ కుల సంఘం నాయకుడు నీళ్ళ రమణలతో పాటు పలు కుల సంఘాల నాయకులు మంత్రిని కలిశారు.

# హైదరాబాద్‌లో ఎపి కాపునేతల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి22:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలన్నీ ప్రస్తుతం కాపుల చుట్టూనే తిరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కాపు నేతల సమావేశం జరిగింది. ఈ భేటీకి బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్,టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,బిజెపి నేత కన్నా లక్ష్మీనారాయణ తదితర కాపు ప్రముఖులు హాజరయ్యారు. వచ్చే ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఏపీకి సంబంధించి కెసిఆర్ విధానాలను తోట చంద్రశేఖర్ వివరించారు. అలాగే వైఎసీపీ, టిడిపి, బిజెపి, జనసేనల్లోని కాపు నేతల గురించి వీరంతా చర్చించినట్లుగా తెలుస్తోంది. కాగా, శనివారం కాపు సంక్షేమ నేత,మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కీలకవ్యాఖ్యలుచేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైఎసీపీని ఓడించాలంటూ పొత్తులు తప్పవని స్పష్టం చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా ఉండేందుకు పొత్తులు అత్యవసరమని ఆయన అన్నారు. వైసీసీని ఓడించే సత్తా టిడిపి,జనసేనకే ఉందని అభిప్రాయపడ్డారు.

**వారం - వర్జ్యం**

23-1-2023 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాషాఢ
విదియ రా.10-29; ధనిష్ఠ తె.04-35
వర్జ్యం ఉ.09-56 ల 11-25
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో లాస్ ఏంజెల్స్ పిజ్జాకు చోటు

## 14 వేల చదరపు అడుగులు ఆక్రమించిన పిజ్జా!

**లాస్ ఏంజెల్స్, జనవరి 22:** అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రదర్శించిన అతి పెద్ద పిజ్జాకు గిన్నిస్ ప్రపంచ రికార్డ్స్‌లో చోటు దక్కింది. 13,990 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ పిజ్జాను రూపొందించారు. యూట్యూబర్ ఎరిక్ అయిర్రాక్ డెక్కర్.. గ్లోబల్ ఫుడ్‌చైన్ సంస్థ పిజ్జా హట్‌తో కలిసి దీనిని తయారు చేయించారు. ఈ పిజ్జాను 68 వేల ముక్కలు చేసి ఫుడ్ బ్యాంక్‌కు ఇవ్వనున్నట్లు తయారీదారులు తెలిపారు. ఈ పిజ్జా తయారీ కోసం 13,653 పౌండ్ల(6193) కిలోల పిండి, 4948 పౌండ్ల పిజ్జా సాస్, 8800 పౌండ్ల ఛీస్‌ను వినియోగించారు. ఇటలీకి చెందిన చెఫ్స్ 2012లో తయారు చేసిన పిజ్జా ఇప్పటివరకూ గిన్నిస్ రికార్డ్స్‌లో ఉంది. ఆ పిజ్జాను 1261 చదరపు మీటర్ల విస్తీర్ణంలో రూపొందించారు. ఒకప్పుడు పిజ్జాలను ఇటలియన్లు బాగా ఇష్టపడేవారు. దాంతో, దీనికి ఇటాలియన్ డిష్‌గా పేరుంది. అయితే, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పిజ్జాలను ఇష్టంగా తినేవారున్నారు.

# సర్కార్ దుస్థితి

≫వేస్తారని వైఎస్సార్సీ ప్రభుత్వం వెంటనే పనులను మొదలు పెట్టిందన్నారు. వారాహి యాత్ర ఎక్కడ నుంచి ప్రారంభిస్తారో.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నిర్ణయిస్తారని నాగబాబు తెలిపారు. డెమోక్రసీలో ఇల్లీగల్ చట్ట వ్యతిరేక పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు ఎవరైనా ఎప్పుడైనా చేయవచ్చు అన్నారు. పొత్తుల గురించి మాట్లాడే సమయం ఇప్పుడు కాదన్నారు. సభలు, సమావేశాలు జరగకుండా ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ ఒకటిపై హైకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం, పోలీసులు ఇబ్బందులు పెట్టినంత మాత్రాన తమ కార్యక్రమాలు ఆగవని నాగబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్సీ వ్యతిరేక శక్తులన్నీ ఏకాం కావాలి అప్పుడే వైఎస్సార్సీ అరాచకాలు, దౌర్జన్యాలను అడ్డుకోగలం. ఎవరెవరు కలుస్తామన్నది భవిష్యత్తులో నిర్ణయిస్తామని, ఇప్పటికైతే బిజెపితో కలిసే ఉన్నామన్నారు. రోజా వ్యాఖ్యలపై రియాక్ట్ కావాల్సిన అవసరం లేదన్నారు. వారు భవిష్యత్తులో ఉంటారో లేదో అనే అనుమానం వారికుందన్నారు. పవన్‌కళ్యాణ్ వారాహి వాహన యాత్ర నిబంధనల ప్రకారమే ఉటుందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించము, కానీ జనం వస్తే ఎవరు ఆపలేరు కదా.. మమ్మల్ని అడ్డుకుంటే పవన్ కళ్యాణ్ పాదయాత్ర చేస్తారు. అప్పుడు పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుందని జనసేన నేత నాగబాబు పేర్కొన్నారు.

**వార్తాఫలం**

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృషభం:** సాహితీ మిత్రులను కలుస్తారు. ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఊహించని వార్తలు వింటారు.

**కన్య:** దేశాంతర ప్రయాణ సూచన. ఆలోచ నలు స్థిరంగా ఉంటాయి. గృహ ప్రాప్తి.

**తుల:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. సాహిత్య సభల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం. దుర్వ్యసనాలకు దూరంగా వుంటే మంచిది.

**మకరం:** మొండి బకాయిలు వసూలు. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**మీనం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. విద్యార్థులకు శుభ యోగం. గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:22/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 573548
2nd Prize Rs.7000/- 88607
3rd Prize Rs.3500/-
00538 16216 18113 39070 51368
56652 56929 60165 65961 70592
4th Prize Rs.200/-
0491 1474 2862 3905 6065 6528 6889
8700 9400 9711
5th Prize Rs.100/-
0844 0894 3152 4532 4683 4942 5875
6391 7291 9779
6th Prize Rs.50/-
0292 1794 3860 4997 6135 7328 9442
0312 1989 3940 5085 6157 7871 9518
0537 2065 3958 5087 6337 8144 9564
0547 2175 3991 5102 6350 8296 9715
0715 2262 4106 5200 6354 8308 9748
0883 2340 4214 5356 6447 8470 9757
1016 2341 4252 5453 6498 8570 9840
1038 2578 4256 5552 6862 8635 9865
1191 2728 4356 5643 6880 8691 9894
1225 2827 4394 5701 6985 8750 9986
1286 3042 4464 5704 7100 8768
1319 3144 4494 5720 7122 9125
1530 3286 4584 5801 7146 9172
1625 3442 4776 5848 7189 9288
1764 3638 4876 5923 7259 9310

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 156195
2nd Prize Rs.7000/- 97867
3rd Prize Rs.3500/-
00969 15088 21286 30370 40005
50135 62648 72880 77101 87908
4th Prize Rs.200/-
0085 0733 2390 5921 6055 6188 6597
7685 9191 9490
5th Prize Rs.100/-
1860 2228 2826 3303 4439 6661 7547
8815 9200 9858
6th Prize Rs.50/-
0115 1679 3277 5365 6379 7847 9242
0229 1835 3279 5427 6462 7991 9387
0357 1902 4243 5584 6816 8043 9468
0390 2045 4259 5585 6879 8053 9529
0433 2369 4331 5628 6893 8059 9572
0876 2421 4503 5655 6904 8387 9637
0955 2625 4572 5825 6924 8482 9839
1007 2661 4695 5903 7085 8540 9922
1010 2712 4824 5904 7170 8560 9964
1181 2768 4975 5973 7385 8736 9980
1261 2807 5040 5976 7420 8740
1278 2814 5129 6186 7506 8976
1314 3126 5180 6191 7597 9002
1474 3133 5247 6262 7629 9092
1554 3149 5296 6362 7799 9168

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:22/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 475337
2nd Prize Rs.7000/- 82126
3rd Prize Rs.3500/-
01360 18958 21600 34736 41577
62340 75664 78198 83907 84537
4th Prize Rs.200/-
0623 1191 1272 1458 1502 2098 4951
5444 8672 9362
5th Prize Rs.100/-
0732 1432 2199 2698 4901 5021 7397
8014 9608 9876
6th Prize Rs.50/-
0071 1429 2828 4785 6163 7464 9263
0115 1628 3200 5026 6263 7516 9264
0251 1630 3272 5053 6276 7655 9301
0253 1715 3305 5075 6484 7774 9412
0408 1727 3442 5106 6525 7807 9578
0626 1932 3511 5107 6621 7904 9655
0697 1995 3533 5275 6700 7916 9663
0738 2019 3634 5385 6732 7947 9673
0771 2114 3644 5490 6802 8211 9785
0953 2189 4041 5543 7109 8328 9912
0954 2556 4163 5587 7198 8412
1003 2612 4375 5599 7212 8433
1059 2614 4492 5721 7254 8662
1159 2660 4539 5849 7323 9128
1372 2705 4643 6131 7416 9195

DAY - DEAR SERIES Dr No:170
1st Prize Rs.100000/- 176275
2nd Prize Rs.7000/- 82354
3rd Prize Rs.3500/-
02576 13539 27451 41396 46807
47054 52636 54237 76326 88629
4th Prize Rs.200/-
1223 1277 2502 2727 2748 6103 6646
7727 8994 9789
5th Prize Rs.100/-
1187 1229 1727 2866 4055 7261 7678
7988 8037 9802
6th Prize Rs.50/-
0010 2026 3421 4331 5898 7331 8929
0026 2062 3488 4518 5929 7472 8941
0150 2144 3498 4620 5989 7553 8961
0349 2324 3580 4650 6023 7650 9162
0371 2360 3732 4737 6110 7947 9302
0477 2430 3778 4740 6116 7986 9456
0708 2538 3827 4751 6318 8181 9533
1154 2612 3882 4761 6407 8380 9764
1237 2851 3920 4824 6433 8403 9779
1439 2944 3957 4983 6531 8475 9877
1591 2975 4127 5017 6730 8547
1699 3233 4177 5137 6739 8575
1729 3345 4209 5242 6968 8650
1759 3357 4273 5429 7121 8711
1875 3374 4317 5521 7166 8776

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:22/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 874281
2nd Prize Rs.7000/- 72243
3rd Prize Rs.3500/-
03914 08832 17570 21458 27507
34545 41507 55755 67781 84634
4th Prize Rs.200/-
1457 2096 2321 2366 3007 4806 5203
5697 6137 7116
5th Prize Rs.100/-
2728 4660 4687 7018 7077 7244 7490
8270 8658 8915
6th Prize Rs.50/-
0012 1542 2881 4633 6324 7743 9041
0066 1564 3011 4711 6326 7874 9167
0098 1659 3027 4858 6373 7905 9437
0115 1719 3066 4924 6382 7926 9538
0419 1746 3112 4966 6384 8054 9587
0429 1756 3206 5219 6443 8074 9762
0438 1787 3811 5230 6541 8203 9843
0442 1801 4011 5340 6564 8242 9864
0460 1872 4034 5367 6644 8540 9898
0479 1980 4208 5413 6669 8577 9918
0499 2001 4261 5640 6677 8667
0790 2125 4262 5818 6700 8827
1018 2287 4336 6003 7015 8831
1332 2459 4509 6022 7270 8952
1337 2569 4607 6144 7563 9028

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 768624
2nd Prize Rs.7000/- 94148
3rd Prize Rs.3500/-
06352 09173 12164 12186 12945
31389 54368 66144 74792 85509
4th Prize Rs.200/-
2054 2067 2300 2683 2915 6270 7608
7990 8887 8895
5th Prize Rs.100/-
0860 2102 2853 4093 4701 4983 5146
5978 7896 8815
6th Prize Rs.50/-
0034 1439 3286 4993 6318 7425 9021
0128 1592 3321 5054 6408 7578 9058
0209 1630 3492 5104 6619 7701 9116
0257 1798 3543 5167 6634 7709 9294
0285 2000 3721 5183 6696 7967 9427
0306 2220 3741 5219 6762 8069 9471
0595 2570 3751 5372 6947 8072 9656
0672 2772 3772 5542 7061 8234 9826
0800 2847 4058 5656 7131 8254 9855
0815 2865 4100 5663 7140 8296 9966
0863 2963 4308 5696 7160 8647
0901 2981 4343 5922 7176 8661
0985 2984 4493 5973 7204 8732
1041 3140 4561 6007 7246 8753
1312 3165 4819 6128 7304 8883

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:22/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 977277
2nd Prize Rs.7000/- 33786
3rd Prize Rs.3500/-
01010 25031 29399 29777 32184
45301 48414 59917 60596 92017
4th Prize Rs.200/-
0654 3752 3893 4035 4189 4479 7257
7617 7875 9579
5th Prize Rs.100/-
1603 3167 5296 5798 6272 6790 7790
7897 8649 9098
6th Prize Rs.50/-
0066 1861 3267 5170 6528 8504 9452
0069 1870 3312 5231 6619 8624 9465
0165 1992 3481 5277 6722 8692 9472
0312 2028 3518 5303 6780 8748 9562
0353 2149 3625 5383 6787 8759 9710
0374 2170 3629 5451 6826 8885 9733
0427 2198 3856 5473 6999 8920 9764
0634 2199 4096 5676 7173 8946 9885
0646 2388 4132 5838 7550 8964 9906
1490 2601 4289 5847 7561 9024 9993
1563 2670 4338 5956 7692 9156
1593 2756 4375 5997 7730 9169
1651 2845 4599 6232 8039 9202
1695 2911 4910 6420 8422 9249
1830 3027 4942 6484 8466 9354

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 492285
2nd Prize Rs.7000/- 01124
3rd Prize Rs.3500/-
00411 00711 14137 14704 15926
29981 40361 86041 90762 97322
4th Prize Rs.200/-
0093 3393 3861 5350 6744 7293 7296
9109 9255 9772
5th Prize Rs.100/-
0312 1112 1180 2953 3532 3779 5212
5484 5796 9177
6th Prize Rs.50/-
0046 1650 3092 4817 6355 7699 8775
0339 1678 3499 4879 6376 7717 8778
0348 1873 3523 4911 6501 7800 8820
0372 2155 3548 4995 6604 8036 8825
0423 2184 3549 5010 6606 8146 9014
0570 2194 3868 5063 6709 8163 9182
0774 2345 3907 5314 6814 8294 9184
0859 2501 3937 5416 7116 8311 9252
0937 2772 4003 5455 7256 8394 9289
1007 2777 4061 5672 7316 8411 9795
1172 2925 4122 5685 7457 8441
1210 2932 4124 5739 7603 8580
1290 2985 4380 5776 7616 8600
1470 2998 4400 5962 7673 8612
1550 3005 4513 6254 7683 8772

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:22/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 737164
2nd Prize Rs.7000/- 34123
3rd Prize Rs.3500/-
21304 27587 30584 31963 34903
42602 48512 48621 68516 95366
4th Prize Rs.200/-
3404 5450 5726 7645 7917 8130 8286
8411 9445 9956
5th Prize Rs.100/-
2133 2705 4117 4712 5120 6326 7022
7429 8244 9785
6th Prize Rs.50/-
0129 1564 3183 4718 6113 7568 8975
0232 1578 3202 4849 6245 7924 9010
0385 1645 3234 4976 6349 8004 9085
0487 1651 3361 5012 6446 8033 9243
0523 1680 3372 5030 6447 8055 9332
0537 1825 3673 5173 6552 8239 9359
0613 2005 3970 5236 6651 8280 9385
0660 2088 4079 5327 6654 8370 9772
0678 2608 4099 5493 6664 8562 9892
0699 2670 4354 5522 6801 8622 9904
0885 2739 4404 5548 6914 8627
1166 2762 4467 5584 6994 8678
1219 2824 4469 5922 7356 8754
1247 3013 4474 6081 7382 8760
1314 3124 4557 6096 7524 8903

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 638330
2nd Prize Rs.7000/- 47298
3rd Prize Rs.3500/-
06062 24650 37488 40296 54450
56514 59623 64360 90000 91708
4th Prize Rs.200/-
0423 0476 2182 2540 3715 3753 5959
8243 9165 9336
5th Prize Rs.100/-
0570 2005 3445 3643 3680 4897 5172
5483 7439 9121
6th Prize Rs.50/-
0056 1239 1946 3664 4794 6556 8635
0256 1240 2174 3703 4938 6597 8695
0395 1310 2253 3746 4950 6755 8792
0443 1361 2327 3788 5397 6872 8965
0451 1405 2374 3807 5744 6962 9149
0474 1426 2536 3960 5809 7133 9213
0533 1522 2697 3986 5815 7299 9220
0610 1560 2785 4004 5828 7345 9453
0712 1564 2999 4219 5838 7486 9749
0982 1622 3155 4227 5953 7631 9916
1030 1655 3199 4344 6248 8103
1041 1682 3514 4508 6299 8226
1078 1709 3551 4565 6364 8297
1172 1788 3580 4619 6439 8494
1197 1911 3602 4656 6525 8520

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:22/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 258954
2nd Prize Rs.7000/- 71526
3rd Prize Rs.3500/-
14536 25628 36930 47145 58444
69323 69829 71216 82445 93346
4th Prize Rs.200/-
2120 3751 4339 4919 5544 6502 6862
7475 7732 8021
5th Prize Rs.100/-
0782 1464 1618 1981 3930 4148 5319
8701 9557 9700
6th Prize Rs.50/-
0006 1369 2578 4756 6054 7476 8915
0181 1474 2759 4814 6069 7559 8984
0331 1586 2833 4879 6157 7850 9118
0484 1616 2959 4918 6213 7880 9306
0648 1659 3133 4943 6230 7901 9324
0716 1852 3143 4955 6492 7935 9463
0783 1985 3214 5147 6521 7983 9492
0910 2170 3222 5197 6723 7988 9834
0940 2194 3372 5202 6838 8095 9954
1038 2283 3390 5244 6854 8101 9957
1046 2311 3404 5482 6949 8343
1191 2452 3410 5682 6973 8484
1212 2474 3927 5771 7108 8611
1333 2475 4173 5810 7269 8824
1366 2524 4708 5989 7359 8907

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 135766
2nd Prize Rs.7000/- 68102
3rd Prize Rs.3500/-
13959 24378 35377 46315 46944
57666 68364 79619 81521 92432
4th Prize Rs.200/-
0222 0752 2166 4045 4189 4320 4750
4972 5509 9380
5th Prize Rs.100/-
0457 0895 4267 4482 5294 5405 6450
7414 7652 8663
6th Prize Rs.50/-
0066 1393 2890 4306 5679 7135 9149
0140 1556 2931 4384 5757 7164 9163
0159 1692 3060 4405 5817 7345 9165
0723 1698 3070 4634 5959 7503 9192
0900 1713 3239 4638 6050 7539 9263
1076 1725 3269 4668 6145 7596 9405
1167 1794 3332 4708 6327 7738 9454
1171 1937 3507 4744 6356 7777 9638
1191 2360 3527 4745 6492 8535 9732
1194 2456 3650 5018 6549 8641 9798
1207 2471 3902 5046 6809 8694
1291 2545 3971 5430 6825 8859
1297 2582 4011 5549 6834 8979
1305 2840 4098 5567 6996 9057
1378 2878 4238 5571 7064 9124

# అణచివేతలతో ఉద్యమాలను ఆపలేరు

## రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్



జిల్లా ఎస్టీయు కౌన్సిల్ సమావేశానికి హాజరైన నాయకులు

**చిత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలను అణచివేతలు, నిర్బంధాలతో ఎవరు ఆపలేరని రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా ఎస్టీయు వార్షిక కౌన్సిల్ సమావేశం స్థానిక విజయం విద్యాసంస్థల సమావేశమందిరంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరాజులరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజరైన రాష్ట్ర ఎస్టీయు అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు అధికారుల వైఖరీ వల్ల విద్యారంగంలో తీవ్ర గందరగోళం నెలకొంటుందని విమర్శించారు. ప్రతి అంశంలోను ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పృహాలతో వున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ విషయంను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికీ సిపిఎస్ విధానం రద్దు చేసి మధ్యంతరంగా మరొక కొత్త విధానంను అమలు చేయడానికి చేస్తున్నామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ ఇప్పటి వరకు దానిపై స్పష్టత లేదన్నారు.

సిపిఎస్ విధానం రద్దుచేసేవరకు ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సిద్ధంగా వున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు కావచ్చినా ఇప్పటివరకు ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదన్నారు. అధికారంలోకి రాక ముందు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఏడాది డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆయన ధ్వజమెత్తారు.

ప్రభుత్వం పదోన్నతులు, సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులకు నష్టం కలిగేలా చేస్తోందని ఆరోపించారు. పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. ఉపాధ్యాయ నియామకాలను సత్వరం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశం ప్రారంభానికి ముందు సీనియర్ నాయకులు బాలచంద్రారెడ్డి ఎస్టీయు పతాకంను ఆవిష్కరించి మృతి చెందిన ఉపాధ్యాయులకు సంతాపం తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు దేవరాజులురెడ్డి, ఉపాధ్యాయవాణి పత్రికా సంపాదకులు నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గంటామోహన్, పురుషోత్తం, లోకనాధరెడ్డి, హేమచంద్రారెడ్డి, శ్రీదేవి, జనార్ధన్‌రెడ్డిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడేమోహన్, ఆర్థిక కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్టీయు అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి, నాయకులు బిక్కా మురళి, రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యువరాజు, శంకర్, ఇలియాజ్, మునియప్ప, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యువగళాన్ని అడ్డుకుంటే యువతను అడ్డుకున్నట్లే - యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, జనవరి 22, ప్రభాతవార్త :** జగన్మోహనరెడ్డి ప్రతిపక్షంలో ఉండగా చేసిన పాదయాత్రలో యువతకు అనేక హామీలిచ్చి వాటిని గాలికొదిలేశాడు. అధికారంలోకి వచ్చాక యువత సంక్షేమాన్ని భవితవ్యాన్ని పూర్తి గా నిర ల్లక్ష్యం చేశాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. ప్రతియేటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని విస్మరించాడు. జగన్ అధికారంలలోనికి రాకముందు 3లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని ఎన్నికల సమయంలో హామీలిచ్చి వాటి ఊసెత్తలేదు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ యువత జగన్‌రెడ్డి దోపిడి విధానాలతో తీవ్రంగా నష్టపోయారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌రెడ్డికి యువతే తగిన బుద్ధి చెప్పాలని ఆశగా ఎదురు చూస్తున్నారు. జగన్‌రెడ్డి తన దొంగల ముఠా ఈ పాదయాత్రను అడ్డుకోవాలని కుట్రలుచేస్తుంది. కుట్రలో భాగమే జీవో 1 అదికాస్తా హైకోర్టులో పెండింగ్‌లో ఉండేసరికి డిజిపిని అడ్డుపెట్టి పాదయాత్రను ఆపాలని జగన్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నాడు. యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వము అధికారంలో కొనసాగిన దాఖలాల లేవని జగన్‌రెడ్డి తెలుసుకోవాలి. జగన్‌రెడ్డి యువత దృష్టిలో దొంగలా మిగిలిపోయాడు. తన తప్పులను తనపై యువతలో ఉన్న వ్యతిరేకత బయటపడకూడదనే యువగళాన్ని జగన్‌రెడ్డి అడ్డుకుంటున్నాడు. శాంతి యుతంగా ర్యాలీలు, పాదయాత్రలు, సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు రాజ్యాంగం భారత పౌరులకు స్వేచ్ఛనిచ్చింది. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు చూసూ_ంటే మనం భారతదేశంలో, ప్రజాస్వామిక దదేశంలో ఉన్నామా? లేక అటవిక రాజ్యంలో ఉన్నామా అని ఒక్కోసారి అనుమానం కలుగుతోంది. జగన్‌రెడ్డి పాలనలో భావప్రకటనకు హక్కు, శాంతియుతంగా సభలు. సమావేశాలు, కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అడుగడుగునా ఆటంకాలు, నిర్బంధాలు, హౌస్ అరెస్టులు, అక్రమ కేసులు, బెదిరింపులు వంటి ఘటనలు చూస్తుంటే రాజ్యాంగం మన రాష్ట్రానికి అమలు కాదా? అనే అనుమానం కలుగుతుంది. యువగళం కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అనుమతులు కోరితే, డిజిపి అడ్డదిడ్డమైన ప్రశ్నలు అడగడం వైసీపీ పతనానికి తొలిమెట్టులా కనిపిస్తుంది. ప్రభుత్వం డిజిపి ఇప్పటికైనా స్పందించి రాజ్యాంగ యుత, ప్రజాస్వామ్యయుత పాలన అందించాలని, యువగళాన్ని అడ్డుకునే ప్రయత్నాలు ఆపాలని కోరుతున్నాం.

## ఉద్యోగులపట్ల చులకన భావంతో మాట్లాడితే
# తీవ్ర మూల్యం చెల్లించాల్సిందే!

### ఎపి ఉద్యోగ జెఎసి అధ్యక్షుడు బొప్పరాజు



**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల పట్ల చులకన భావంతో మాట్లాడితే వారు ఎవ్వరైనా సరే తీవ్ర మూల్యం చెల్లించాల్సి వస్తుందని అమరావతి ఉద్యోగులు ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎవ్వరికి తొచినట్లు వారు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడటం సరికాదన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో ఉద్యోగులు వారి శ్రమకు తగిన వేతనాలు కోరుతున్నారన్నారు. తమకు రావాల్సిన బకాయిలను అడుగుతున్నామన్నారు. అది కుడా గౌరవంగా అడుగుతున్నామన్నారు.

ఉద్యోగ సంఘాలల్లో ఐక్యత లేదన్నది నిజం కాదన్నారు. వేతనాలు. పెన్షన్లు సకాలం ఇవ్వాలన్నారు. ఉదో్యగులు ప్రతి నెలా ఒక నిర్దిష్ట ప్రణాళికతో జీవితాలు సాగిస్తారన్నారు. వేతనాలు, పెన్షన్లు సకాలంలో ప్రభుత్వం చెల్లించకుంటే తెగ ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఇందుకు ప్రభుత్వ బాధ్యత వహిస్తుందా అన్నారు. ఒక అంశంపై ఉద్యోగ సంఘాలు కలసి పనిచేస్తాయని, కొన్ని సందర్భాల్లో వీడిగా ప్రయత్నం జరగవచ్చునన్నారు. డిమాండ్ ఒక్కటైనప్పుడు తామంతా ఎందుకు విడిగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వం దగ్గర పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్నారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలన్నారు, ఉద్యోగులుంతా కలిసి సమస్యలపై కలిసి ఉద్యమిస్తామన్నారు. మాకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. మా డబ్బులు ప్రభుత్వ వాడుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఆ డబ్బు చెల్లించాలన్నారు. గతంలో పండగ సమయాల్లో ముందే జీతాలు ఇచ్చేవారరు. ఇప్పుడు పండుగయి పోయినా జీతాలు ఇవ్వడం లేదన్నారు.

పండుగల రోజుల్లో అందులో సంక్రాంతికి డబ్బు లేకుంటే ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు ఒకటోవ తేదిన మేము జీతాలు, పెన్షన్లు ఆడుక్కోవడం ఏమిటన్నారు. ఇదేక్కడన్నా ఉందా అన్నారు. కొత్త జీవోల ఊసులేదన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామన్నారు. ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. ఎవ్వరికి మినిమం టైమ్ స్కేల్ ఇవ్వట్లేదు, ఆర్టీసీ ఉద్యోగులకు ఇప్పటికి అలవెన్సులు ఇవ్వలేదు. ఒప్పంద ఉద్యోగులను ఎందుకు క్రమబద్ధీకరించలేదు. ఎన్ని కమిటీలకు చెప్పినా ఫలితం ఎంతవరకు లేదన్నారు. కరోనా బారినపడిన వందల మంది చనిపోతే ఒక్క రుపాయి ఇవ్వలేదన్నారు, విశ్రాంత ఉద్యగులకు బెనిపిట్‌లు ఇవ్వలేదన్నారు, ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరించకుంటే అంత తెలికగా వదిలి పెట్టమన్నారు.

# స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు రూ.54 కోట్లు

### ఫలించిన శాసనసభ్యుని కృషి



**శ్రీకాళహస్తి, జనవరి 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు ప్రభుత్వం రూ.54కోట్లు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారి చేసింది. ఈ మేరకు ఇరిగేషన్‌శాఖకు ఉత్తర్వులు అందాయి. ఇక టెండర్ల ప్రక్రయను ప్రారంభించాల్సి ఉంది. శ్రీకాళహస్తిలో 1954లో అప్పటి ముఖ్య మంత్రి, శ్రీకాళహస్తి శాసనసభ్యుడు నీలం సంజీవరెడ్డి రైతుల సంక్షేమానికి స్వర్ణముఖి నదిపై ఆనకట్టనిర్మించి పొట్టిశ్రీరాములు జిల్లా పెళ్ళకూరు మండలం లోని 34 చెరువులకు సుమారు 10,400 ఎకరాలకు సాగునీరందించుటకు ఆనకట్ట నిర్మించారు. తరువాత అభివృద్ధికి నోచుకోలేదు. 2010లో జపాన్ నిధులు రూ.18కోట్ల మంజూరు కాగా కుడికాలువ మరమ్మత్తుల పేర ఖర్చు చేసారు.

**ఫలించిన ఎంఎల్ఏ కృషి:**
శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా బియ్యపు మధుసూధనరెడ్డి 2019లో పోటీ చేసినపుడు స్వర్ణముఖి పరివాహక ప్రాంత ప్రజలకు భూగర్భ జలాలు అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు మధుసూధనరెడ్డి స్వర్ణముఖి ఆనకట్ట ఆధునీకరణకు పట్టువదలని విక్రమార్కుని వలే కృషి చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిసరాల్లో గల ఆనకట్ట ఆధునీకరణకు తుడా (తిరుపతి అభివృద్ధి సంస్థ) సారధ్యంలో రూ.7.5కోట్ల నిధులతో ఆధునీకరణకు చర్యలు తీసుకున్నారు. ఈ నేపధ్యంలో పనులు ప్రారంభించారు. వర్షాలతో పనులు ఆలస్యం అయ్యాయి. అయితే రెండవ వైపు ఆనకట్ట, ప్రాజెక్టును అభివృద్ధికి సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం రూ.54కోట్లు మంజూరు చేస్తూ ఇరిగేషన్ శాఖకు ఉత్తర్వులు అందాయి.

**శాసనసభ్యుని కల ఫలించిన వేళ:**
పట్టణ నడిబొడ్డులోని స్వర్ణముఖి నది ఓవైపు ఆధునీకరణ పనులు పూర్తి చేసుకోనున్నాయి. ఇక మరో వైపు ఆనకట్ట ఆధునీకరణకు నిధులుమంజూరు అయ్యాయి. ఇక ఈ నిధులతో ఆనకట్ట వద్ద కవర్ ఇన్వెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఒక కిలో మీటర్‌మేరకు గోడను నిర్మిస్తున్నారు. ఆనకట్టను ఆధునీకరణ చేసినతరువాత సుమారు ఒకటిన్నర నుంచి రెండు మీటర్ల వరకు అంటే ఆరు అడుగుల నీరు నిల్వఉంచుతారు. అంటే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి ఆలోచన ఇక్కడ బోట్‌క్లబ్‌ను ఏర్పాటు చేయాలన్నది. అంతేకాక ఇక్కడ వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటుచేస్తే సాయంత్రం వేళల్లో ఉదయం వాకింగ్‌చేయటానికి వీలుగా ఏర్పాటు చేయాలన్నది లక్ష్యం. ఇక ఇక్కడ నిత్యం నీళ్లు నిల్వ ఉంటే ఇక భూగర్భ జలాల అభివృద్ధికి అడ్డు ఉండదని భావిస్తున్నారు.

# అనాలోచిత నిర్ణయాలు, ఆచరణ సాధ్యం కాని పథకాలు

### ప్రత్యేకాశీర్వచనంలో ప్రసాదాలు మాయం

### అంతరాలయ దర్శనానికి మార్గదర్శకాలేవి?



**శ్రీకాళహస్తి, జనవరి 22 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల పరిపాలన గాడితప్పింది, ఆలయంలోపల దళారుల అడ్డాగా మారింది. అడ్డదారి దర్శనాలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక ఓ వైపు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్, మరో వైపు దేవాదాయశాఖ నుంచి వచ్చే ఆదేశాలు ఇక్కడ చెత్తబుట్టదాఖలుగా మారింది. ఇక్కడకు వచ్చిన భక్తులు ఆలయంలో జరుగుతున్న దోపిడిపై పెదవి విరుస్తున్నారు. ఆలయంలో ఉచిత సేవకుల హవా పెచ్చుపెరిగింది. పాలకులు ఇదో ఉపాధి కల్పనా కేంద్రంగా మార్చుకున్నారు. దాంతో ఉచిత సేవకులు ఇక్కడ అడుగుపెట్టింది మొదలు సాయంత్రానికి ఎలా కనీసం ఐదువేల రూపాయలు తీసుకెళ్లాలి అనే దృష్టితోనే ఉంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి నిత్యం కనీసం 20వేలమంది శివభక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడ ఆలయాధికారిగా ఆర్‌జెసికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన పరిపాలనా సమర్ధుడే కానీ ఆయనకు శ్రీకాళహస్తి ఆలయం ఒక బాధ్యత మాత్రమే కాక రాష్ట్రంలోని 7 జిల్లాలలో ఉన్న దేవా లయాలను పర్యవేక్షించాల్సి ఉంది. దాంతో ఆయన నిత్యం క్యాంపుల్లో ఉంటారు. దాంతో రెగ్యూలర్ ఇఒ లేక ఇక్కడ పరిపాలన పూర్తిగా గాడితప్పు తోంది. ఈ సమస్యను ప్రజా ప్రతినిధి ఎందుకు గుర్తించటం లేదో పరమేశ్వరునికే ఎరుక.

**ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి గత ఏడాది మార్చి 1న ధర్మకర్తల మండలి నియమించారు. సుమారు పది నెలలకాలంలో కేవలం రెండుసమావేశాలు మాత్రమే జరిగాయి. అక్టోబర్ 2022లో సమావేశానికి చైర్మెన్ అజెండా అంశాలను అధికారికి అందిస్తే వచ్చే నెల నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఉన్నాయి కాబట్టి ఈ నెల 21న మొక్కుబడిగా సమావేశం నిర్వహించారు. ఇక ఈ సమావేశంలో పలు తీర్మానాలు పరిశీలకులను ఆశ్చర్యపరిచాయి. ముఖ్యంగా అంతరాలయ దర్శనానికి సంబంధించి రూ.500లు టిక్కెట్లు ఖరారుచేస్తున్నట్లు తీర్మానించారు. అయితే ఆలయానికి శివయ్య ఆదాయానికి గండికొడుతున్న వారి దోపిడిని అరికట్టుటకు టిక్కెట్టు ఖరారు చేయటం అభినందనీయమే. అయితే అంతరాలయంలో ప్రత్యేక దర్శనం కోసం టిక్కెట్టు ఖరారు చేస్తే ప్రతి ఒక్కరు కొనుగోలు చేస్తే సామాన్య భక్తుల మాటేమిటి? అనేది ఒక సారి ప్రతిపాదించిన వారు అంతర్గతంగా సిబ్బంది, ఆలయార్చకులతో చర్చించి ఉంటే బాగుండేది. ఈ నిర్ణయం స్వామి అమ్మవార్ల గేట్ల వద్ద పని చేసే సిబ్బందికి కత్తిమీద సాములా మారనుంది. అయితే చైర్మెన్ విధి విధానాలు రూపొందిస్తామని చెబుతున్నారు. ఇది ఎంత వరకు సాధ్యమో మరోసారి పరిశీలించుకుంటే బాగుంటుంది. ప్రస్తుతం అంతరాలయ దర్శనం అంటూ తప్పనిసరిగా పంచె ధరించాల్సి ఉంది. అధికారికంగా టిక్కెట్లు ఖరారు చేస్తే శివయ్యకు ఆదాయాలు చేకూరుతాయి కానీ సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంటుంది. ఈ పరిస్థితిని అధికారులు, పాలకులు ఎందుకు గుర్తించరనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.

**ఆశీర్వచనం ఒక చోట టిక్కెట్లు బయట!**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో కూడా ప్రత్యేకాశీర్వచనం ఉండేది. అయితే ఈ టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులచే అశీర్వదించి తీర్థ ప్రసాదాలను కండువాలను అందించే వారు. ప్రస్తుతం మళ్లీ ప్రత్యేకాశీర్వచనం టిక్కెట్లు జారి చేస్తున్నారు. ఈ టిక్కెట్లును స్తుపద మండపం సమీపంలోని పిఆర్‌ఓ కార్యాలయం వద్దఏర్పాటు చేసిన శ్రీఘ్రదర్శనం కౌంటర్ వద్ద టిక్కెట్లు జారి చేస్తున్నారు. అయితే ఆశీర్వచనాలు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఒక వేళ ఎవరైనా విఐపిలు వస్తే టిక్కెట్లు కోసం బయటకు వెళ్లాలి. అప్పటి వరకు విఐపి ఆగుతారా? ఇక ప్రస్తుతం ఆశీర్చనం టిక్కెట్లు రూ.500ల వెచ్చించి కొనుగోలు చేసే వారికి కేవలం ఒక కండువా మాత్రం ఇస్తున్నారు. ప్రసాదాలు ఇవ్వటం లేదు. ఆశీర్వచన టిక్కెట్లును ప్రస్తుతం గురుదక్షిణామూర్తి ఆలయం సమీపంలోనే ఉన్న కౌంటర్‌వద్ద ఏర్పాటు చేస్తే ఎంతో అనుకూలంగా ఉంటుంది ఈ దిశగా అధికారులు ఎందుకు పరిశీలించలేకపోతున్నారో ఎవ్వరికి అంతుపట్టడం లేదు. ఏదో అమలు చేయాలనే తీరే తప్ప చిత్తశుద్ధితో అమలు చేయాలనే ఆలోచన లేదు. దాంతో సంస్కరణలు కేవలం రికార్డులకే పరిమితమౌతున్నాయి.



# 28న మినీబ్రహ్మోత్సవం

### తొలుతగా ఉదయం 5.30గంటలకే సూర్యప్రభవాహనం

**తిరుమల, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసంలో సప్తమికి విశిష్టత ఉంది. ఆరోజు సూర్యజయంతి, రథసప్తమి పర్వదినాలు కావడంతో భక్తులు కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలు జరుపుకుంటారు. 28వతేదీ శనివారం కలియుగ వైకుంఠం తిరుమలలో ఉదయం 5.30గంటలకే తొలివాహనంగా సూర్యప్రభ వాహనం ఊరేగనుంది.

మినీబ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలోతిరుమలకు చేరుకోనున్నారు. ఆలయ మాఢవీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలువీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయం నుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగు నీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలుసిద్ధం చేసుకుంటున్నారు.

**ఉదయం 5.30గంటలకే సూర్యవాహనం:**
సూర్యజయంతి పర్వదినం పురస్కరించుకుని 28న ఉదయం 5.30గంటలకే మలయప్పస్వామి ఉభయ నాంచారులతో కలసి వాహన మండపం నుంచి తొలివాహనంగా సూర్యప్రభవాహనాన్ని అధిరో హించి ఊరేగుతారు. ఆ తరువాత వరుసగా ఉదయం 9గంటలకు చిన్నశేష వాహనం, ఉదయం 11గంటలకు గరుడవాహనం, మధ్యాహ్నం 1గంటకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటలకు చక్రస్నానం, సాయంత్రం 4గంటలకు కల్పవృక్ష వాహన, సాయంత్రం 6గంటలకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటలకు చంద్రప్రభవాహన సేవలుజరుగుతాయి. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కోవాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగిభక్తులను కటాక్షించనున్నారు.



# ధార్మిక క్షేత్రంలో ఇక ప్రతినెలా హోమాలు

### ప్రపంచ ప్రజల సంక్షేమం కాంక్షిస్తూ ధార్మిక కార్యక్రమాలు

**తిరుమల, జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధార్మికక్షేత్రం తిరుపతి నగరంలో ఇకపై ప్రతినెలా హోమాలు చేపట్టే దిశగా పాలక మండలి నిర్ణయించింది. ఆ దిశగా తిరుమల, తిరుపతిలో పలు హోమాలు, యాగాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. గత రెండున్నర సంవత్సరాల క్రిందట ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజలను కాపాడేందుకు, ఆయురారోగ్యాలతో ఉండేలా కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమలలో అనేక ధార్మిక, భక్తి కార్యక్రమాలు, పారాయణాలు చేపట్టారు. నిర్వహిస్తున్నారు. వీటితోబాటు దేశంలోని ప్రజలతో బాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, కరోనాలాంటి మహమ్మారి ఇకపై రాకుండా ఉండాలని స్వామివారిని ప్రార్థిస్తూ విశ్వశాంతి హోమం చేపట్టారు. తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో ఐదురోజులపాటు శాస్త్రోక్తంగా ఆగమోక్తంగా ఈ హోమాలు నిర్వహించారు.

ఇదేగాక ప్రపంచ క్షేమాన్ని కాంక్షిస్తూ ఇకపై ప్రతినెలాతిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయంలో యాగాలనిర్వహణకు శాశ్వతంగా యాగ శాల ఏర్పాటుజరిగింది. ప్రతినెలా అక్కడే యాగాలు చేపట్టనున్నారు. లోకకల్యాణం కోసం ఈ యాగాలు చేపట్టడం అవసరమని పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా విశ్వాసం వ్యక్తం చేశారు. పూర్వం ప్రజలందరూ కూడా ఆధ్యాత్మిక భక్తికార్యక్రమాలు, పురాణాల పఠనం, నిరంతరం భగవంతుని ధ్యానం తోనే ఆయురారోగ్యాలతో ఉండేవారని తెలుస్తోంది.

# ప్రశాంతంగా పోలీసు ఉద్యోగాల రాత పరీక్షలు


పోలీసు రాత పరీక్షలకు హజరైన విద్యార్థినిలు

**విజయవాడ, జనవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక(ప్రిలిమినరీ) రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఆదివారం జరిగిన ఈ పరీక్షలకు ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతించమని ప్రకటించడంతో దాదాపు అభ్యర్థులంతా సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయమ 8.30 నిమిషాలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడంతో పరీక్ష 10 గంటలకైనా అభ్యర్థులు అక్కడికి చేరుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల మందికిపైగా అభ్యర్థులు 997 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలకు హాజరయ్యారు. 6,100 పోస్టులకు 5.03 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఈ పరీక్షలు జరిగాయి, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసారు. సీసీ కెమెరాలతో పర్యవేక్షించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసారు. ఆఖరు నిమిషంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు పరుగులు తీశారు. తిరుపతిలో పరీక్షా కేంద్రాలు తెలియక ఇబ్బంది పడ్డ అభ్యర్థులకు పోలీసు కానిస్టేబుళ్లు సహకరించారు. వారే స్వయంగా కొందరిని పరీక్షా కేంద్రాలకుచేర్చారు.

విజయవాడ, విశాఖ, గుంటూరు, కాకినాడ తదితర నగరాల్లో కానిస్టేబుళ్ల అభ్యర్థులను సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేర్చడంలో పలువురు స్వచ్ఛంధంగా సహకరిం చారు. కొన్ని కేంద్రాల్లో ఈ పరీక్షలకు హాజరైన ఆటో డ్రైవరులు తమతోపాటు సహా పోటీ అభ్యర్థు లను కేంద్రాలకు తీసుకుని వెళ్లారు. ప్రాథమికంగా లభించిన సమాచారాన్ని అనుసరించి 97శాతం వరకు అభ్యర్థులు ఈ పోటీ పరీక్షలకు హాజరయ్యారు.

# లోకేష్ పాదయాత్ర ఆపితే వైఎస్సార్సీకి పుట్టగతులుండవు

### మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

**కుప్పంరూరల్, జనవరి 22 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27న కుప్పంనుంచి తలపెట్టిన పాదయాత్రను వైఎస్సార్సీ ప్రభుత్వం ఆపితే వారికి పుట్టగతులు ఉండవని ప్రజలే ఇంటికి పంపిస్తారని మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో నారా లోకేష్ బహిరంగసభలో పాల్గొనే ప్రాంతాన్ని ముఖ్యనేతలు పరిశీలించి అక్కడే పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు పాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వలేదన్నారు. గతంలో చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు సిఎం జగన్‌రెడ్డి పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగించలేదన్నారు. బ్రిటీష్ కాలం నాటి జిఒ నెం 1ను వైకాపా ప్రభుత్వం అమల్లో తెచ్చి ప్రతిపక్షాలను అడ్డుకోవాలని చూడడం దారుణమన్నారు.

వార్త

మేధ అనేది నది వంటిది. నది ఎంత లోతుగా ఉంటే అది అంత గంభీరంగా సాగిపోతుంది.

-హాలిఫాక్స్

# భారత పాస్‌పోర్టుకు పెరుగుతున్న గుర్తింపు


ప్రపంచదేశాల్లో అత్యున్నతస్థాయిలో గౌరవింపబడేది, పౌరులను ధృవీకరించి వేరేదికుల ఆదేశ పౌరసత్వం లేదా ఆ వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు కారణం అనిచెప్పుకోవచ్చు. దేశవిదేశాల్లో ఒక వ్యక్తికి ఉన్న పాస్‌పోర్టు సాయంతో లెక్కకు మించిన దేశాల్లో పర్యటించే అవకాశం ఉంటుంది. వీసా ఆన్ అరైవల్, వీసారహిత ప్రయాణాలకు కూడా కొన్ని దేశాలు అనుమతిస్తున్నాయి. ప్రపంచంలో ఈదిశగా చెప్పాలంటే ఇపుడు భారత్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగానే పరిగణింపబడుతోంది. మరో రెండేళ్లకు ఐదులక్షలకోట్ల ఆర్థికవ్యవస్థగా రూపొందించేక్రమంలో భారత పాలకులు అదిశగా పావులు కదుపుతున్నారు. ఉత్పత్తిరంగ హబ్‌గా మార్చేందుకు మేకిన్‌ఇండియా వచ్చింది. విదేశీ పెట్టుబడులకు ఊతం ఇస్తూ పలుసంస్కరణలు, సడలింపులు కూడా తెచ్చినభారత్‌పై ఇపుడు ఆసియా, యూరోపియన్‌లు ఎక్కువ ఫోకస్‌పెట్టాయని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. పాస్‌పోర్టు విలువలను సర్వేచేసే 'హెన్లీ పాస్‌పోర్టు సర్వే ప్రకారంచూస్తే భారత్ రెండుస్థానాలు ఎగబాకి 85వ స్థానంలోకి వచ్చింది. అలాగే భారత్ పాస్‌పోర్టుతో 60 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆదేశానికి చేరుకున్న తర్వాత వీసాపొందడం, కొన్ని దేశాలకు వీసారహిత ప్రయాణాలకు అనుమతులు వస్తున్నాయంటే భారత్‌కు ప్రపంచదేశాల్లో పెరుగుతున్న ప్రతిష్ఠ అని చెప్పుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం జపాన్ పాస్‌పోర్టు అత్యంత విలువైనదిగా పరిగణింపబడుతోంది. 193దేశాల్లో ఈ పాస్‌పోర్టుకు గుర్తింపు ఉంది. ఆ తర్వాత సింగపూర్, దక్షిణకొరియా దేశాల పాస్‌పోర్టులుంటే జర్మనీ, స్పెయిన్ వంటి అగ్రరాజ్యాల పాస్‌పోర్టులకు 190దేశాల్లో గుర్తింపు ఉంది. ఇక ఫిన్‌ల్యాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్ వంటి దేశాల పాస్‌పోర్టులతో 189 దేశాల్లో పర్యటించే వెసులుబాటు ఉంది. ఆస్ట్రేలియా, డెన్మార్క్, నెదర్లాండ్స్, స్వీడన్ దేశాల పాస్‌పోర్టులను ఇపుడు 188 దేశాలు గుర్తిస్తున్నాయి. ఈ పాస్‌పోర్టులపరంగా జపాన్ అగ్రస్థానంలో ఉంటే అఫ్ఘనిస్థాన్ చివరిస్థానంలో నిలిచింది. కేవలం 27 దేశాలకు మాత్రమే వెళ్లే వీలుంటుంది. ఇక భారత్‌పరంగా చూస్తే 87వ స్థానంలోఉంది. ఇప్పటివరకూ భారత్ పరంగా చూస్తే59దేశాల్లో పర్యటించవచ్చు. ప్రపంచదేశాల్లో అత్యధిక విలువున్న పాస్‌పోర్టులపరంగాచూస్తే జపాన్‌కే చెందుతుంది. 193 దేశాలకు ప్రయాణించే వీలుంది. ఈపాస్‌పోర్టు ఉన్నవ్యక్తులు ఆదేశాలకు వెళ్లిన తర్వాత, లేదా ఉచిత వీసాప్రయాణాలు కూడా వెసులుబాటు ఉంది. అంటే ప్రపంచంలోని 85శాతం ప్రాంతాన్ని జపానీయులు చుట్టేసిరావచ్చు. కనీసం 185 దేశాలకు తగ్గకుండా పాస్‌పోర్టులు జారీచేసే దేశాలు యూరోపియన్ కూటమి దేశాల్లో ఎక్కువ ఉన్నాయి. ఆసియాలోనే అగ్రరాజ్యంగా భాసిల్లుతూ కరోనాతో సతమతం అవుతూ ప్రపంచాన్ని సైతం వైరస్‌తో సతమతం చేస్తున్న చైనాను చూస్తే టాప్ పది దేశాల్లో ఎక్కడా చోటు సాధించలేకపోయింది. వివిధ దేశాలతో ఉన్న దౌత్యసంబంధాలు, పొరుగు బాట్లు, ఆర్థికమాంద్యం, సరిహద్దుల్లో సైనికశిబిరాల వంటి వర్గలతో చైనా ఇపుడు ప్రపంచానికి ఆసక్తులు శత్రువుగా మారుతోంది. పెట్టుబడులతో విదేశాల్లో పాదం మోపుతున్నప్పటికీ చైనా పాస్‌పోర్టు అంతగా ప్రాముఖ్యత లభించకపోవడం ఆదేశంలో ఉన్న పరిమితులు, ఆంక్షలేనని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక రష్యా, ఉక్రెయిన్ దేశాల పరంగా చూస్తే ఉక్రెయిన్‌పై దండయాత్ర ప్రారంభించిన తర్వాత రష్యా పర్యాటకులపై ఆంక్షలు కూడా పెరిగాయి. దుబాయి, ఇస్తాంబుల్ వంటి ప్రాంతాల్లో మినహాయింపులున్నా ఎక్కువదేశాల్లో రష్యాపౌరుల ప్రయాణాలపై ఆంక్షలు ఉన్నాయి. ప్రపంచంలో ఇపుడు ఉక్రెయిన్ పౌరులకు సడలింపులు కూడా పెరిగాయనే చెప్పాలి. యూరోపియన్ యూనియన్ దేశాల్లో ఉక్రెయిన్‌పౌరులు తమవద్ద పాస్‌పోర్టుంటే కనీసం మూడేళ్లపాటు నివసించవచ్చు. అత్యవసర ప్రణాళికకింద ఐరోపాకూటమి ఈ వ్యక్తులను అనుమతిస్తోంది. యూరోపియన్‌యూనియన్‌లో కొనసాగిన వర్గంలో ఉక్రెయిన్ సంస్థలుండటంతో అత్యంత శక్తివంతమైన పది పాస్‌పోర్టులున్న దేశాల్లో ఒకటిగా మారుతుంది. ఇక భారత్‌పరంగా మరిన్నిదేశాల్లో తమ సంబంధాలను సమీక్షించుకోవాల్సిన అవసరాన్ని ఇపుడు నొక్కిచెప్పుతోంది. కేవలం 59దేశాల్లోమాత్రమే స్వేచ్ఛగా పర్యటించే అవకాశం ఉన్నభారతీయులకు ప్రపంచంలో ఎక్కడఉన్నామో అవగాహన ఉన్నాకూడా వివిధ వీసాలపై నివసిస్తున్నారు. మేధావులు, ఆర్థికరంగ నిపుణులు, సాఫ్ట్‌వేర్, న్యాయశాఖ ఇలా ఏరంగంలో చూసినా ప్రపంచంలో ఎక్కడ ఏ దేశంలో భారతీయుల మూలాలున్నాయి. అత్యంత ఉన్నతస్థాయి పదవుల్లోను భారతీయులే కొనసాగుతున్నారు. అయితేపాస్‌పోర్టు విలువల గుణాత్మకంగా పెరగాల్సిన అవసరం ఎంతో ఉంది. ఐక్యరాజ్యసమితి లెక్కలప్రకారం ప్రపంచంలోని 199 దేశాల్లో ఇపుడు భారతీయులు ఉన్నా 85శాతం మరింత మెరుగుపరుచుకుంటే భారతీయ యువత మేధాశక్తి ప్రపంచంనలుదిశలా వ్యాపించేచేసే అవకాశాలు మరింతగా అందిపుచ్చుకుంటారని చెప్పవచ్చు. కొన్ని అగ్రరాజ్యాల్లో ఉన్న వెసులుబాటు నుచూస్తే పాస్‌పోర్టు ఉండి వీసా లేకున్నా ఆదేశానికి వెళ్లి అక్కడ వీసాపొందే సౌకర్యాలను కూడా అనుభవిస్తున్నారు. ఇలాంటి దేశాల్లో భ్రమణం, సమ్మతి తనిఖీల తర్వాతనే వీరికి వీసా వెసులుబాటు, ఆ పౌరుడి సగటున పాస్‌పోర్టును అనుమతిస్తున్నారు. ఈ పాస్‌పోర్టుల ర్యాంకింగ్ పరంగాచూస్తే గల్ఫ్‌దేశాల్లో ఏ ఒక్కటి కూడాటాప్ పదిజాబితాలో లేకపోవడంగమనార్హం. అయినా కూడా ఎక్కువమంది నిమిత్తం గల్ఫ్‌దేశాలకే వలసలుపోతున్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత ఎక్కువగా గల్ఫ్‌దేశాలకే వలసలు ఎక్కువ అన్న సంగతి తెలిసిందే. మొత్తంగా చూస్తే భారతీయ పాస్‌పోర్టుకు ఉన్న విలువ దేశాల సన్నిహితత్వాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సూచీలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

గతాన్ని సమీక్షించుకొననివాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

వ్యర్థమైన మాటలు వేలాదిగా చెప్పడం కన్నా శాంతిని, కాంతిని ప్రసాదించే ప్రయోజనకరమైన మాట ఒక్కటి చాలు.



గౌతమ బుద్ధుడు

## ప్రజావాక్కు



### అనుమతి పరిశ్రమలపై చర్యలేవి?

సికింద్రాబాద్ డెక్కన్‌స్టోర్స్‌లో నిన్నఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగి ముగ్గురు మృత్యువాత పడడం జరిగిందని వార్తలు వస్తున్నాయి. అగ్నిమాపక సిబ్బంది కొన్ని గంటలుగా మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న మంటలు అదుపులోకి రాలేదు. మంత్రులు, సహాయక చర్యలను పర్యవేక్షించారు. అగ్నిప్రమాదం ఘటనలో ఇప్పటివరకు ఎవరూ గాయపడలేదని వారుచెప్పారు. భవనంపై చిక్కుకున్న ఐదుగురిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కాపాడారు. అనుమతులు లేకుండా నిర్వహించడం వల్లనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతూ ఉన్నాయి. ఇండ్లమధ్య గోదాములు, పరిశ్రమలు ఉండడం దురదృష్టకరం. వీటితో ప్రజలప్రాణాలకు ముప్పువస్తోంది. అక్రమ గోదాములు, పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపలిజిల్లా

### క్షమాపణలకు హేతుబద్ధత ఉందా?

పలువురు రాష్ట్రప్రభుత్వ అధికారులు కోర్టు ధిక్కరణకు పాల్పడడం, ఆపైన న్యాయమూర్తుల చివాట్లతో క్షమాపణలు చెప్పడం నిత్యం జరుగుతున్నది. అసలుకోర్టుకు రావడమే అన్యాయానికి గురైన వారుమరల వారికి న్యాయస్థానం తీర్పుచెప్పిన తర్వాత కూడా తీర్పుఅమలుకాకపోతే వారు కోర్టుకురావడం ఎందుకు? మరల అమలు జరగలేదని మొరపెట్టుకోవడం, ఎంత వ్యయ ప్రయాసాలకు లోనవుతున్నారో ఊహకందదు. ఒకటి, రెండు కాదు, ఇలా కోర్టుధిక్కారం వ్యాజ్యాలు వేలసంఖ్యలో ఉన్నాయి. అసలు కోర్టుకు రాని వ్యధలుఎన్నో తెలియదు? మంచం దిగలేని అనారోగ్యంతో ఉన్నాని కోర్టుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారంటే ఈ అధికారులు ఎంతగా బరి తెగించారో అర్థం చేసుకోవచ్చు. వారు క్షమార్హులు కాదు. కోర్టు ఖర్చులతో పాటు భారీ జరిమానాలు వేసి రాబట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పుస్తకాల కొరత లేకుండా చూడండి

తెలంగాణ ప్రభుత్వం వివిధ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. వివిధ నోటిఫికేషన్లకు సంబంధించి ప్రామాణికంగా తెలుసు అకాడమీ పుస్తకాలను ప్రామాణికంగా తీసుకోబడుతుంది. కానీ చాలావరకు తెలుగుఅకాడమీలో పుస్తకాలను నిరుద్యోగులకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు తెలుగు అకాడమీ పుస్తకాలను కొనడానికి వెళ్లినప్పుడు అందుబాటులో లేవు. కావున నిరుద్యోగులు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి పుస్తకాలు కొనుగోలు చేస్తామంటే అకాడమీ పుస్తకాలు లేనందున చాలా ఇబ్బంది పడవలసి ఉంటుంది.

-దేవులపల్లి రమేష్, నంగునూరు, సిద్ధిపేట జిల్లా

### పిల్లల చదువుకు గ్రహణం?

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పఠనాసామర్థ్యం చాలా పేవలంగా ఉన్నట్లు ప్రథమ్ సంస్థ సర్వేలో వెల్లడయింది. అలాగే పాఠశాలల్లో మౌలికసదుపాయాలు, నిర్వహణ కూడా అధ్వాన్నంగా ఉన్నట్లు తేలింది. ఇప్పటివరకు పాలకులు చెబుతున్న దానికి వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉన్నట్లు మరోసారి ధృవపడింది. నాడు-నేడు, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు, ఆంగ్ల బోధనతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు అంటూ భారీ ప్రకటనలతో రంగుల ప్రపంచాన్ని చూపించారు మన పాలకులు. నిజానికి తగినంత మంది ఉపాధ్యాయులు లేరు. పుస్తకాలు సకాలంలో అందవు. బడ్జెట్ కేటాయింపులు అంతంత మాత్రమే. చిత్తశుద్ధి లేని ఆర్భాటపు ప్రచారం మాని విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినకుండా తరగతి గదుల్లో గట్టి పునాదికి తగు చర్యలు తీసుకోవాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆర్‌బికెల మూణ్ణాళ్ల ముచ్చట!

కేంద్రప్రభుత్వ నిధులతో ఏర్పాటు అయిన ఆర్‌బికెలు (రైతు భరోసా కేంద్రాలు)ఆశించిన ఫలితాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది. పలుచోట్ల భవన యజమానులకు నెలల తరబడి అద్దె చెల్లించకపోవడంతో మూతపడుతున్నాయి. సిబ్బంది సేవలు కూడా అంతంత మాత్రమే. కర్షకుల పంట నమోదులో కూడా ఘోరంగా విఫలం అయ్యారు. ఎరువులు, విత్తనాల సరఫరా మాటలకే పరిమితం. సిబ్బంది కొరత, ఆ ఉన్న సిబ్బంది కూడా అమూల్ పాల సేకరణకు పరిమితమయ్యారు. పాలకుల ప్రచారానికి తప్పితే ఈ ఆర్‌బికెల వలన రైతులకు ఒనగూడిన ప్రయోజనం శూన్యం అనే చెప్పాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### పరీక్షల తర్వాత బోధనా?

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను ఔట్‌సోర్సింగ్ విధానంలో భర్తీచేయాలని ఉపముఖ్యమంత్రిరాజన్నదొర, తాపీగా విద్యార్థులకు పరీక్షలు దగ్గరపడుతున్న సమయంలో ఆదేశాలు జారీ చేశారు. ఈ భర్తీ ప్రక్రియ ముగిసి, వారువిధుల్లో చేరేసమయానికివిద్యాసంవత్సరం ముగుస్తుంది. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల పఠనాసామర్థ్యం చాలా తక్కువగా ఉన్నట్లు తాజా సర్వే ఫలితాలు ధృవపరుస్తున్నాయి. ఒక్కగురుకులాలే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలి. పాలకుల తప్పిదాలతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం కాకూడదు.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం

**ప్రభుత్వ విద్యుత్పత్తి, పంపిణీ విధానాలతోపాటు తెలంగాణ రాష్ట్ర విద్యు చ్ఛక్తి రెగ్యులేషన్ కమిషన్ నిర్వహణా తీరును సైతం ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ వాటిని మెరుగుపరచడానికి అవసరమైన చర్యలతో లాభాల బాటపట్టిస్తూ ముందుకు సాగాలే తప్ప విద్యుత్ రంగ నష్టాన్ని పదేపదే ఛార్జీల పెంపుదల రూపంలో వినియోగదారులపై రుద్దితే గాంధేయ మార్గంలో విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపుదలకి వ్యతిరేకంగా మరోసారి ఓ విస్తృతమైన ప్రజా ఉద్యమ నిర్మాణం తప్పకపోవచ్చునే విద్యుచ్ఛక్తిరంగ నిపుణుల అభిప్రాయం ఏ మేరకు నిజమవుతుందో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది.**



నీలం సంపత్

వర్తమాన ప్రపంచంలో చీకటి తెరలను చీల్చుకుంటూ వెలుగు విరజిమ్మే శక్తితో పాటు ఈ దేశానికి, రాష్ట్రానికి వెన్నెముకగా కొనసాగుతున్నవ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి అవసరమైన మోటివ్ పవర్‌గా, వాటిఅభివృద్ధి ఓ వాహకంగా విద్యుచ్ఛక్తి నిర్వర్తిస్తున పాత్ర లోక విదితమే. మానవ మనుగడను సుస్థిరం చేస్తున్న వివిధ రంగాలతో పోల్చినప్పుడు విద్యుచ్ఛక్తిరంగం వాటికి ఎంతో భిన్నంగా కన్పడుతోంది. విద్యుత్‌ను ఉత్పత్తిచేసి నిల్వచేయలేం. అదే విధంగా దాని వినియోగం పెరిగి ఉత్పత్తి తగ్గితే కోతలు అనివార్యమై అభివృద్ధి ఆగిపోతుంది. వినియోగదారులు సమస్యల్లో చిక్కుకుపోతారు. ఒకవేళ వినియోగంకన్నా ఉత్పత్తి ఎక్కువ జరిగితే దానికి సంబంధించిన స్థిర వ్యయాలను అనివార్యంగా భరించకతప్పదు. ఈ నేపథ్యంలో విద్యుచ్ఛక్తి డిమాండ్‌నూ, దానిని సంతృప్తి పరచాల్సిన స్థాయిలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సమన్వయం చేస్తూముందుకు సాగడం ద్వారానే విద్యుచ్ఛక్తి రంగం తన మనుగడను సుస్థిరం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి మూలంగా మారుతుందని చెప్పకతప్పదు. దేశంలో సరళీకరణ విధానాల అమలుకన్నా ముందు ప్రభుత్వ విద్యుత్‌ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు తక్కువ స్థిర వ్యయాలతోనే అత్యంత సమర్థవంతంగా, చౌకగా విద్యుత్‌ని ఉత్పత్తి చేసి పంపిణీ చేసేవి. విద్యుత్‌ఉత్పత్తిలో రాజకీయనాయకుల బినామీలు ప్రవేశించి వారి స్వార్థప్రయోజనాల కోసం జెన్‌కోల పనితీరుకు నష్టాన్ని చేకూరుస్తూ పరోక్షంగా ప్రభుత్వరంగ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోలు సామర్థ్యంలేమితో నిర్వీర్యమవుతున్నందున ప్రైవేట్ రంగంలోనే కరెంట్ ఉత్పత్తి చేయాల్సివస్తోందని ప్రచారం చేస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలలో అనునిత్యం బిజీగా ఉండాల్సిన నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తితోసహా అన్ని ఉత్పత్తిరంగాల నుండి ప్రభుత్వం వైదొలుగుతూ సదరు ఉత్పత్తిరంగాలను ప్రైవేట్‌పరం చేస్తున్నామనే ప్రభుత్వాల వాదన దురదృష్టకరమేకాదు గుప్పెడు పెట్టుబడిదారుల చేతుల్లోకి గంపగుత్తగా ఈ దేశ ఆర్థికవ్యవస్థను అప్పగించడమేనని మేధావులు అనుకుంటున్నారు. వినియోగదారుల విద్యుత్ వినియోగం ఒక స్లాబ్‌నుండి మరొక శ్లాబ్‌లోకి మారినప్పుడు టెలిస్కోపిక్ పద్ధతిలో గతంలో అదనపు ఛార్జీలను అదనపు వినియోగానికే వర్తింప చేసేవారు. కాని నేడు తెలంగాణ ఈ.ఆర్.సిమాత్రం అలా కాకుండా నాన్ టెలిస్కోపిక్ పద్ధతిలో మొత్తం వినియోగించుకున్న యూనిట్లపై అదనపు ఛార్జీల వసూలు చేస్తుండడం మధ్యతరగతి వినియోగదారులకు నిస్సందేహంగా నష్టాన్ని కలిగించేదేనని చెప్పక తప్పదు. ఈ నేపథ్యంలో 100నుండి 200 యూనిట్లలోపు విద్యుచ్ఛక్తిని 200 నుండి300 యూనిట్ల విద్యుఛక్తిని వాడుకునే వినియోగదారులు నాన్‌టెలిస్కోపిక్ పద్ధతి పుణ్యమామని 28.70 శాతం నుండి 23.66శాతం అధికఛార్జీల వలలో చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం విద్యుత్ సంస్థలు 45వేల కోట్లరూపాయల నష్టాలతో కొట్టుమిట్టాడుతున్నవి. అందులో దాదాపు 21వేల కోట్లరూపాయలు తెలంగాణ ప్రభుత్వ సంస్థల నుండే రావాల్సినవి కావడం బాధాకరం. దీనికి అదనంగా సబ్సిడీల రూపంలో డిస్కంలకు చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయలను చెల్లించకపోవడం, వ్యవసాయ రంగానికి పంపిణీ చేస్తున్న ఉచిత కరెంట్‌ని లెక్కలోకి తీసుకోకపోవడం కూడా నష్టాలకు కారణమవుతున్నాయి. విద్యుచ్ఛక్తి చట్టం 2003 అమలులోకి వచ్చిన తర్వాత విద్యుత్ సంస్థలకు అధిక ఆదాయాన్ని సమకూర్చే పరిశ్రమలు, వ్యాపార సంస్థలు డిస్కంల నుండి కాకుండా నేరుగా బహిరంగ మార్కెట్లో విద్యుత్‌ని కొనుగోలుచేసే వెసులుబాటు ఫలితంగా ఛార్జీల పెంపుదలతో సదరు వినియోగదారులు డిస్కంలకు దూరమవడంతో వాటి నష్టాలు మరింత పెరిగే అవకాశముంది. మరోవైపు నిఘాలోపంతో భారీమొత్తంలో కొనసాగుతున్న విద్యుత్ చౌర్యాన్ని అరికట్టలేకపోవడం కూడా విద్యుత్ రంగంలో నష్టాలకు



కారణమవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. విద్యుత్ సంస్థల ఖర్చుల్లో 85శాతం కొనుగోలు ఖర్చే కావడంతోపాటు గత కొన్ని సంవత్సరాలుగా ఇది శరవేగంగా పెరుగుతోంది. తక్కువ ధరకు నాణ్యమైన విద్యుత్‌ను పొందేవీలుని కలిగించే పోటీ బిడ్డింగ్ పద్ధతి స్థానంలో నామినేషన్ పద్ధతితో కమిషన్ల కక్కుర్తికోసం యమ్.ఓ.యూలు చేసుకోవడం ద్వారా కరెంట్‌కొనుగోలు ప్రక్రియతో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయనే విద్యుత్ రంగ నిపుణుల నిశ్చితాభిప్రాయాన్ని తోసిరాజనడానికి వీల్లేదు. మరోవైపు పిట్-హెడ్‌ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి పెట్టకపోవడం వల్ల రవాణా ఖర్చులు పెరిగి కరెంట్ ఉత్పత్తి కాస్లీగా మారుతోంది. వ్యవసాయ రంగానికి ఉచిత కరెంట్‌పథకంలో భాగంగా రైతులకు ఎన్నిగంటలు కరెంట్ అవసరమో తెలుసుకోకుండా సప్లయ్‌చేయడం మూలాన దుబారా పెరుగుతుందనే అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకతప్పదు. ఈ క్రమంలో యేటా విద్యుచ్ఛక్తిశాఖ తయారు చేసే అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్‌లో భాగంగా కాబోయే ఖర్చులు, రాబోయే ఆదాయం. ఒకవేళ రెవెన్యూలోటు ఎదురైతే దాన్ని పూడ్చుకోవడానికి సామర్థ్యాన్ని పెంచుకోవడం, ప్రభుత్వ సబ్సిడీలు చివరగా ఛార్జీలపెంపుదలపై ఆధారపడడం గమనార్హం. ఈక్రమంలో మొదటి రెండు వర్గాలను వదిలేసి ఛార్జీలపెంపుదలతో వినియోగదారుల నడ్డివిరుస్తున్న వైనం బాధాకరం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిన్నటికి నిన్న ఇకనుండి ఇంధన సర్దుబాటులో భాగంగా డిస్కమ్, ఈ.ఆర్.సి.లకు ఎలాంటి అనుమతి లేకుండానే వినియోగదారుల నుండి నెలనెలా విద్యుచ్ఛక్తి ఛార్జీలను పెంచుకునే వెసులుబాటును కలిగించడం రాబోయే కాలంలో వారిపై విద్యుచ్ఛక్తి ఛార్జీల పెంపు పెనుభారం పడే ప్రమాదముందని చెప్పకతప్పదు. ఈ నేపథ్యంలో 12 శాతం నష్టాలతో కునారిల్లుతున్న డిస్కమ్‌లను లాభాలబాట పట్టించడానికి టారిఫ్ పెంపుదలతో వినియోగదారులను బలిపశువులుగా మార్చడం సహేతుకం కాదని బుద్ధిజీవులనుకుంటున్నారు. మరోవైపు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెల్లించాల్సిన వేలకోట్ల రూపాయల బకాయిలను చెల్లించకుండా వాయిదావేస్తున్నందున విద్యుచ్ఛక్తి సరఫరాను నిలుపుదలచేసే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే మళ్లీ విద్యుత్ కోతల ప్రమాదం తప్పదు. ప్రభుత్వం గత ఏడాది ఈ.ఆర్.సి అనుమతి లేకుండానే ట్రాన్స్‌ఫార్మర్‌లతోసహా, కరెంట్ స్తంభాలు, క్రాసారాలు, విద్యుత్ లైన్లలాంటి విద్యుత్‌ని నిరంతరం వినియోదారులకు అందించే వివిధ పరికరాలను కాలానుగుణంగా మార్చి వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటుచేయడం కోసం అవసరమైన ఆర్థిక వనరుల సేకరణలో భాగంగానే డెవలప్‌మెంట్ ఛార్జీలు వసూలు చేయాలనే నిర్ణయాన్ని తీసుకొని చరిత్రలో ఎన్నడూలేని విధంగా ఆరువేల కోట్లరూపాయలను వినియోగదారుల ముక్కుపిండి వసూలు చేసినవైనం బహిరంగరహస్యమే. దీనికి కొనసాగింపుగా 'ట్రూ-అప్ పేరుతోఈ సంవత్సరంలో మరో16వేల కోట్ల రూపాయలను ఛార్జీల పెంపుదలతో వినియోగదారుల నుండి వసూలు చేయడానికి ఈ.ఆర్.సి సిద్ధమవుతున్నవైనం ఆందోళనకలిగిస్తోంది. ఓవైపు కరోనా కల్లోలంతో ఉన్న ఉపాధిఅవకాశాలను కోల్పోయి, జీరో ఆదాయంతో జీవితాన్ని గడుపుతున్న సందర్భంలో సగటు విద్యుచ్ఛక్తి వినియోగదారులపై డెవలప్‌మెంట్‌ఛార్జీల విధింపు అశనిపాతంగా అభివర్ణించకతప్పదు. ఆ షాక్ నుండి తేరుకోక ముందే ఇదివరకు కేవలం కమర్షియల్ వినియోగదారుల నుండి మాత్రమే వసూలు చేస్తున్న ఎ.సి.డి.ని ఈ నెల నుండి డొమెస్టిక్ వినియోగదారుల నుండివసూలు చేయాలనే ఈ.ఆర్.సి నిర్ణయం గోరుచుట్టుపై రోకటిపోటు లాంటిదే. ఎ.సి.డి రూపంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఛార్జీల రెగ్యులేటరీ కమిషన్ అత్యున్నత అధికారి సదరు డిపాజిట్ వసూళ్లకు సంబంధించి 6-2004 సర్క్యులర్‌ను ఉటంకిస్తూ విద్యుచ్ఛక్తి వినియోగదారులు గత సంవత్సరకాలంలో వాడుకున్న విద్యుత్‌వినియోగం ఆధారంగానే ఈఎ.సి.డి వసూలు చేస్తున్నామని, ఇది రీఫండబుల్ డిపాజిట్‌మాత్రమే అయినందున సదరు మొత్తాన్ని కరెంట్ కనెక్షన్ రద్దు చేసుకున్నప్పుడు లేదా వెనక్కితీసుకున్నప్పుడు తిరిగి వాపస్‌చేస్తామని చెప్పడంగమనార్హం. ఏ వినియోగదారుడైనా ఒకసారి విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే ఆయన జీవిత కాలపర్యంతరం ఆ కనెక్షన్ కొనసాగడమే కాకుండా ఆయన మరణాంతరం కూడా ఆయన లీగల్ హేర్‌కు బదిలీ అవుతుంది. కరెంట్ కనెక్షన్‌వాపస్ లేదా రద్దు ఊహాజనితమే తప్ప నిజంకాదు. అలాంటప్పుడు ఎ.సి.డి తిరిగి వాపస్ చేయబడేదేననే టి.యస్.ఇ.ఆర్.సి ఉన్నతాధికారుల మాటలు సత్యదూరాలేనని బుద్ధిజీవుల మాటలతో ఏకీభవించకతప్పదు. ప్రత్యేక రాష్ట్రఆవిర్భావసమయంలో వేరు పడితే తెలంగాణ చీకటి పాలే అనే సవాల్‌ను స్వీకరించి కరెంట్‌కోతలే లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడం అభినందనీయ మే. కానీ అందుకు కొనసాగింపుగా భరించలేని స్థాయిలో మధ్యతరగతి వినియోగదారులపై విద్యుచ్ఛక్తి ఛార్జీలు విధించడమే బాధాకరం. ●

# నేరస్తులకు సరైన కౌన్సెలింగ్ అవసరం

ప్రసాదరావు

ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా భారతదేశంలో నేరస్తులు పెరగడం అటు న్యాయస్థానాలకు, ఇటు పోలీసుజైళ్ల యంత్రాంగానికి పనిభారం పెరుగుతుంది. శిక్షపడిన ఖైదీలు కంటే, నేరారోపణ ఎదుర్కొంటున్న ఖైదీలే సుమారు77 శాతం మంది జైల్లో మగ్గుతున్నారు. నేరాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో ముఖ్యంగా సమాజంలో కుల, మత, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారే అధికంగా ఉండుట జరుగుతుంది. జైల్లో ఉన్నవారిలో 20.9శాతం ఎస్సీలు, 11.24 శాతం ఎస్టీలు, ఓబిసి వర్గాలకు చెందిన వారు 35.06 శాతం, ముస్లింలు 20 శాతం, క్రైస్తవులు 2.47 శాతం, సిక్కు మతానికి చెందిన వారు 3.24 శాతం ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. నూతన జైళ్లు నిర్మించాలి అనేమాటలు వినబడుతున్నాయి. అసలు ఈ ఆధునిక కాలంలో జైళ్లు, ఖైదీలసంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పట్టాలి. కానీ పెరుగుదల పట్లఆందోళన కలిగిస్తుంది. లోటుపాట్లు సరిచేసుకోవాలి. 2020 నుంచి 2021 కాలానికి సుమారు 15 శాతం నేరాలు, నేరస్తుల సంఖ్య పెరగడం బాధాకరం. దీనికి ప్రధాన కారణం విద్యలేకపోవడం. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం. రాజ్యాంగం ప్రకారం ప్రతీఒక్కరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందరికీ అందేటట్లు, అందుబాటులో ఉండేటట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలుచేయాలి. కానీ రకరకాల జీవోలు, యన్ఈపి-2020 ద్వారా నాణ్యత కలిగిన విద్యను దూరం చేస్తున్నారు. అందరికీ అందుబాటులోకి వచ్చేటట్లు చేయడం లేదు. రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం, మెర్జింగ్ పేరుతో ప్రాథమిక విద్యదూరంగా ఉండబోతుంది. బాలికలను పై చదువులకుదూరం చేస్తుంది. నూతన విద్యాప్రణాళిక ప్రకారం చిన్నతరగతుల నుండి పరీక్షలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా డ్రాప్ అవుట్స్ పెరుగుతారు. సంస్కృతం, వృత్తివిద్యలు, వాస్తు విద్యలకుఎక్కువగా చోటు కల్పించారు. దీంతో డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దాంతో సరైన విజ్ఞానం లేక ఉపాధి కోసం వక్రమార్గాలు పడుతూ, అసాంఘిక శక్తులుగా మారే అవకాశం కనపడుతుంది. పేదరికం, కుటుంబ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిస్థితులు కూడా కొన్ని సందర్భాల్లో నేర ప్రవృత్తి పెరగడానికి కారణం అవుతున్నది. అలాగే సెల్‌ఫోన్లు, సోషల్ మీడియా ద్వారా హింసా ప్రవృత్తి, మహిళలపై అఘాయిత్యాలు, సైబర్ క్రైమ్ వంటివి పెరుగుతూ జైళ్లు, ఖైదీలు, నేరారోపణ ఎదుర్కొంటున్న వారితో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఖైదీల్లో అనారోగ్యాలకు గురవుతున్నారు. 2020లో కొన్ని జైలల్లో ఉన్న ఖైదీలు మరణించారు అని నివేదికలు చెబుతున్నాయి. ఖైదీల సంఖ్య తగ్గుముఖం పట్టాలి అంటే ముఖ్యంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులపాత్ర కీలకం. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించాలి. వారి జీవన విధానంపై పిల్లల స్నేహాలు, పిల్లలు చూసే వెబ్‌సైట్ల మీద దృష్టిసారించాలి. టీచర్స్ చక్కటి కౌన్సిలింగ్ ఇవ్వాలి. చదువు పూర్తయిన యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ●

# జాతిని నడిపించిన నేతాజీ ఉద్యమం

డా. దేవులపల్లి పద్మజ

ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభావతీదేవి, జానకీనాథ్‌బోస్ దంపతులకు 1897 జనవరి 23న భారతదేశంలోని కటక్ ప్రాంతంలో జన్మించెను. తండ్రి జానకీనాథ్ ధనవంతుడు, తీవ్రమైన జాతీయవాది. బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి కూడా ఎన్నికైనాడు. బోస్ బాల్యం, విద్యాభ్యాసం కటక్‌లో, రావెన్షా కాలేజియేట్ స్కూలులోను, కోల్‌కత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజీలోను, ఫిడ్జ్ విలియమ్ కళాశాలలోను, జి.కె యూనివర్సిటీలోను సాగింది. 1920లో బోస్ భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలకు హాజరై నాల్గవస్థానంలో నిలిచారు. ఆంగ్లం అత్యధిక మార్కులతో సాధించినా 1921 ఏప్రిల్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్ర్య సంగ్రామంవైపు అడుగులువేశారు. తండ్రి నుంచి వచ్చిన జాతీయవాదం బోసును స్వాతంత్ర్యసంగ్రామంలో ప్రధాన పాత్ర వహించేలా చేసింది. బ్రిటిష్ తమ యుద్ధ సమస్యలు పరిష్కారమైనాక స్వాతంత్ర్యం ఇచ్చెదరని గాంధీ, నెహ్రూ వంటివారు భావించారు. అయితే 2వ ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్‌వారి పరిస్థితిని అవకాశంగా తీసుకొని త్వరగా స్వాతంత్ర్యం సంపాదించాలని బోసు బలంగా వాదించారు. ఈ వాదనలకు ఇటాలియన్ రాజనీతిజ్ఞులు గారిబాల్డీ, మాజినీ సమర్థించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశం ముస్తఫా కమాల్ పాషా అతాతుర్క్ నాయకత్వంలోని టర్కీదేశం వలె కనీసం రెండు దశాబ్దాల కాలం సోషలిస్ట్ నియంతృత్వ పాలనలో ఉండాలని కూడా బోస్ అభిప్రాయం. ఈ సందర్భంగా బోసు అనేకమంది బ్రిటిష్ లేబర్‌పార్టీ నాయకులను కలుసుకొనెను. అయితే అప్పుడు అధికారంలో ఉన్న కంజర్వేటివ్ పార్టీ నాయకులెవరూ బోసుతో సమావేశానికి సుముఖత చూపలేదు. తరువాతకాలంలో అట్లీ నాయకత్వంలోని లేబర్‌పార్టీ ప్రభుత్వ కాలంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినదని మనం గమనించవలసిన విషయం. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో సుభాష్‌చంద్రబోసు భారత స్వాతంత్ర్యసమరానికి మద్దతు కూడగట్టుకునేందుకు జర్మనీ వెళ్లారు. ఆ సమయంలో జర్మనీ - బ్రిటన్ యుద్ధం జరుగుతోంది. బోసు రెండుసార్లు భారతీయ జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడిగా ఎన్నికైనా గాంధీతో సిద్ధాంతపరమైన అభిప్రాయబేధాల వలన ఆ పదవికి రాజీనామా చేశారు. అహింస, సంఘీభావాలతో భారతదేశం దాస్యశృంఖలాల నుండి విముక్తి కాలేదని గ్రహించి పోరుబాట కూడా ముఖ్యమని, దానికి తగిన మద్దతు పొరుగుదేశాల నుంచి సంపాదించుటకు విరామమెరుగని కృషి చేశారు. ఆ సమయంలో 'ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్' దేశభక్తి జాతీయవాదం సుభాష్ రక్తంలో జీర్ణించుకుపోయి ఎటువంటి ఒత్తిడులైనా వెరవకుండా ఎదురునిలిచేవాడు. 1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలైన కారణంగా ఆంగ్లేయులను దెబ్బతీయుటకు సువర్ణావకాశంగా భావించాడు. తన మద్దతుకు రష్యా, జర్మనీ, జపాను దేశాలలోని భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు, ఔత్సాహికులతో భారత జాతీయసైన్యాన్ని ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేశారు. జపాను ప్రభుత్వం అందించిన సైనిక, ఆర్థిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ఫౌజ్‌ను సింగపూరులో ఏర్పాటు చేశారు. బోసు రాజకీయ అభిప్రాయాలు, జర్మనీ, జపానుతో అతని మిత్రత్వంపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విమర్శిస్తే మరికొందరు వాస్తవిక దృష్టితోచేసిన ప్రయత్నాలుగా బోసును అభిమానిస్తారు.



నేడు నేతాజీ సుభాష్ చంద్రబోసు జయంతి

మాతృదేశం నుండి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టేందుకు సాగిన సుదీర్ఘ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చివరి దశలో ఆజాద్ హింద్ ఫౌజ్ భారతజాతీయసైన్యం సాగించిన సాయుధ పోరాటంలో ఆదినుండి అంతవరకు ముస్లిం పోరాట యోధులు ప్రధానపాత్ర పోషించారు. 1941లో జనవరి 16,17 తేదీలలో సుభాష్ ఆంగ్ల ప్రభుత్వ గూఢాచారి వ్యవస్థకు కళ్లుగప్పి మహమ్మద్ జియావుద్దీన్ పేరుతో కోల్‌కత్తాలోని తన గృహం నుండి తప్పించుకున్నప్పుడు ఆ 'గ్రేట్ ఎస్కేప్' కోసం అవసరమైన ఏర్పాట్లను నేతాజీసహచరుడు మియా అక్బర్‌షా స్వయంగా నిర్వహించారు. పఠాన్ వేషంలో నేతాజీ అఫ్ఘాన్ గుండా ప్రయాణం సాగించాల్సి వచ్చినప్పుడు ఆంగ్ల గుఢాచారులు, వారి తొత్తులు ఆయనను ఏమాత్రం గుర్తుపట్టకుండా ఆజాద్ ఖాన్ తోడ్పడ్డారు. ఆ తరువాత సుభాష్ అఫ్ఘాన్ సరిహద్దులు దాటేవరకు మియా అక్బర్ షా ఏర్పాటుచేసిన పఠాన్‌యువకులు, చంద్రబోసు అంగరక్షకులుగా కళ్లలో పెట్టుకుని కాపాడుతూ ముందుకు తీసుకెళ్లగా, ఆయనజర్మనీ చేరేంతవరకు మహమ్మద్ షరీఫ్ వంటి ప్రముఖులు తోడ్పాటునిచ్చారు. దీంతో ముస్లింలతో బోసుకు ఎంతటి అవినాభావ సంబంధం ఉందో పరస్పర సహకార మైత్రివుండేదో మనం తెలుసుకోవచ్చును. 1941 మార్చి 27వ తేదీన జర్మనీ రాజధాని బెర్లిన్ చేరుకున్న నేతాజీ తొలుత స్వేచ్ఛా భారత కేంద్రం (ఫ్రీ ఇండియా సెంటర్)ను ప్రారంభించారు. ఆ క్రమంలో నేతాజీకి పరిచయం అయిన ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌కు చెందిన అబిద్ హసన్ సఫ్రానీ 1941 నవంబరులో సుభాష్ ఏర్పాటు చేసిన భారతీయ కమాండో దళంశిక్షకులుగా వ్యవహరించారు. ఆజాద్ హింద్ రేడియో ద్వారా నేతాజీచేసిన ప్రసంగాల ప్రసారంలో బహుభాషలలోప్రవేశం ఉన్న అబిద్ సహకరించేవారు. స్వాతంత్ర్యోద్యమ సాహిత్య చరిత్రలో చిరస్మరణీయంగా నిలచిపోయిన నేతాజీ -జైహింద్ పదాలు అబిద్ సృజనాత్మక సామర్థ్యంనుండి జనించినవే. బ్రిటిష్ ప్రభుత్వం ఏకపక్షంగా కాంగ్రెస్‌నుసంప్రదించకుండా భారతదేశం తరపున యుద్ధాన్ని ప్రకటించింది. కనుక బ్రిటిష్ వైస్రాయ్ లార్డ్‌లిన్ విత్‌గోనిర్ణయం పట్ల బోసు పెద్దఎత్తున నిరసనప్రదర్శనలు ప్రారంభించారు. వెంటనే బ్రిటిష్ వారు బోసును కారాగారంలో నిర్బంధించారు. ఏడు రోజుల నిరాహార దీక్షఅనంతరం విడిచిపెట్టారు. కానీ అతనిని ఇంటి పర్యవేక్షణలో ఉంచారు. ఇక అప్పట్లో తనను దేశం వదలి వెళ్లనివ్వరని గ్రహించిన బోసు 1941 జనవరి 19న ఒక పఠాన్‌వేషంలో తన మేనల్లుడు శిశిర్‌కుమార్ బోసుతోడుగా ఇంటినుండి తప్పించుకున్నాడు. ముందుగా పెషావర్ చేరుకున్నాడు. అక్కడ అతనికి అక్బర్ షా, మొహమ్మద్ షా, భగత్ రామ్ తల్వార్ మొదలైనవారితో పరిచయమైంది. 1941జనవరి 26న గడ్డంపెంచి ఒక మూగ, చెవిటివానిలాగ నటిస్తూ, అఫ్ఘానిస్థాన్ వాయువ్య సరిహద్దు ప్రాంతం ద్వారా మియా అక్బర్ షా, ఆగాఖాన్ సహకారంతో అఫ్ఘానిస్థాన్ సరిహద్దులకు చేరుకున్నాడు. రష్యాకు, బ్రిటన్‌తో ఉన్న వైరం వల్ల బోసును మాస్కోకుపంపి జర్మనీ రాయబారిషూలెన్‌బర్గ్కి అప్పగించారు. అక్కడ విదేశీవ్యవహారాల శాఖాధిపతుల వద్ద కొంత సఖ్యత దొరికింది. తమ శత్రువుల కూటమి అయిన అగ్రరాజ్యాల సహకారంతో బోసు తప్పించుకున్నాడని తెలియగానే అతనిని జర్మనీ చేరక ముందే హత్యచేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం తమ రహస్యఏజెంట్లను నియమించింది. బ్రిటిష్ గూఢాచారి దళానికి చెందిన స్పెషల్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఈ పనిని చేపట్టింది. 1945 ఆగస్టు18,19 తైవాన్ విమానప్రమాదంలో మరణించినట్లు ప్రకటించారు. ఈ మహనీయుని దేశభక్తిని గుర్తించి సుభాష్ చంద్రబోసు జన్మదినాన్ని పరాక్రమ్ దివస్‌గా ప్రకటించడం సంతోషించవలసిన విషయం. ●

## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు



చోడవరం జనవరి 22 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆత్మార్పణ దినోత్సవం ఈ నెల 23న నిర్వహిస్తున్న నేపథ్యంలో తొలిరోజునే చోడవరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వాసవి యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మొత్తం 75 మంది దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈనెల 23న ఉదయం అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించినట్టు యూత్ క్లబ్ తెలిపింది. ఈ కార్యక్రమంలో చోడవరం వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లూరు మణికుమార్, పి.రామకృష్ణ, ట్రెజరర్ పూసర్ల కిరణ్, యూత్ క్లబ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాలయం చైర్మన్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు విచ్చేశారు.

## ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

మాడుగుల జనవరి 22 ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ మండలం చినగోగాడలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు రూ.50 వేలు విరాళం ప్రకటించారు. ఆదివారం చిన గోగాడ గ్రామాన్ని సందర్శించిన పైలాను స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధులు, పెద్దలు ఆలయ నిర్మాణం కోసం జరుగుతున్న ప్రయత్నాలు వివరించి సాయం అందించాల్సిందిగా కోరగా ఆయన స్పందించారు. ఆధ్యాత్మిక భావన అందరిలోనూ పెరగాలని అన్నారు. ఈ మేరకు ఆలయ అభివృద్ధి కోసం తనవంతుగా రూ.50 వేలు అందిస్తానని ప్రకటించగా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ కమిటీ సభ్యులు అద్దేపల్లి చిన్న అప్పారావు, బలిజి కుమార్,ఏ. రామారావు, పడాల అప్పల నాయుడు, పడాల కన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెదలువ్వాసింగి పంచాయితీని సందర్శించిన బిజెవైఎం ప్రెసిడెంట్ కోరాబు

జి.మాడుగుల, జనవరి 22 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం బిజెవైఎం మండల ప్రెసిడెంటు కోరాబు శ్రీనివాస్ (మహేష్) (ఎస్‌సిసెల్) జిల్లా వైస్ ప్రెసిడెంట్ జి.బాలరాజుతో కలిసి ఆదివారం జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీని సందర్శించారు. బీజేపీ పార్టీ బలోపేతం, కొత్తగా కార్యకర్తలు జాయినింగ్ కోసం అలాగే గ్రామంలో ఉండే సమస్యలు తెలుసుకోవడం కోసం జి.మాడుగుల మండలం పెద లువ్వాసింగి (పంచాయితీ) ఆల్గామ్ గ్రామాన్ని సందర్శించడం జరిగిందనిన అక్కడ ముఖ్యంగా తాగునీరు, సీసీ రోయాడ్స్, జాబ్ కార్డ్, అల్గాం నుంచి ఎస్తాలు, కమ్మరిగోయి, చిలకలపాలెం వరకు 5కి.మీ. తారురోడ్డు కావాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చే ఫ్రీ బియ్యం కూడా పూర్తిస్థాయిలో ఇవ్వడంలేదన్నారు.

## కాఫీ ప్రాజెక్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేయాలి

### గిరిజన సొసైటీ పేరుతో అక్రమాలు అవినీతితో నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్న గిరిజన సంఘం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్

గూడెంకొత్తవీధి జనవరి 22 ప్రభాతవార్త



గిరిజన కాఫీ రైతులను లక్షాధికారులుగా చేయడానికి ప్రవేశపెట్టిన కాఫీ ప్రాజెక్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని గిరిజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయపడాల్ డిమాండ్ చేశారు. రింతాడ పంచాయితీ ముల్లుమెట్ట కాఫీ రైతులతో నిర్వహించిన సమావేశంలో బోనంగి చిన్నపడాల్ మాట్లాడుతూ 2014 అక్టోబర్ 17న నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు పర్యటన సందర్భంగా నష్టపోయిన 45 వేల ఎకరాలకు కాఫీ తోటలను పునరుద్ధరణ మరో లక్ష ఎకరాలకు కాఫీ విస్తరణ నిమిత్తం నాడు రూ.526,160 కోట్లతో కాఫీ ప్రాజెక్టును ప్రకటించారని కాఫీ సాగు విస్తరణ పునరుద్ధరణ, నాణ్యమైన కాఫీ దిగుబడి ఆర్గానిక్ సర్టిఫికెట్ జీసిసి ద్వారా మార్కెటింగ్ సదుపాయం, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ కోసం కాఫీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి కాఫీ బోర్డు నుంచి 160,360 కోట్లు రాష్ట్ర గిరిజన సబ్ ప్లాన్ నిధుల నుండి రూ.364,008 కోట్లు, బేబీ పల్పర్ కొనుగోలుకు లబ్దిదారుల నుంచి 1,792 కోట్లు సేకరించి ప్రాజెక్టును విస్తరించాలని ప్రభుత్వ ప్రణాళిక రూపొందించింది లక్ష ఎకరాల సాగు విస్తారణ కోసం 354,940 కోట్లు కాఫీ పునరుద్దరణ కోసం 65,880 కోట్లు ఆర్గానిక్ సర్టిఫికెట్ కోసం 3,200 పల్పర్ మిషన్ కొనుగోలు నిమిత్తం 17,927 కోట్లు ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ కోసం 28,220 కోట్లు మార్కెట్ సదుపాయం జిసిసి ద్వారా 56 కోట్లకు నిధులు కేటాయించారు. కాఫీ ప్రాజెక్టును సమీక్షించడానికి మార్కెట్ సదుపాయం కల్పించడానికి జీవో నెంబర్ 17 జారీ చేసి ఎపెక్స్ కమిటీని ఏర్పాటు చేశారని ఎపెక్స్ కమిటీ కేవలం జిసిసి కొనుగోలు చేసే కాఫీధర మాత్రమే ప్రకటిస్తుంది కానీ కాఫీ ప్రాజెక్ట్ లక్ష్యాన్ని ఏనాడు సమీక్షించకపోవడంతో కేటాయించిన నిధులను అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. మాక్స్ సొసైటీ కన్నా జిసిసి రైతులకు అధిక ధరలు అందిస్తుంది కానీ వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్‌తో పోల్చుకుంటే జిసిసి చెల్లించే ధర చాలా తక్కువగా ఉందని అపెక్స్ కమిటీ మెంబర్ కన్వీనర్ పాడేరు ఐటిడిఏ పిఓ ప్రైవేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా చేస్తున్న చర్యలపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించాలని కోరారు. కాఫీ ఐటీడీఏ సిబ్బంది ప్రభుత్వం వద్ద జీతాలు తీసుకుని మాక్స్ ప్రైవేట్ సంస్థ వద్ద విధులు నిర్వహించాలని పాడేరు ఐటిడిఏ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేస్తున్న చర్య వల్ల ప్రభుత్వ సంస్థ అయిన జిసిసి నష్టపోతుందని భావిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు కాఫీ ప్రాజెక్ట్ నిర్వహణ కైనా ఖర్చు కాఫీ సాగు విస్తరణ మార్కెట్ సదుపాయం తదితర వాటిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పంపురంగి బుజ్జిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు



మాడుగుల/చోడవరం జనవరి 22 ప్రభాతవార్త

ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు సోమవారం వాడవాడలో నిర్వహించనున్నా రు. ఇందుకు సంబంధించి పలుచోట్ల ఏర్పాట్లు చేశారు. దాంట్లో భాగంగానే మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఉదయం అమ్మవారి క్షీరాభిషేకం అనంతరం కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం పారాయణం అనంతరం అమ్మవారి తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. అలాగే చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో క్షీరాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది. అలాగే చీడికాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జి.కొత్తపల్లి వాసవి మాత ఆలయంలోనూ, కింతలి గాదిరాయి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జంపిన వాసవి మాతా ఆలయంలోనూ, కేజపురం జంక్షన్‌లో వెలసి ఉన్న శ్రీ వాసవి మాత ఆలయంలోనూ, అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఇవే కాకుండా ఎం కోడూరు మాడుగుల పాడేరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆయాచోట్ల అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. కాబట్టి భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## నక్కపల్లిలో రోడ్డు ప్రమాదం... ప్రయాణీకులు సురక్షితం

నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నక్కపల్లిలో ఆదివారం ఉదయం పెను ప్రమాదం తప్పింది. స్థానిక గర్ల్స్ హైస్కూల్ హైవే జంక్షన్ వద్ద బైక్ అడ్డగా రావడంతో విశాఖ నుంచి విజయవాడ వెళుతున్న కారును డ్రైవర్ స్లో చేశాడు. ఇదే సమయంలో వెనకనుంచి వస్తున్న మరో కారు ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక వస్తున్న కారు ముందుభాగం పూర్తిగా దెబ్బతింది. అయితే రెండు కార్లలో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాకపోవడంతో ప్రమాదం తప్పింది.

## మాఘ మాసం పూజలకు శ్రీకారం

### దుర్గా భవానీ పీఠంలో ఆదిత్యుని ఆరాధన



నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో మాఘమాసం సందర్భంగా సూర్యోపాసకులు ఆదివారం నుంచి ఆదిత్యుడి నెలరోజుల పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఉపమాక దుర్గా భవానీ పీఠంలో ఆదిత్య హృదయం, సూర్యాష్టకం, సూర్యకవచం, సూర్యదండకం, సూర్య గాయత్రి, ఆదిత్యకవచం, ద్వాదశాదిత్య ధ్యాన శ్లోకం, సూర్య నమస్కార మంత్రాలతో గురుభవానీ దవరసింగి రాంబాబు పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భాస్కరుడికి ఎర్రని పుష్పాలు, ఎరుపురంగు అక్షితలు, ధూప, దీప నైవేద్య, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఆయన మాట్లాడుతూ సూర్యనమస్కారాలు, సూర్య ఆరాధన వల్ల ఎంతో చక్కని ఆరోగ్యం కలుగుతుందని ప్రత్యక్ష నారాయణుడిని సేవించడం వల్ల పిల్లలకు మంచి విద్యాబుద్ధులు కలుగుతాయన్నారు. ఈ నెల 26న వసంత పంచమి, 28న రథ సప్తమి వేడుకల్లో పిల్లలను భాగస్వామ్యం చేయాలని సూర్య భగవానుడు నమస్కార ప్రియుడన్నారు.

## ఎన్‌విఎస్ ఆచార్యులను సత్కరించిన పూర్వ విద్యార్థులు



నక్కపల్లి జనవరి 22 ప్రభాతవార్త

1976-77లో పదవతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు నక్కపల్లి ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన ఎన్‌విఎస్ ఆచార్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 46సం.లు అనంతరం నక్కపల్లి పాఠశాలలో మేమందరం కలవడం సంతోష దాయకమైన విషయమైనప్పటికీ, ఈ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ఆచార్యులు గుర్తింపు తెచ్చే పెట్టినందుకు ఎంత ఆనందంగా ఉందని, సంతోష వ్యక్తం చేస్తూ ఆనందపరవశితులయ్యారు. ఆ సందర్భంలో వారికి చదువు నేర్పిన ఎ.రంగశాయి, సిబ్బంది ప్రకాశరావులను ఘనంగా సత్కరించారు. రంగసాయి మాస్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుగా ఆచార్యులకు అవార్డు రావటం ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయుడిగా గర్వంగా ఉందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి ఆచార్యులు మాస్టారు చేస్తున్న కృషిని పలువురు ప్రశంసించారు. అనంతరం ఆనాటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన రంగశాయి తన అనుభవాలను గుర్తించారు.

## గిరిజన వ్యతిరేకి పాడేరు ఐటిడిఏ పీవోకు గిరిజన ఉద్యోగ జేఏసీ పేరుతో కొమ్ము కాయడం తగదు

### గిరిజన సంఘాల మధ్య అగాధం సృష్టిస్తున్న ఐటీడీఏ పీవో -పీవో వైఖరిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, జాతీయ రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం -సమస్యలు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

పాడేరు, జనవరి 22, ప్రభాతవార్త



గిరిజన హక్కులు, చట్టాలు అధికార్లు ఉల్లంఘించినప్పుడు అగ్రభాగం నుండి గిరిజన ఉద్యమాని కి దిశా నిర్దేశం చేయవలసిన, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన వ్యతిరేకైన పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణకు కొమ్ము కాయడం తగదని గిరిజన సంఘాల మధ్య అగాధం సృష్టిస్తున్న పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి, జాతీయ, రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని, గిరిజన విద్యార్థి ప్రజా సంఘాల వేదికపై బురదజల్లే ప్రయత్నం ఎవరు చేసిన ఉపేక్షించబోమని హెచ్చరిస్తున్నామన్నారు. గిరిజన సమస్యలు పరిష్కారం కావాలని పాడేరు ఐటిడిఏ ముందు సుమారు 35 రోజులుగా పాటు రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న ప్రజాసంఘాల వేదిక వద్ద వేదిక కన్వీనర్ కూడా రాధా కృష్ణ, కో కన్వీనర్ కిల్లో ప్రభుదాస్ మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పీవో గిరిజన వ్యతిరేకని గిరిజన ప్రజా ప్రతిని, సైతం హేళన చేస్తూ మాట్లాడుతున్నారని, ప్రజా ప్రతినిధులే ఆరోపిస్తున్నారనీ, గిరిజనుల విశ్వాసం కోల్పోయిన పాడేరు ఐ.టి.డి.ఏ పీవో సరెండర్ చేసి గిరిజనుల మనోభావులు కాపాడాలన్నారు. పాడేరు ఐటిడిఏ జిల్లా హెడ్‌క్వార్టర్‌లో సుమారు 6 మంది గిరిజన విద్యార్థులు ఇటీవల కాలంలో మృతి చెందితే కనీసం విద్యార్థుల కుటుంబాలను ఐటీడీఏ పీవో పరామర్శకు కూడా వెళ్లడం లేదని, ఉద్యోగ సంఘాలు గిరిజన విద్యార్థుల ప్రాణాలకు లక్ష రూపాయలు వెల కట్టే సంస్కృతిని పరిచయం చేయడం అన్యాయమన్నారు. విద్యార్థుల మృతికి బాధ్యులను చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డెన్‌ను అక్రమంగా సస్పెండ్ చేస్తున్న ఐటిడిఏ పీవో తన అసమర్ధతను చాటుకుంటూ గిరిజన ఉద్యోగులకు అన్యాయం చేస్తుంటే, ఉద్యోగ జేఏసీ పేరుతో ప్రకటన జారి చేస్తున్న కొన్ని గిరిజన సంఘాలు ఎందుకు స్పందించలేదో? గిరిజన సమాజానికి వివరణ ఇవ్వాలని శ్రీనివాస పడాల్‌ను డిమాండ్ చేస్తున్నామని రాధాకృష్ణ, ప్రభుదాస్ ప్రశ్నించారు. విద్యార్థుల మరణాలు నివారించడానికి, సస్పెన్షన్ సరికాదని, మరణాలపై జ్యుడీషియల్ విచారణ నిర్వహించాలని, పాఠశాలలో ఉపాధ్యాయ కొరత వలన పనిభారంతో తీవ్ర ఒత్తిడి గురౌతున్న ఉపాధ్యాయులకు గిరిజన చిన్నారుల ఆరోగ్యం పర్యవేక్షణ, సంరక్షణకు తీవ్ర ఇబ్బందులు పడు తున్నార న్నారు. ఆశ్రమ పాఠశాలలో హెల్త్ వర్కర్స్‌ని నియమించడం ద్వారా గిరిజన చిన్నారులకు ప్రాణాలు రక్షించాలని, ప్రజాసంఘాల వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంటే ఎవరి ప్రయోజనాలు, ఎవరి మెప్పుకోసం కొన్ని ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు వ్యతిరేకిస్తున్నారని వారు ఆరోపించారు. వారి పిల్లకు మాత్రం కార్పోరేట్ విద్య, వసతి ఉంటే సరిపోదుదాన్ని గిరిజన విద్యా ర్థుల ప్రాణాలకు, వారి కుటుంబ సభ్యుల ఆకాంక్షను గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు గుర్తించాలన్నారు. జనవరి 19న నిరాహార దీక్ష శిబిరం వద్ద వచ్చిన ఉద్యోగ సంఘాల నాయకులు మీరు నిర్వహిస్తున్న డిమాండ్ సరి అయిందని, ఉద్యోగులు కావడంతో దీక్ష శిబిరం వద్ద కూర్చొని మద్దతు ఇవ్వలేకపోతున్నామని, ఉపన్యాసం ఇచ్చి, డిడితో చర్చకు రావాలని ఆహ్వానిస్తే ప్రజాసంఘాల వేదిక నాయకులు ఇప్పటికి నాలుగు సార్లు చర్చించినప్పటికీ, ఐటిడిఏ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించకుండా, నిర్దిష్టమైన ప్రతిపాదనతో చర్చించకుండా చర్చలు విఫలం చేశారని రాధాకృష్ణ, ప్రభుదాస్ అన్నారు. దీక్ష శిబిరాన్ని విరమించలేదని పాడేరు ఐటిడి పీవో కక్షగట్టి గిరి జన ఉద్యమానికి ద్రోహం చేస్తూ, కొంత మంది గిరిజన ఉద్యోగులను రెచ్చగొట్టి ప్రజాసంఘాల వేదిక నాయకులపై నిరాధారమైన ఆరోపణలు సహించేది లేదని వారు స్పష్టంచేశారు. ఐటిడిఏ పీవో వేధింపులకు పెదబయలు తహశీల్దార్ మృతి చెందితే అమాయక గిరిజన ఉద్యోగులైన డిటి, సీనియర్ అసిస్టెంట్‌ను విధులు నుంచి సస్పెండ్ చేసినప్పుడు ఈ గిరిజన ఉద్యోగ సంఘాల జేఏసీ శ్రీనివాస పడాల్, నీలకంఠ ఈ మేధావి వర్గ నాయకులు స్పందించకుండా పాడేరు ఐ.టి. డి.ఏ పీవోను రక్షించడానికి ఎంత సొమ్ము తీసుకున్నారో బహిరంగ ప్రకటించాలని వారు డిమాం డ్ చేశారు. ఐటిడిఏ పీవో వైఖరిని స్వయంగా గిరిజన ప్రజాప్రతినిధులే పత్రికలు, సోషల్ మీడియా ద్వారా ఎండ కడుతున్నారని, స్వయంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌కి ప్రోటోకాల్ పాటించలేదని, ఒక మహిళను గౌరవించకుండా తన ఇష్టం వచ్చినట్టు వ్యాహరిస్తు అవమానం గురి చేయడం మొదలగు అంశాలపై జాతీయ, రాష్ట్ర ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టంచేశారు. ప్రజా సంఘాల నాయకులు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని నిరాదారమైన ఆరోపణలు చేస్తున్న ఉద్యోగ సంఘం నాయకుడు శ్రీనివాస్ పడల్, నీలకంఠంకు మాట్లాడే నైతిక హక్కులేదని, గిరి జన ఉద్యోగ సంఘం ఎన్నికల సందర్భంగా గిరిజన ఉద్యోగులు ద్వారా వసూలు చేసిన రూ.14 లక్షలు సభ్యత్వం డబ్బులు గిరిజన ఉద్యోగ సంఘానికి చెల్లించకుండా అక్రమాలకు పాల్పడిన వ్యక్తిని గిరిజన ఉద్యోగ సంఘంలో పోటీ చేసే అర్హత లేదనీ, గిరిజన ఉద్యోగ సంఘం బహిష్క రించడం చరిత్రలో లేదని, అటువంటి వ్యక్తి ప్రజా సంఘాల వేదిక నాయకులపై విమర్శించే నైతిక హక్కు లేదని రాధాకృష్ణ, ప్రభుదాస్ అన్నారు. ఉద్యోగ సంఘాల ఉపాధ్యాయ సంఘాల పేరుతో ప్రలోభాలకు గురైన గిరిజన ఉపాధ్యాయ ప్రయోజనాలను అధికారుల వద్ద తాకట్టుపెట్టే జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేదిక నాయకులు కూడ రాధా కృష్ణ, ప్రభుదాసులపై ఆరోపణ చేస్తే హాస్యాస్పదంగా ఉందన్నారు. గిరిజన ఉద్యోగులుగా మేధా వులుగా విద్యావంతులుగా సమస్యని పరిష్కారానికి సామ్రస్యమైన వాతావరణ సృష్టించడం మానే సి, అధికారులు కొమ్ముకాయిడాన్ని ప్రజాసంఘాల వేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సమస్యలు పరిష్కారానికి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్ర మంలో ఐక్యవేదిక నాయకులు చిన్నారావ్, బత్తిరి నరేష్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఎ, బికాం, బిఎస్సి విద్యార్థులు 25 తేదీ లోగా ఫీజు చెల్లించాలి

పాడేరు, జనవరి 22,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల సహాయ కేంద్రం-128 ద్వారా అడ్మిషన్లు పొందిన బిఎ, బికాం, బిఎస్సి విద్యార్థులు సెమిస్టేట్ 1,3,5 పరీక్ష పీజు చెల్లించుటకు 25వ తేదీ లోగా చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.వనుము చిట్టిబ్బాయి ఆదివారం పేర్కొన్నారు. విద్యార్థులు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఫీజు అప్లికేషన్ ద్వారా డౌన్లోడ్ చేసి కానీ అప్లికేషన్ నెంబర్ పైన ఫీజు ఆన్లైన్‌లో చెల్లించాలని కో ఆర్డినేటర్ మురళీధరరావు పేర్కొన్నారు. వివరాలకు 9490458695 సెల్‌లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## న్యాక్ గుర్తింపులో భాగస్వామ్యంకండి

పాడేరు, జనవరి22,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డా.బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నింగ్ సపోర్టు సెంటర్-128 కోఆర్డినేటర్ ఎ.మురళీ ధరరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రస్తుతం చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు యూనివర్సిటీ న్యాక్ నేషనల్ అసెస్ మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ వారి నుండి విద్యార్థులకు మెయిల్స్ వస్తాయన్నారు. న్యాక్ నుండి వచ్చే మెయిల్స్‌లో యూనివర్సిటీకి సంబంధించిన ప్రశ్నావళి పొందుపరిచి ఉంటుందన్నారు. వాటిని పరిశీలించి చదివి వచ్చిన లింక్‌లో ఉన్న ప్రశ్నలకు సమాధానాలను పంపి సబ్మిట్ చేయాలన్నారు. న్యాక్ నుండి 3 దశలుగా వచ్చే మెయిల్స్ కాలపరిమితి ముగియక ముందే రిపోర్ట్ చేయాలని కోఆర్డినేటర్ సూచించారు. ప్రతీ రెండు రోజులకు ఒకేసారి మెయిల్స్ చెక్ చేసు కోవాలన్నారు. నెల రోజుల పాటు సందర్శిస్తూ విద్యార్థి సంతృప్తి సర్వేను సబ్మిట్ చేసి యూనివర్సిటీకి వచ్చే న్యాక్ గుర్తింపులో భాగస్వామ్యం కావాలని కోఆర్డినేటర్ తెలిపారు. ఏదైనా సందేహాలు ఉంటే అధ్యాయనం కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు. 9490458695 నెంబర్‌లో సంప్రదించాలని మురళీ ధరరావు సూచించారు.



నక్కపల్లి హైస్కూల్లో చదువుకున్న 1976-77 సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆనాటి గురువులను ఘనంగా సత్కరిస్తున్న మహిళలు (ప్రభాతవార్త నక్కపల్లి)

## మెరుగైన వైద్య సేవలకు ఆశ వర్కర్లకు పరీక్షలు



పాడేరు, జనవరి 22,ప్రభాతవార్త

ఆశా వర్కర్లు ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు మరింత మెరుగైన, నాణ్యవంతంగా కచ్చితత్వముతో అందించాలంటే వారికి చదువు అవసరం ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష పేర్కొన్నారు. ఆదివారం ఆశ వర్కర్లకు నిర్వహించిన పరీక్షల కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి డా.రమేష్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎమ్ హెచ్ఒ మాట్లాడుతూ భారత ప్రభుత్వం, కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాలు మేరకు మన రాష్ట్రంలో ఉండే ఆశా వర్కర్లు అందరూ కనీసం 8 వతరగతి విద్యార్హత కలిగి ఉండాలనే సదుద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటి వారి సహకారంతో 2021వ సం.లో మన రాష్ట్రంలో కనీస విద్యార్హత లేని 57సం.ల లోపు వయస్సు కలిగిన 3004 మంది ఆశా వర్కర్లను గుర్తించి వారికి ఓపెన్ స్కూల్ పోర్టల్‌లో నమోదు చేయించడము జరిగిందన్నారు. 2021వ సం.లో వారికీ అప్పటికి ఉండే విద్యార్హతను బట్టి 3 విభాగాలుగా 3వ తరగతి, 5వ తరగతి, 8 వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాదికి కొనసాగింపుగా, ఈ సంవత్సరం మన జిల్లా నుండి 1570 మంది ఆశా వర్కర్లు పరీక్షలకు హాజరు అయ్యారని ఆయన తెలిపారు. 1570 మంది ఆశా వర్కర్లకు పుస్తకాలను సరఫరా చేసి, వారు పనిచేసే ఊరిలో ఉండే ఉపాధ్యాయులతో 50 రోజుల పాటు (కాంటాక్ట్ లెర్నర్ ప్రోగ్రామ్) చదువు చెప్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 166 మంది ఆశా వర్కర్లు 3వ తరగతి, 1275 మంది ఆశా వర్కర్లు 5వ తరగతి, 129 మంది ఆశా వర్కర్లు 8వ తరగతి పరీక్షలకు హాజరు అయ్యారని వారందరూ ఉత్తీర్ణులై రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముందుగా పాడేరు డివిజన్లో తలారిసింగి సిఎహెచ్, ఎటిడబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్ ఎ,బి, జిటిడబ్ల్యు రెసిడెన్షియల్ స్కూల్ లోచలిపుట్టు, శ్రీకృష్ణపురం, అక్షర పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలలో నిర్వహించిన 8 పాఠశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. అదేవిధంగా రంపచోడవరం డివిజన్‌లో ప్రభుత్వం పాఠశాలలో కూడా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. రాష్ట్రంలో మన జిల్లాలోనే తక్కువ చదువుకున్న ఆశ వర్కర్లు ఉన్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల సందర్శనలో రాష్ట్ర సమన్వయకర్త శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త కుమార్ పాల్గొన్నారు.

## శంకులమ్మ తల్లి తీర్థపు పందిరి రాటలో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు, జనవరి22,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు గుడివాడ గ్రామ శంకులమ్మ తల్లి తీర్థపు పందిరి రాట కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు, శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫిబ్రవరి 1న శంకులమ్మవారి తీర్థం మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నామని ఉత్సవ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోదకొండమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, కె.రామారావు, వెయ్యాకుల సత్యనారాయణ, అల్లాడ నాగేష్, గుడివాడ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, జనవరి22,ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతోందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిలి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణకు పిలుపునిచ్చి నప్పటి నుంచి నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పాడేరు మండలం ఇరడపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని వల్లాయి, బడిమెల, తీగలమెట్ట, కుంచంపల్లి, నౌరోడివలస, చింతగౌంది గ్రామాల్లో శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 349 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునే అవకాశం ఏర్పడిందని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల ద్వారా తెలుసుకున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం, దీర్ఘకాలిక, ఆర్థిక వ్యవహారాలతో కూడినటువంటి వాటిని పరిష్కారానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం, పరిష్కారానికి కృషి చేయడం వంటివి చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం చెప్పినవి, చెప్పనవి కూడా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అవి ప్రజలకు ఏ విధంగా చేరుతున్నాయన్న విషయాల్ని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తెలుసుకోగలుగుతున్నామని ఆమె స్పష్టం చేశారు. గడపగడపకు వెళ్లిన ప్రతిచోటా అపూర్వ స్పందన లభిస్తుందని భాగ్యలక్ష్మి అన్నారు. ప్రజల నుంచి మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు ఎక్కువగా వినిపిస్తుందని ఆమె పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి గిరిజన పక్షపాతి అని, స్వతంత్రం వచ్చి 75 ఏళ్లయిన ఈ నాటికీ గిరిజనులకు మేలు చేసిన నాయకులు కేవలం మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆయన తర్వాత తన తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిఅని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక సర్పంచులు సోమెల లక్ష్మణరావు, గల్లెలి అశ్విజ, స్థానిక ఎంపిటీసీలు ముదిలి సుబ్బమ్మ, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, తమర్బ వెంకటేశ్వర్లు, స్థానిక సర్పం చులు వంతాల రాంబాబు, గొల్లోరి నీలకంఠం, వంతాల బొంజు బాబు, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు, దూసురు సన్యాసిరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, గల్లెలి లింగమూర్తి, ముదిలి సత్యనారాయణ, మినుముల కన్నా పాత్రుడు, తమర్భ బాబుల్ నాయుడు, పసుపుల సత్యనారాయణ, సోమెలి సూర్య కుమార్, ముదిలి త్రినాథ్, పాలాసి రామారావు, గ్రామ సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు బట్టలు నోట్ బుక్స్ పంపిణీ

### టిడిపి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్

పాడేరు, జనవరి22,ప్రభాతవార్త



నవజీవన్ నిరశ్రిత సేవా కేంద్రం 21మంది అనాద పిల్లలకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, సోనాయి, సన్యాసమ్మ టీచర్, సోనాయి, భీమరాజు కలిసి ఆదివారం బట్టలు, బాక్సులు, నోట్ బుక్స్, 25కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అనాధ ఆశ్రమంలో ఎటువంటి సమస్యకైనా మా తరపున చేయాల్సిన సహాయ సహకారాలు మీకు పూర్తిగా చేస్తానన్నారు. అనాది పిల్లలు అంటే దేవుళ్లతో సమానమని అటువంటి పిల్లలకు మనం సహాయం అందించే దాంట్లో మనసు తృప్తిగా ఉంటుందన్నారు. ఇటువంటి పిల్లల కోసం అనేకమంది ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ నిరశ్రిత సేవా కేంద్రం సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో బాంబు డిస్పోసల్ టీమ్‌తో రెండో రోజు కొనసాగుతున్న తనిఖీలు




పాడేరు, జనవరి22,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో విఐపి, అధికారుల తాకిడి ఎక్కువగా ఉండటంతో వారి భద్రత విష యంలో రాజీ పడే ప్రసక్తే లేదని పాడేరు సిఐ బి. సుధాకర్ పేర్కొన్నారు. పాడేరు ఘాట్ రోడ్ మొత్తం బిడి టీమ్‌తో తనిఖీ చేశామన్నారు. పాడేరు నుండి గుత్తులు పుట్టు వరకు, పాడేరు నుండి డి.గొందూరు వరకు ఇద్దరు పాడేరు ఎస్సైలు లక్ష్మణరావు, రంజిత్ ఆధ్వర్యంలో బిడి చెకింగ్ నిర్వహించారు. అనుమానిత ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే అన్ని గవర్నమెంట్ ఆఫీసులు, అతిథి గృహాలు అన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రిపబ్లిక్ డే సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు బలగాలతో పూర్తి భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పాడేరు సిఐ సుధాకర్ తెలిపారు.

## అపార్టుమెంట్లో అగ్నిప్రమాదం

నర్సీపట్నం జనవరి 22 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలోని శారదా నగర్ 3వ లైన్లోని ఎంవిఆర్ ప్లాజా థర్డ్ ఫోర్లో అగ్నిప్రమాదం చోటుచేసుకుం ది. దొడ్డి నాగేశ్వరరావుకు చెందిన ఫ్లాట్లోలో సిగరెట్ తాగుతూ ఇంట్లో పడుకొని నిద్రపోయిన సమయంలో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుం ది. ఈ ప్రమాదంలో హాల్ ఉన్న సోపా సెట్, చైర్లు, ఫర్నీచర్ మొత్తం కాలి పోయాయి. ఈ ప్రమాదంలో సుమారు లక్ష రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించింది. అయితే కాలిన గాయాలతో బయటపడ్డ ఆయన్ను 108 సహాయంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు నర్సీపట్నం టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మంత్రి అమర్నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫరూఖీ



విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, సమాచార సాంకేతిక, ఐటీ, చేనేత పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహం మిందిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ శాఖ ప్రధాన కార్యదర్శి ఐ హెచ్ ఫారూఖి, 53వ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్‌ను ఐ హెచ్ ఫరుఖీ సాలువతో, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రొంగలి

విశాఖపట్నం జనవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం విశాఖపట్నంలోని మింది వారి స్వగృహంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం వర్ధిల్లాలని మరెన్నో సంతోషకరమైన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని మనసార కోరుకున్నారు.



# ఘనంగా రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక

జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం ముడసర్లోవ పార్క్‌లో వెస్ట్ గోదావరి నుండి వచ్చి విశాఖపట్నంలో స్థిరపడినా రెడ్డి కుటుంబసభ్యుల ఆత్మీయ కలయిక వేమన సంక్షేమ సంఘగౌరవ అధ్యక్షులు సత్తి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సుమారు 1500కుపైగా రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్న ఈ ఆత్మీయ కలయికకు ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డుచైర్మన్ కాయల వెంకటరెడ్డి, కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఆంధ్రా యూనివర్సిటీ విసి పివిజిడి ప్రసాద్‌రెడ్డి, గవర్నమెంట్ అడ్వయిజర్ స్కిల్ డెవలప్‌మెంట్ గాది శ్రీధర్‌రెడ్డి, పాల్గొన్నారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన కాయల వెంకటరెడ్డిని, కాయల సూరారెడ్డికి పూలమాలలతో, సన్మానాలతో సత్కరించారు. అతిధులుగా వేమన సంక్షేమ సంఘం అధ్యక్షులు నీలాపు వివేకానందరెడ్డి, ప్రధానకార్యదర్శి సత్తిరామకృష్ణరడ్డి, గోదావరి రెడ్డి అసోసియేషన్ ప్రెసిడెంట్ పివివి సూరిరెడ్డి, హానరబుల్ ప్రెసిడెంట్ సత్తి సుబ్బిరెడ్డి, ప్రధానకార్యదర్శి సత్తి వీరరాఘవరెడ్డి, ఉమ్మడి పశ్చిమ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు వేణుగోపాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.







## తెదేపా హయాంలో అభివృద్ధి శూన్యం

ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్య ‌దర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో 2014-19 మధ్య అమరావతిలో ఒక్క ఇటుక కూడా ఎందుకు లేకపోయారని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కేవలం ఒక్క కుటుంబానికి ఒక్క సామాజిక వర్గానికి ఒక్క జిల్లాకే అన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని మిగతా11లో



## ప్రశాంతంగా పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ రాత పరీక్ష

- 97 కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు : పర్యవేక్షించిన సీపీ శ్రీకాంత్


10లో

## గిరిజన గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎల్లవేళలా అధికారులు సన్నద్ధం కావాలి

రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పిలుపు



విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం గరిసింగి గ్రామ సచివాలయం పరిధిలోని శివారు గ్రామాలు కొత్తూరు, డోర్ర చెరువు, కించుమండల గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం గరిసింగి ఎస్సి కాలనీలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంచేశారు. ఈ నేపథ్యంలో శిధిలావస్థలో ఉన్న కట్టడాలను తొలగించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ, సిసీ రోడ్డు, విద్యుత్, చేతి పంపు



మరమత్తు వంటి సమస్యలు తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉన్న పరిసరాల శుభ్రత, జీవన విధివిధానాలతపై ప్రజలు మరింత చైతన్యవంతులు కావాలని ప్రజలకు సూచనలు చేశారు. గిరిసింగి గ్రామానికి త్రాగు నీటి అవసరాలకు గాను 65 లక్షల రూపాయలతో ఇంటింటికిమిగతా11లో

# వామ్మో... సచివాలయం సిబ్బంది!

పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ భ్రష్టు పట్టిపోతోంది... కొందరు సిబ్బంది చేతివాటం ప్రభుత్వ ప్రతిష్టను మంటకలుపుతోంది... అక్రమాలకు అండదండలందిస్తూ... అనధికార కట్టడాలను కొమ్ముకాస్తూ... ఆక్రమణలను ప్రోత్సహిస్తూ... లబ్ధిదారులకు చుక్కలు చూపిస్తూ... ఇలా ఒకటేమిటి అన్ని విధాలుగా దొరికినంత దోచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి...

- అక్రమణలకు అండదండలు? - అనధికార కట్టడాలకు ప్రోత్సాహం? - అక్రమాలకు తెర లేపుతున్న వైనం

గోపాలపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

గతంలో కొనసాగిన గ్రామ పరిపాలనను దృష్టిలో వుంచుకుని జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ తీవ్ర ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఆయా సచివాలయాల పరిదిలో అంతు లేని అవినీతికి తెరలేపుతోంది. ముఖ్యంగా ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలందించడంలో చేతివాటం ప్రదర్శిస్తూ కొందరు సచివాలయ సిబ్బంది రెండు చేతులా ఆర్జిస్తున్నట్టు విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ ప్రతిష్టను పెంచాల్సిన సచివాలయ సిబ్బందిలో అధిక శాతం అవినీతికి పాల్పడుతూ చెడ్డపేరు తెస్తున్నారన్న వాదనలు వినవస్తున్నాయి.

### ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం:

గతంలో ఎన్నడూ లేనంతగా అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు, వాగులు, గెడ్డలు అన్యాక్రాంతమయిపోతున్నాయి. స్థానిక చోటా నాయకుల ప్రమేయం, సచివాలయ మిగతా11లో



## 5వ వార్డులో పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి





11లో

## లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి షరతులు విధిస్తున్నారు

తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్



విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

యువనేత నారా లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికే సాధ్యంకాని షరతులు, నిభందనలు విధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మండిపడ్డారు. లోకేష్ పాదయాత్రకు ఇంకా అనుమతులు రాని నేపథ్యంలో ఆదివారం నజీర్ విలేకరులకు పంపిన ప్రకటనలో లోకేష్ పాదయాత్ర కోసం డీజీపీ కోరిన వివరాలు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పాదయాత్రలు చేసిన వారికెవరికైనా ఏ ప్రభుత్వాలైనా ఇన్ని నిబంధనలు, షరతులు, విధించాయా అని ఘాటుగా ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత, తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అక్కసుతో లోకేష్ పాదయాత్రను ప్రారంభించకుండా అడ్డంకులు మిగతా11లో

# జిఎస్‌టిపై అవగాహన సదస్సు నిర్వహించడం సంతోషదాయకం




జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేష్ ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ నేతృత్వంలో ఒంగోలు ఆపిల్ హోటల్స్ రిసార్ట్స్‌లో ఆదివారం జిఎస్‌టి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ప్రముఖ ఆడిటర్ చుండూరు సుదీర్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్, డైరెక్టర్ సుధీర్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఒంగోలులో చాంబర్ ఆఫ్ కామర్స్ జిఎస్‌టి అవగాహన సదస్సు నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన జిఎస్‌టి సమస్యల పరిష్కారం కోసం అందరూ రావడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో వన్‌నేషన్ వన్ ట్యాక్స్ విధానంతో 17 పరోక్ష పన్నులు పోయి దేశం అంతా 2017 నుంచి జిఎస్‌టి మనకు అమలులోకి వచ్చిందన్నారు. జిఎస్‌టి వలన దేశానికి ప్రజలకు, వ్యాపారులకు మిగతా 11లో




# అట్టహాసంగా మంత్రి అమర్నాథ్ జన్మదిన వేడుకలు





9లో





# తండ్రినే కడతేర్చబోయింది..!

- ప్రియుడి మోజులో పడి నిద్రిస్తున్న తండ్రిపై కూతురి దాడి
- ఇంట్లో డబ్బు, నగలు కాజేసి ప్రియుడికిచ్చిన వైనం
- ప్రశ్నించినందుకు కత్తితో హత్యాయత్నం


11లో

# చేపలు గిలగిల.. ట్రాఫిక్‌లో ప్రయాణికులు విలవిల

**- తాండవా బ్రిడ్జి పుట్‌పాత్‌పై చేపల అమ్మకాలు - ఇదేం ఘోరమంటున్న బ్రాహ్మణజాతి - తరచూ ట్రాఫిక్‌జామ్.. పట్టించుకోని పోలీసులు**





పాయకరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త

ఇటు అనకాపల్లి అటు తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన తాండవబ్రిడ్జి పుట్‌పాత్‌పై మినీసైజ్ చేపల మార్కెట్ నడుస్తోంది. బ్రిడ్జికి అతిసమీపంలో పాయకరావుపేట ప్రభుత్వం ప్రత్యేకంగా ఒకచేపలమార్కెట్‌ను ఏర్పాటుచేసింది. కొంతమంది వ్యాపారులుఆ మార్కెట్‌లోనికి వెళ్ళకుండా డైరెక్టుగా తాండవా బ్రిడ్జి పుట్‌పాత్ మీద చేపల అమ్మకాలు చేస్తున్నారు. దీనివల్ల ఆచేపలు కొనుగోలు చేసేందుకు అనేకమంది బ్రిడ్జి మీదకు చేరి గుముగూడి చేపలకోసం బేరసారాలు సాగిస్తున్నారు. దీంతో అప్పుడప్పుడు ఖాళీసమయాలలో ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా ఉదయం సాయంత్రం స్కూలు బస్సులు తిరిగే సమయాల్లోనూ హెట్రో డెక్కన్ కంపెనీ బస్సులు ఎక్కేందుకు ఉద్యోగులు వచ్చేసమయాల్లోనూ పండుగ సమయాల్లోనూ సినిమా ధియేటర్ వదిలే సమయాల్లోనూ విపరీతంగా ట్రాఫిక్ ఉంటుంది. అదే సమయాలలో పుట్‌పాత్‌ల మీద చేపల వ్యాపారుల దగ్గర చేపలు కొనేందుకు వచ్చే వారితో మరింత ట్రాపిక్ ఎక్కువగా అవుతుంది. ఈట్రాపిక్‌సమయంలో పుట్‌పాత్‌ల మీద కాలినడకన పాదచారులు వెళ్ళేందుకు చేపల వ్యాపారులు అడ్డంగాఉండటంతో పాదచారులు నరకం చూస్తున్నారు. ముఖ్యంగా బ్రాహ్మణులు చేపలు మాంసాహారానికిదూరంగా ఉంటారు. వీరి కళ్ళెదుటే బ్రిడ్జి మీద ఈ చేపల అమ్మకాలు చూసి ఆకంపు భరించలేక ముక్కుమూసుకుంటూ ఇటు చేపలు అమ్మినవారిని అటు కొంటున్న వారిని ఇదేం ఘోరంఅంటూ శాపనార్థాలు పెడుతున్నారు. చేపల మార్కెట్‌లో చేపలు అమ్మాల్సి ఉండగా పబ్లిక్‌గావేలాదిమంది రోజూతిరిగే తాండవా బ్రిడ్జి మీద ఈ వ్యాపారం జరగడాన్ని వ్యతిరేకిస్తున్నారు.దీనికి తోడు బ్రిడ్జిమీద తోపుడుబండ్ల వ్యాపారులు బ్రిడ్జిమీదే వ్యాపారం చేస్తున్నారు. వీరివల్లకూడా తరచూ ట్రాపిక్‌సమస్య తలెత్తుతుంది. తాండవా బ్రిడ్జి మీద ఇటు చేపలవ్యాపారులుఅటు తోపుడుబండ్లవ్యాపారులతో బ్రిడ్జిలో కొంతభాగం ఆక్రమణకు గురవుతుంది. దీంతోజనంతో ఎప్పుడూ రద్దీగా ఉండే పాయకరావుపేట తుని ఈవ్యాపారుల పుణ్యమా అనిట్రాఫిక్‌లో గంటలతరబడి చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. పాయకరావుపేటతుని పోలీసులు బ్రిడ్జిమీద ఆక్రమణలతో జరుగుతున్న వ్యాపారాలను అరికట్టడంలో విఫలమవుతున్నారు. ఒక్కోసారి పోలీసులు ఈవ్యాపారులను పాయకరావుపేట హద్దుదాటించి తుని పంపిస్తుంటే తుని పోలీసులు తుని హద్దుదాటించి పాయకరావుపేటకు పంపిస్తున్నారు.ండు పట్టణాలకు చెందిన పోలీసులు ఒకేసారి బ్రిడ్జిమీద ఉంటే పుట్‌పాత్‌మీద జరుగుతున్నమినీచేపలమార్కెట్‌కు అడ్డుకట్టవేయవచ్చునని ప్రజలు భావిస్తున్నారు. తరచూ ట్రాపిక్ సమస్యకుకారణమవుతున్న ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. బ్రిడ్జికి పర్లాంగదూరంలో ఉన్న చేపలమార్కెట్‌లోనికి వెళ్ళి చేపలవ్యాపారులు తమవ్యాపారాలు చేసుకుంటేఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదు. అదేవిధంగా బ్రిడ్జి మీద ఉండే తోపుడు బండ్ల వ్యాపారులుకూడా బ్రిడ్జిమీద లేకుండా దగ్గర్లో ఉన్న ఖాళీప్రాంతాలలోకి వెళ్ళి వ్యాపారాలు చేసుకుంటేప్రజలకు ఎలాంటి ట్రాపిక్ సమస్య తలెత్తదు. పోలీసులు ఈదిశగా అడుగులు వేసి ప్రజలను ట్రాపిక్ సమస్య నుండి కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# నేమ్‌బోర్డులేని పాఠశాల

**ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం**





పాయకరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త

నాడు నేడు కార్యక్రమం కింద రాష్ట్రప్రభుత్వం ప్రతిపాఠశాలను అందంగా పూర్తి సౌకర్యాలతో తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. పాఠశాల లోపల ఎంత అందంగా ఉంటుందో బయట ఎంట్రన్సులో స్కూలు ఊరు పేరుతో ఉన్న నేమ్‌బోర్డునుమరిచి పోవడంతోఅందంగా ఏర్పాటుచేస్తున్నారు. చిత్తమందిరి థియేటర్ వెనుకాల పాతహరిజనవాడలో ఉన్న మండలపరిషత్ ప్రాధమికపాఠశాల ఎంట్రన్సులో కనీసం పాఠశాల నేమ్‌బోర్డులేకుండా చేసారు. ఈ పాఠశాలకు ఉన్న పాతనేమ్‌బోర్డు శిథిలమై కిందపడిపోయింది. ఈ బోర్డు కిందపడిపోయి చాలాకాలం అయినప్పటికీ ఆపాఠశాల ఉపాధ్యాయులుగానిసంబంధిత అధికారులుగాని ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఆనేమ్‌బోర్డు గతకొంతకాలంగా అలాగే స్కూలు ఆవరణలో మూలన పడిఉంది. మండలంలో దాదాపు 80శాతం ప్రైవేటుపాఠశాలలు హంగూ ఆర్భాటాలతో నాడు నేడు కార్యక్రమం కింద తీర్చిదిద్దారు. కొత్తరూపుతోఉన్న పాఠశాలలను చూసి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాఠశాలలకు వస్తున్నారు. ఈ పాత హరిజన వాడలో ఉన్న పాఠశాల ఎంట్రన్సులో ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేవు,దీనికి తోడు స్కూలు ఊరుపేరును సంబంధించిన నేమ్‌బోర్డు కూడా లేకపోవడంతో ఈ పాఠశాలలోచదివే విద్యార్థులు న్యూనతాభావానికి గురవుతున్నారు. మిగిలినపాఠశాలలను మాదిరిగానే ఈ పాఠశాల కూడాఅందమైన నేమ్‌బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కాగా ఈ పాఠశాల మొయింటెనెన్సునిమిత్తంఏదైనా పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం 25వేల నుంచి లక్షరూపాయలవరకూ ఆయా పాఠశాలలకు ఇస్తుంది. ఉపాధ్యాయులు తమసొంతసొమ్ము ఈ స్కూల్ బోర్డు ఏర్పాటుచేసేందుకు పెట్టకపోయినా కనీసం ప్రభుత్వం ఇచ్చే మెయింటెనెన్సుసొమ్ములతో నైనా ఈ స్కూల్ నేమ్‌బోర్డు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. ఆడవాళ్ళు బొట్టుపెట్టుకుంటేఎంత అందంగా ఉంటారో అలాగే స్కూలు ఎంట్రన్సులో స్కూలు నేమ్‌బోర్డు స్కూలుకుఅందాన్నిస్తుందని ఆడవాళ్ళు బొట్టులేనట్టు అందమైన స్కూలుకు బోర్డు లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఈ స్కూలు అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ పాఠశాలలో విద్యార్థులుఇదే కోరుకుంటున్నారు. కొత్తనేమ్‌బోర్డు పెట్టకపోతేకనీసం పాతపాఠశాలనేమ్‌బోర్డు అయినా తాత్కాలికంగా తగిలించి స్కూలు నిలబెట్టాలని పలువురు కోరుతున్నారు. ఉన్నతాధికారులు ఆస్తిపాఠశాలలు మాదిరిగా ఈ పాఠశాలపై దృష్టిపెట్టాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులుకోరుతున్నారు.

# పాతజ్ఞాపకాలు నెమరువేసుకున్న 1984-85 బ్యాచ్

**పదో తరగతి పూర్వపు విద్యార్థులు**

పాయకరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త



పాయకరావుపేట ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో 10వ తరగతి చదివిన 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో కలిసి పాతజ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. వీరితో పాటు వీరికి విద్యాబోధనచేసిన ఉపాధ్యాయులు కెజిఆర్‌శర్మ, పసుమ యాజులు, ప్రభాకరరావు, జెడిసుందరం, కొమ్మునసత్యనారాయణ, సుబ్రహ్మణ్యం తదితర ఉపాధ్యాయులకుపూలమాలలు శాలువాలతో సత్కరించి మరోసారి గురుపుజ ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ఆనాడువిద్య నేర్పిన తమను గుర్తుంచుకుని సన్మానించడంపట్లఆనందంవ్యక్తంచేశారు. మా చేతులమీదుగా విద్యను అభ్యసించిన విద్యార్థులంతా వ్యాపార,ఉద్యోగ, రాజకీయరంగాలలో ఉన్నత స్థానాలలో ఉండటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నతస్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గురువు నేర్పిన విద్య సంస్కారం వల్ల తాము ఉన్నివిధాలా మంచిస్థాయిలో ఉన్నామని పూర్వవిద్యార్థులు మామిడి వెంకటేశ్వరరావు, ధనిశెట్టి బుజ్జి, చిక్కాల శ్రీనివాస్ తదితరులు అన్నారు. ఈ కార్యక్రమంలో గురునాధ్, జీవరత్నం, విజయలక్ష్మి, ధనలక్ష్మి, విజయ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి గుండాలమ్మ తీర్థం

వరవాద,జనవరి22, ప్రభాతవార్త



రెడ్డి వారి కుటుంబ ఆరాధ్య దైవం గుండాలమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ అన్నారు. ఆదివారం స్థానిక సంతబయలు వద్ద ఉన్న గుండాలమ్మ గుండం వద్ద రెడ్డి వారి ఆధ్వర్యంలో తీర్థ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా గుండం వద్ద రెడ్డి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం గుండం వద్ద చిడతల భజనలు, కోలాటాలు, తీన్‌మార్ ,సాముగరిడీలు, బిటెక్ల భజనలు వంటి పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. రాత్రి వరకు తీర్థం ఘనంగా సాగింది. గుండంను దర్శించుకున్న వారిలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్, వైసిపి సీనియర్ నాయకులు పైల శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మళ్ళ సూర్యనారాయణ,పెద్ద చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, రెడ్డి వారి కుటుంబ సభ్యులు రెడ్డి నాయుడు, ఏర్నాయుడు,వెంకినాయుడు,నాగేశ్వరరావు,శ్రీను పాల్గొన్నారు.

# పుట్టిన నుంచి గిరిజన చిన్నారులకు వెంటాడుతున్న వ్యాధులు

**: కంటికి రెప్పలా కాపాడుకొంటున్న మాతృమూర్తులు**

**(రెండేళ్ళ చిన్నారి గుండెకు రంధ్రం : మూడేళ్ళు వయస్సు ఉన్నా ఎదుగుదల లేని వైనం, కంటిచూపు లోపం)**

రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త






గిరిజన చిన్నారులను పుట్టిక నుండి లోపాలతో జన్మించినా బిడ్డను కంటికి రెప్పలా కాపాడుకొంటున్న గిరిజన మాతృమూర్తుల కుటుంబాలల్లో గల చిన్నారులను వ్యాధులను పరిష్కరించలేని పరిస్దితి ఏర్పడింది. అమ్మ ప్రేమ, ఆప్యాయతతో చిన్నారులు కాలం వెళ్ళదీస్తున్నారు. ఒక్కో కుటుంబంలో ఒక్కో దీనగాథ. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీలో మంగంపాడు గ్రామానికి చెందిన మంపా మధు, గాయిత్రి అనే గిరిజన దంపతులకు మొదటికాన్పుగా జన్మించిన నిత్యశ్రీ (2సం.) గుండెకు రంధ్రం ఉందని వైద్యులు తెలిపారు. ముద్దుగా ఉంటే ఆచిన్నారిని చూసి ప్రతీఒక్కరు హృదయం చలించక మానదు. బుడిబుడి అడుగులు వేసే చిన్నారి గుండెకు పెద్ద కష్టం ఏర్పడింది. ఇదే పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామానికి చెందిన ఆవూరి పెద్దబ్బాయి, లక్ష్మి దంపతుల రెండో సంతానమైన ఆవూరి సాత్విక్ (11)సం. పుట్టిన నుండి ఎడమకన్ను లేదు. కోనా సత్యనారాయణ, సాయిలక్ష్మి దంపతుల కుమారుడు లీలావర్ధన్ (2సం.) ఎడమ కన్ను పుట్టిక నుండి లేదు. ఇదే గ్రామంలో నివసిస్తున్న కొడబాల శ్రీనివాస్‌రెడ్డి, శిరీష దంపతుల మొదటికాన్పుగా జన్మించిన నాగప్రవల్లిక (3సం.) పుట్టిన నుండి ఎదుగుదల లేదు. ఇప్పటికీ నడవలేని స్దితిలో తల్లి పాలతో జీవిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రికి అంటే తల్లి భయపడే పరిస్థితిలో ఉన్నారు. తిరగని ఆసుపత్రి లేదు. చివరికి విసుగు చెంది ఏఆసుపత్రి వద్దని తల్లి కన్నీటి పర్యంతమవుతోంది. చిన్నారుల వ్యాధుల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సహకారం అందించాలని మారేడుబాక సర్పంచ్ తొంటా ఆదిరాజు కోరుతున్నారు. ఇప్పటికే ఈసమస్యలను రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమంలో చూశారని అన్నారు.

# నాలుగు నెలల గిరిజన శిశువు మృతి



రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన నాలుగు నెలల గిరిజన శిశువు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ ఈనెల 21 తేదీన మద్యాహ్నం మరణించడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కోసూరివారివీధి గ్రామానికి చెందిన కాకూరి దారాలమ్మ నాలుగో కాన్పుగా జెడ్డంగి పిహెచ్‌సిలో ప్రసవానికి తీసుకుని వచ్చారు. అక్కడ వారం రోజులు తరువాత ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. గత ఏడాది సెప్టెంబరు నెల తొమ్మిదో తేదీన మగశిశువుని ఏలేశ్వరం సిహెచ్‌సిలో 3.5 కిలోలు బరువుతో మగశిశువు జన్మనివ్వడం జరిగింది. డిసెంబరు నెల 12 తేదీన దారాలమ్మ అడ్డతీగల మండలం సోమన్నపాలెం పంచాయతీ రేగడివీధికి అమ్మగారింటికి బిడ్డతో వెళ్ళింది. జనవరి 10వ తేదీన బాబుకు అస్వస్థతకు గురికావడంతో అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళ్ళి తిరిగి రేగడివీధి చేరుకుని 11 తేదీన అడ్డతీగల ఆసుపత్రిలో చేరారు. అక్కడ నుండి రంపచోడవరం రిఫర్ చేసారు. 18 తేదీన రంపచోడవరం నుంచి తిరిగి రేగడివీధికి తల్లి దారాలమ్మ శిశువు చేరుకున్నారు. మరలా శిశువు అరోగ్యపరిస్థితి బాగో లేకపోవడంతో 20వ తేదీన అడ్డతీగల ఆసుపత్రికి తీసుకుని వచ్చి అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 21 తేదీ మద్యాహ్నం 12 గంటలకు శిశువు చనిపోవడం జరిగిందని తెలిసింది.

# ప్రమాదంలో గాయపడిన భవన నిర్మాణ కార్మికునికి సహాయం

రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గ్రామానికి చెంది ప్రమాదంలో గాయపడి వైద్యసేవలు పొంది ఇంటికి వచ్చిన భవన నిర్మాణ కార్మికునికి శ్రీవిఘ్నేశ్వర తాపీమేస్త్రీల సంఘ నేతలు అచ్చారావు, శ్రీను, రామకృష్ణలు ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శ్రీను, సిగిరెడ్ల వీరబాబు, దేవర రమణ, దేవాడ సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

# తొమ్మిది ఆదర్శ గిరిజన గ్రామాలుగా ఎంపిక : ఎంపిడిఓ

**కోసు బాపన్నదొర**



రాజవొమ్మంగి, జనవరి 22, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల తొమ్మిది గిరిజన గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ఎంపిక జరిగిందని రాజవొమ్మంగి ఎంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. కరుదేవపాలెం, దోనెలపాలెం, సింగంపల్లి, కింద్ర, ఉర్లాకులపాడు, వాతంగి, వంచంగి, చికిలింత, లాగరాయి గ్రామాలు ఎంపికయిన వాటిలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఆ గ్రామాల్లో ఉన్న సౌకర్యాలు, ఇంకా ఏమి అవసరమో గుర్తించడానికి ఐటిడిఏ పిఓ వారి సూచనలుతో ప్రత్యేక కమిటీ మౌళిక సౌకర్యాలను గుర్తిస్తున్నట్లు యంపిడిఓ అన్నారు.

# ఎన్ఎడి ఫ్లైఓవర్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమం

గోపాలపట్నం, జనవరి 22, ప్రభాతవార్త



స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు వద్ద ఆదివారం గోపాలపట్నం జెడి ఫౌండేషన్ గ్రూప్ సభ్యులు పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యంగా అండర్ రోటరీ బ్రిడ్జి ప్రాంతంలో సుందరీకరణకు గొడ్డలి పెట్టులా వివిద సంఘాలు, సంస్థలు అంటించిన స్టిక్కర్లను తొలగించారు. ప్రత్యేక సాధనాలతో ఓపికగా గోడపత్రికలను తడుపుతూ తొలగించిన వైనాన్ని చూసిన స్థానికులు, ప్రయాణీకులు హర్షం వెలిబుచ్చారు. అలాగే పరిసర ప్రాంతంలో పేరుకుపోయిన వ్యర్థాలను కూడా తొలగించారు.

# 'అంతు'లేని కోల్డ్‌వార్.. అంతర్మథనంలో క్యాడర్

**టిడిపిలో గిడ్డి ఈశ్వరి వర్సెస్ సీనియర్లు-స్పందించని అధిష్టానం?**

కొయ్యూరు, జనవరి 22, ప్రభాతవార్త




పాడేరు టిడిపిలో గతకొ(న్నా)న్నేళ్లుగా నేతలమధ్య సాగుతున్న కోల్డ్‌వార్‌తో పార్టీక్యాడర్ అంతర్మథనానికి గురవుతున్నారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తమను ఏమాత్రం పట్టించుకోకుండా తనకునచ్చి నట్టుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ తద్వారా తమను అగౌరవపర్చుతున్నారంటూ పార్టీలో సీనియర్‌నేతలు వాపోతున్నట్టు తెలుస్తోంది. తాను పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి హోదాలో పార్టీ అధిష్టానం అప్పగించిన ప్రతిపనిని చక్కబెట్టుకుపోతున్నానని, పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తున్నానంటూ మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి చెబుతున్నారు. పార్టీ కార్యక్రమాల గూర్చి ముందుగా తెలియజేసినా సీనియర్లు స్పందించడంలేదంటూ ఆమె చెబుతున్నారు. ఇటీవల పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమనిర్వహణలో ఈ విభేదాలు మరోసారి బయటపడ్డాయి. మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఒకవర్గంగానూ, సీనియర్‌నేతలు బొర్రా నాగరాజు, ఎంవివిప్రసాద్, వరహాలరాజు తదితరులు ఒకవర్గంగానూ వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం పార్టీక్యాడర్‌కు ఏమాత్రం రుచించలేదు. అందరూ కలిసి పార్టీ బలోపేతానికి కృషిచేస్తే ఎన్నికల్లో ఎవరికి టికెట్‌వచ్చినా పార్టీ గెలిచే అవకాశముంటుందని, కాని ఈ వర్గవిభేదాలతో పార్టీకి తీరని అన్యాయం జరుగుతుందని, ఇలాగే కొనసాగితే పొత్తులో టికెట్ జనసేనకు కేటాయించబడుతుందని పార్టీక్యాడర్ ఆందోళన చెందుతున్నారు. ఇంతజరుగుతున్నా పార్టీ అధిష్టానం మాత్రం ఈ వర్గవిభేదాలపై స్పందించకపోవడం విచారకరమని క్యాడర్ విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇరువర్గాలను ఒకేతాటిపైకి తేవాల్సిన బాధ్యత పార్టీఅధిష్టానంపై ఉందని, కాని ఆ దిశగా చర్యలు లేకపోవడం విచారకరమని నిరుత్సాహపడుతున్నారు. గ్రామాల్లో వర్గాల వారీగా నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడానికి, మరొకవర్గంతో ఇబ్బంది ఉంటుందని ఆందోళనగా ఉంటుందని, దీనితో మొత్తానికి పార్టీ కార్యక్రమాలకే తాము దూరంగా ఉండాల్సివస్తోందని క్యాడర్ వాపోతున్నారు. మరి పాడేరుటిడిపిలో వర్గవిభేదాలకు ఏ రూపంలో చెక్‌పడుతుందో వచ్చేచూడాల్సిందే.

# చట్టాల జోలికి రాకండి.. సహనాన్ని పరీక్షించకండి

**1/70 చట్టం కొనసాగించాల్సిందే - గిరిజన సంఘం రాస్తారోకో**

కొయ్యూరు, జనవరి 22, ప్రభాతవార్త




గిరిజన చట్టాల జోలికి రావద్దంటూ, వచ్చి తమ సహనాన్ని పరీక్షించవద్దంటూ పలువురు గిరిజన సంఘనేతలు హెచ్చరించారు. షెడ్యూలు ఏరియాలో గిరిజనులకు కంచుకవచంలా ఉన్న 1/70 చట్టాన్ని రద్దుచేయాలంటూ తెలంగాణా నుంచి ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం, దానిని కోర్టు విచారణకు స్వీకరించడంపై గిరిజనసంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తూ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెంలో రాస్తారోకో నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లుగడుస్తున్నా ఇంకా గిరిజనులు సామాజిక, ఆర్థికఅభివృద్ధికి నోచుకోక అనాగరికంగానే గడుపుతున్నారని, ఇటువంటి గిరిజనులకు కంచుకవచంలా ఉన్న 1/70 చట్టాన్ని రద్దుచేస్తే గిరిజనేతరుల పెత్తనం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తంచేసారు. ఇప్పటికే జిఒనెం3 రద్దుచేయడం వంటి గిరిజనులకు వ్యతిరేకచర్యలు సాగుతున్నాయని, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గిరిజనుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిఎస్టీసెల్‌నేత ఎంవివిప్రసాద్, గిరిజన సంఘంనేతలు ఎస్.సూరిబాబు, సిపిఎంనేత వై.అప్పలనాయుడు, ఆదివాసీజెఎసినేత గూడెంలక్ష్మణ్, కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి'పై ప్రారంభమైన సామాజిక తనిఖీలు

**రెండు సంవత్సరాల్లోని రూ.54 కోట్లు పనులపై ఆడిట్**

కొయ్యూరు, జనవరి 22, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 2020-21, 2021-22 సంవత్సరాలకు సంభంధించి మండలంలో జరిగిన సుమారు రూ.54 కోట్ల ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ తనిఖీల నిమిత్తం ఇప్పటికే ఎపిఓ రాజు, మండలంలోని ఫీల్డు అసిస్టెంట్ల నుండి పనుల, పేమెంట్ల, ఉపాధి కూలీల తదితర వివరాలతో కూడిన రికార్డులును స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. ఎస్ఆర్‌పి సిహెచ్.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎనిమిది మంది డిఆర్‌పిలు ఈ తనిఖీల్లో పాల్గొంటున్నారు. ఒక్కో డిఆర్‌పి నాలుగైదు పంచాయితీల్లో తనిఖీలు నిర్వహించనున్నారు. దీనితో ఆదివారం కొన్ని పంచాయితీల్లో ఇంకా తనిఖీలు ప్రారంభం కాలేదు. ఇదిలా ఉండగా ఈ తనిఖీలతో గ్రామాల్లో కొంతమేర సందడి వాతావరణం నెలకొంది.

# రాజేంద్రపాలెం ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



**250 మంది రోగులకు వైద్యపరీక్షలు, మందుల పంపిణీ**

కొయ్యూరు, జనవరి 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలోని శ్రీ సత్యగౌరి కేబుల్‌నెట్‌వర్క్సు కేంద్రంగా నర్సీపట్నంనకు చెందిన శ్రీలలిత మల్టీస్పెషాలిటి హాస్పిటల్‌వారు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. సుమారు 250 మంది రోగులు ఈ వైద్యశిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్యపరీక్షలు చేసుకున్నారు. వారికి నిర్వాహకులు ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ స్పెషలిస్టు డా.హనుతేజ్, చర్మవ్యాధుల స్పెషలిస్టు శృతిచెలికాని రోగులకు వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమానికి శ్రీసత్యగౌరి కేబుల్‌నెట్‌వర్క్సు యజమాని టేకుమూడి కృష్ణ, టేకుమూడిలోవరాజు సహాయ సహకారాలు అందించారు.

# చెక్కు చెదరని స్నేహానికి 42ఏళ్ళు

మాకవరపాలెం జనవరి 22,ప్రభాతవార్త



మాకవరపాలెం జెడ్పి హైస్కూల్లో 1980-81 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఆత్మీయ కలయిక ఆదివారం రాచపల్లి సమీపంలో ఉన్న కామేశ్వరి అమ్మవారి అలయ అవరణలో జరిగింది. అప్పటి ఎస్‌పిఎల్ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్యాచ్‌లో 30మంది హాజరైయ్యారు. ముందుగా ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. చిన్ననాటి స్నేహం అనే వాట్సాప్ గ్రూపు ద్వారా ఒకికొక్కరు వివిద రంగాల్లో నిష్టాతులైన వారిని సత్కరించారు. వీరిలో సాప్టువేర్ ఇంజనీర్సు,సివేలెన్సు డిజిటల్స్ సంస్థ హెడ్ అఫ్ అపరేషన్సు పోన్నగంటి శ్రీనివాస్,రియల్టర్ డెవలపర్ బిల్డర్ కె జగన్నాదం,స్టీల్ ప్లాంట్ డిప్యూటీ కలెక్టర్ జెవిఎస్ఎస్ రామెహనరావు,కోటవురట్ల ఎంఇఒ పెన్నాడ అప్పారావు,కెజిహెచ్ నర్సింగ్ ట్యూటర్ వై ఇందిరా కోడూరు,గంగవరం,బైయ్యవరం సూపర్ సర్పంచులు బీవీ రమణ,ఎస్‌వి రమణ,ఎల్‌బివి రామారావులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి వివిద ప్రాంతాల్లో ఉంటున్న 30మంది హాజరైయ్యారు.

# అప్పన్నను దర్శించుకున్న గుడివాడ అమర్‌నాథ్

సింహాచలం, ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానం సింహాచలం ఆదివారం భారీ పరిశ్రమలుశాఖమాత్యులు గుడివాడ అమర్‌నాథ్ జన్మదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు.వీరికి ఆలయ అధికారలు సాదరస్వాగతం పలికి ముందుగా కప్పస్థంబం ఆలింగనము తదుపరి స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనము చేయించి స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు గూడపర్తి శ్రీనివాసాచార్యులు అందజేశారు.

# సామాన్యుడు బతకగలడా... ఈ ప్రభుత్వంలో మీరు నిర్ణయించండి


**: రాష్ట్ర టీడీపీ నేత అనిత**

## వేంపాడులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త



ఈ అబద్దాల ప్రభుత్వంలో అమాయకులైన పేద ప్రజలు నష్టపోవాల్సిందే తప్ప ఇంకోక మార్గం లేదని, వడ్డీలు మీద వడ్డీలతో ధరల మీద ధరలతో సామాన్యుడు బ్రతకకుండా చేసే ఈ ముఖ్యమంత్రిని కొనసాగించాలా... సాగనంపాలో మీరే నిర్ణేతులని రాష్ట్ర టీడపీరాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే పేట ఇన్‌చార్జి వంగలపూడి అనిత ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామానికి ఆదివారం రాత్రి వచ్చిన ఆమెకు మండల పార్టీ అధ్యక్షులు, కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఎంపీటీసీ కుంచే మధు, పల్లా రాంబాబు, కళ్లేపల్లి వరహాలరాజు (బుజ్జి), వెంకటపతిరాజు, అయినంపూడి రవిరాజు, శ్రీనురాజు, కళ్లేపల్లి రాజు, దత్తుడు అప్పలరాజు, కొల్లి వెంకన్న, దారబాల అప్పారావు, పల్లా నాగరాజు, అయినంపూడి చింతామణి, అల్లు పెదబ్బాయి, పాపారావు, అయినంపూడి సూరి బాబు, దేనుకొండ సూర్యనారాయణ రాజు, మైనేరురాజు, మిల్లు సూరి బాబురాజు, జగన్నాధం రాజులతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు కోలాటాలు, హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ సన్న బియ్యం అన్నారు. చెప్పిన మంత్రి అబద్దం, వడ్డీలేని రుణాలు అబద్దం, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు అన్నారు. అది అబద్దమే ఇలా ప్రజలను మోసం చేయడమే తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మరో పనిలేదన్నారు. ఎక్కడకక్కడ గుంతలు పడ్డ రోడ్లు ఇలా అసలైన పరిపాలన మానేసి ఉచిత పథకాల పేరు



చెప్పి ప్రజలకు భారాలను మోపుతూ నిత్యావసర సరకులు ధరలు పెంచుతూ పోవడం ఇది అభివృద్ధియని ఎద్దేవా చేశారు. ఈ చేతితో ఇచ్చి ఆ చేతితో వడ్డీతో కలిపి జమ చేసుకోవడమే తప్ప మరొకటి కాదని ఇది జగనన్న పరిపాలనన్నారు. ఇప్పటికే ఈ రాష్ట్రం ఏ స్థితికి పోయిందో అందరికి తెలుసు మరో సారి మనం మోసపోవద్దని, 2024లో ఈ రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తధ్యమన్నారు. దేశంలో ఎవ్వరూ చేయని విధంగా 400 రోజులు పాదయాత్రకు పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేస్ సిద్ధమైతే వైసీపీలో వణుకు, ముఖ్యమంత్రి ఆపే ప్రయత్నం ఇది మీ తరం కాదని అన్నారు. లోకేష్ పాదయాత్ర ప్రారంభమైతే జగన్ ఇంటి యాత్ర తప్పదని అనిత ఎద్దేవా చేశారు. రేషన్ సరుకులు కూడా సక్రమంగా పంపిణీ చేయని పరిస్థితి గతంలో చంద్రబాబు రేషన్ డిపోల్లో నెలంతా సరుకులు ఇచ్చేటట్టు ఉండేది. ఇదంతా మార్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. వేంపాడు ఒక మంచి గ్రామం అటువంటి గ్రామంలో వేంపాడులో టీడపీకి కంచుకోట అని నిరూపించిన వారందరిని అభినందించారు. మీ ఆడపడుచుగా ఆదరించినందుకు మీ రుణం తీర్చుకుంటానని అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి నాగరాజు, పార్టీ మండల జిల్లా నాయకులు గింజాల లక్ష్మణరావు, కొంద్రకాసులు, వైయిబోయిన రమణి, గుర్రం రామకృష్ణ అమలకంటి అబద్దం, గింజాల శ్రీను, జానకి శ్రీను, ఆకేటి శాంతి, తిరుమల రాజు రమాదేవి, బాబ్జీ, ఏడిద సత్యనారాయణ, గరికిన సింహాద్రి, గూడుపు సింహాద్రి, తిరుమల రాజు, అప్పల రాజు, కొప్పిశెట్టి జగదీష్, దేనుకొండ సూర్యనారాయణరాజు, రేబాక రమేష్, దార్ల కృష్ణ, అల్లు చంటి, వెలగా శ్రీను తదితరులు పాల్గొన్నారు



# అట్టహాసంగా మంత్రి అమర్నాథ్ జన్మదిన వేడుకలు

## తరలివచ్చిన నాయకులు, అధికారులు, కార్యకర్తలు - జనసంద్రమైన మింది గ్రామం








**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జన్మదిన వేడుకలు మింది గ్రామంలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ నేపథ్యంలో అమర్నాథ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి ఉమ్మడి విశాఖ జిల్లాల నలుమూలల నుంచి కార్యకర్తలు, పార్టీ నాయకులు, అధికారులు, భారీఎత్తున తరలివచ్చారు. దీంతో ముందు గ్రామం అంతా జనసంద్రంగా మారిపోయింది. అమర్నాథ్‌కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు ఒక దశలో గంటలకు పైగా సమయం పట్టిందంటే జనతాకిడి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కిక్కిరిసిన జనాన్ని అదుపు చేయడానికి పోలీసు సిబ్బంది వల్లకాలేదు. సింహాచలం శ్రీవరాహ లక్ష్మీ నరసింహస్వామిని, ఈస్ట్‌పాయింట్ కాలనీలోని షిరిడీ సాయినాథుని దర్శించుకుని తన నివాసానికి చేరుకున్న అమర్నాథ్‌కు తొలుత అనకాపల్లి నూకాంబిక ఆలయం నుంచి వచ్చిన పురోహితులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈవో చంద్రశేఖర్ మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. వీరితోపాటు దేవదాయ శాఖ ఏసీ మహాలక్ష్మీ నగేష్ కూడా మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ బర్కత్ ఆలీ తరపున వచ్చిన ముస్లిం పెద్దలు మంత్రి అమర్నాథ్ పేరిట ప్రార్థనలు జరిపారు. ఓం శాంతి సోదరీమణులు మంత్రి అమర్నాథ్‌కు శుభా కాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, వైఎస్సార్సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్, అరకు ఎమ్మెల్యే చెట్టి ఫల్గుణుడు, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్, వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు, తిప్పల గురుమూర్తిరెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, నగర మేయర్ వెంకటహరికుమారి, డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్, కార్పొరేటర్ బర్కత్ ఆలీ, బీసీ కమిషన్ నెంబర్ పక్కి దివాకర్, రవిరెడ్డి, ఎంఎస్‌ఎంఈ డైరెక్టర్ నదియా, టిఎన్‌టియుసి నాయకుడు మంత్రి రాజశేఖర్, చొక్కాకుల వెంకటరావు, మాజీ మంత్రి బాలరాజు, కోలా గురువులు, పేర్ల విజయచందర్, ద్రోణంరాజు శ్రీవాత్సవ, ఎకహోమా టైర్ల కంపెనీ అధికారులు సిబ్బంది, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, ఏపీఐఐసి అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయితీ శాఖ సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, విశాఖ నగరపాలక సంస్థకు చెందిన పలువురు కార్పొరేటర్లు, వివిధ మండలాల నుంచి వచ్చిన సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, పోలీస్ అధికారులు, వివిధ కార్పరేషన్‌లు, చైర్మన్లు, ఏపీఐడిసి చైర్‌పర్సన్ పుణ్యశీల, వివిధ సచివాలయాల సిబ్బంది, పలువురు క్రీడాకారులు, ఉత్తరాంధ్ర జేఏసీ చైర్మన్ లజపతిరాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన పేడాడ



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర పరిశ్రమల మౌలిక సదుపాయాలు, ఐటీ చేనేత పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా విశాఖపట్నం మింది వారి స్వగృహంలో వైసీపీ నాయకురాలు పేడాడ రమణికుమారి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైడి శ్రీనివాసరావు, పైడి ప్రతాప్, పప్పల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 99వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ

### 275 మందికిపైగా కంటి పరీక్షలు నిర్వహణ



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

బ్రాండిక్స్ ఇండియా అపెరల్స్ ఇటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి 300 మంది హాజరు కాగా 275 మందికి కంటిచూపు పరీక్షించారు. ఇందులో భాగంగా 15మంది చిన్నారులకు కూడా వచ్చి కంటి పరీక్షలు చేయించారు. సాధరణ చికిత్సలతో పాటుగా 202కి ఉచిత అద్దాలను అందించి మిగతా 44 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 19మందికి కేటరాక్ట్ సర్జరీ చికిత్స చేయించుకోవల్సిందిగా వైద్యులు సూచించారు.



మిగిలినవారికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా ఆపెరల సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరైస్వామి పాల్గొని మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా బ్రాండక్స్ ఉచిత కంటి వైద్యశిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ ఇతర సిబ్బంది ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## 29న కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక

### ముఖ్యఅతిథిగా పాల్గొనున్న పేడాడ రమణికుమారి



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

కళింగ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలియిక (వనభోజన) కార్యక్రమానికి కళింగ కుటుంబ సభ్యులను వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి ఆహ్వానించారు. ఈనెల 29వ తేదీ ఆదివారం మాధవధారలో గల మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేడాడ రమణికుమారి తెలిపారు. ఈ సందర్భంగా కళింగ బృందంతో కలిసి తేనేటి నగర్, కళింగనగర్‌లో పర్యటించారు.

## మంత్రి అమర్నాథ్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన షిర్డీసాయి కమిటీ సభ్యులు



**అగనంపూడి, జనవరి 22, ప్రభాతవార్త**

గుడివాడ అమర్నాథ్‌ని అగనంపూడి శ్రీ సాయి కమిటీ అధ్యక్షులు కొయ్య వెంకటరమణారెడ్డి ధర్మాల వ్యాసశర్మ కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో షిరిడీసాయి మందిరంకు మొదటినుంచి సహాయంగా ఉన్న మంత్రి ఇకపై కూడా అదే విధంగా ఉండాలని మందిరలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరై బాబా కృపకు పాత్రులవ్వారని కోరారు. అమర్నాథ్ మాట్లాడుతూ తన సహాయం ఎప్పుడు ఉంటుందని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



**జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త**

ఎలయన్స్‌క్లబ్ నార్త్‌ఈస్ట్ కమిటీ వారి ఆధ్వర్యంలో సరస్వతి పార్కు ప్రాంగణంలో ఉచిత మధుమేహ వైద్యశిబిరం నిర్వహించారు. మెడికవర్ మార్కెటింగ్ యాక్టివిటీ మేనేజర్ డి.కల్పన పర్యవేక్షణలో వారి వైద్య సిబ్బంది పాల్గొని మధుమేహ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎలయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కడిమిశెట్టి గాంధీ మాట్లాడుతూ ఈ భూమిపై నివసిస్తున్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్యంపై శ్రద్ధవహించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న విషయాన్ని మర్చిపోకూడదన్నారు. కార్యక్రమంలో ఎలయన్స్ నార్త్ ఈస్ట్ అధ్యక్షులు జె.లక్ష్మణరావు, కార్యదర్శి ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, కోశాధికారి ఎన్.ఈశ్వర్‌ప్రసాద్ గుప్తా, జోన్ చైర్మ్ జె.అనూరాధ, ఎలయన్స్ ప్రతినిధులు సిహెచ్. కృష్ణమూర్తి, సిహెచ్ విశ్వనాథ్, ఎస్. సోమరాజు, కె.మధు బాబు, జి.కృష్ణ సరస్వతి పార్క్ వాకర్స్ కమిటి అధ్యక్షులు వి.సింహాచలం, కార్యదర్శి పి.రామా రావు, అధిక సంఖ్యలో ఉదయం నడక నడిచే వారు పరిసర ప్రాంత వాసులు పాల్గొన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎంవిపి కాలనీ-2 బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 8928493774

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది. 14-02-2023 మంగళవారం మ. 3.00 గం॥లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎంవిపి కాలనీ-2 బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 104616530000055 | నాగులకొండ నరసింగరావు, తండ్రి: ఎస్ సత్యనారాయణ, 22-1-65, చెంగలరావుపేట, విశాఖపట్నం | 38.40 గ్రాములు |

షరతులు: (1) వేలంలో పాల్గొనువారు 14.02.2023 తేదీన మధ్యాహ్నం 1.00 గంటలోపు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "ఎమ్‌విపి కాలనీ బ్రాంచ్" పేరున యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డి.డి. తీయవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 23-01-2023 సం/- బ్రాంచ్ మేనేజర్


## డయల్ యువర్ మేయర్, స్పందన కార్యక్రమం నేడు



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈనెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు డయల్ యువర్ మేయర్ కార్యక్రమం టోల్ ఫ్రీ నెంబర్ 1800-4250-0009 ద్వారా, 11 గంటల నుంచి ఒంటి గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్, కమిషనర్ ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన ర్యాలీ



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

దేశంలో రెండో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంక్ ఆయిన బ్యాంక్ ఆఫ్ బరోడా విశాఖపట్నం రీజియన్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్లులో స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసీ కమీషనర్ రాజాబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖను పర్యావరణ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే బ్యాంక్ రీజనల్ మేనేజర్ వైవి ఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌లో భాగంగా బ్యాంక్ ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఆర్ కె బీచ్ పరిసరాలలో శుభ్రత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ర్యాలీ సందర్భంగా నార సంచులు, కాటన్ సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఎం రవీంద్ర, చీఫ్ మేనేజర్లు, బ్రాంచి మేనేజర్లు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్ష ప్రక్రియ పర్యవేక్షణ

### జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి



**అనకాపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

పరీక్షా కేంద్రాల్లోకి వెళ్తున్న అభ్యర్థుల హాల్ టికెట్లు గుర్తింపు కార్డులను ఎస్పీ, స్వయంగా పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించారు. ప్రతీ అభ్యర్థిని అక్కఏ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఫ్రిస్కింగ్ చేసి అనుమతించారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థుల సీటింగ్, ఇతర సౌకర్యాల సమీక్షతో పాటు ఏపిఎస్‌ఎల్‌ఆర్‌బి నియమనిబంధనల ప్రకారం పరీక్షలు ఎలా నిర్వహించాలో ఇన్విజిలేటర్లకుపోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. కాపీయింగ్ తదితర అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగేలా పక్కాగా చర్యలు చేపట్టారు.

## మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకల్లో రక్తదాన శిబిరం



**కశింకోట, జనవరి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలోని తేగాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ నీటిపల్లి దివాకర్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు, ఉపాధ్యక్షులు నమ్మి మీనా, పెంటకోట జ్యోతి ప్రారంభించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు విశాఖపట్నం వైద్యులు కలిసి యువకుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సంధర్భంగా ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు మాట్లాడుతూ రక్తదానం వేరొకరికి ప్రాణదానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని, వైసీపీ మండల మహిళా అధ్యక్షురాలు నీటిపల్లి లక్ష్మి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో కశింకోట విద్యార్థి ప్రతిభ



**కశింకోట, జనవరి 22, ప్రభాతవార్త**

ఈనెల 20 నుంచి 22వ తేదీ వరకు శ్రీకాకుళం టి.పిఎంహెచ్ పాఠశాలలో జరిగిన 66వ గేమ్స్ ఫెడరేషన్ 2022-23 అంతర్ జిల్లాల పోటీలలో జరిగిన అండర్ 17 బాలుర 100 మీటర్ల హార్డిల్స్ విభాగంలో కశింకోట డిపిఎన్ జిల్లాపరిషత్ విద్యార్థి వై.జాషవాడేనియల్ కాంస్య పతకం సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీధర్‌రెడ్డి తెలిపారు. వీరిని పాఠశాల పిడి.వి.ప్రభాకర్, విద్యా కమిటీ చైర్మన్ బి.దీప, ఉపాధ్యాయులు ఆచంట రవి, బి.ఆనంద్, పిఎం.అప్పారావు, ఏ.నాగేశ్వరరావు, రామారావు, సుధారాణి అభినందనలు తెలిపారు.

## మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

భారీ పరిశ్రమల పెట్టుబడులు, వాణిజ్య, మౌలిక సదుపాయాల సమాచార సాంకేతిక చేనేత శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా మింది గ్రామంలోని నివాసంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ శాలువాతోను పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివరామకృష్ణ, గొలగాని శ్రీనివాస్, కండిపిల్లి శ్రీధర్, విశాఖపట్నం పార్లమెంట్ జాయింట్ సెక్రటరీ, ఉత్తరాంధ్ర జిల్లాలో ఈతశెట్టి బలిజ, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామ నివాసి బీజేపీ ఉపాధ్యక్షులు వాడపల్లి వెంకటరావును పరామర్శించిన దిలీప్‌వర్మ, రూపాకుల



**విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త**

రెడ్డిపల్లి గ్రామ నివాసి పద్మనాభం మండలం భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు వాడపల్లి వెంకటరావు అనారోగ్య సమస్యలతో విశాఖపట్నం కేజీహెచ్ నందు న్యూరోసర్జరీ విభాగం ఈఎండి ఐసియు నందు వైద్యుల పరివేక్షణలో నాణ్యమైన వైద్య చికిత్స పొందుతున్న ఆయనను భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దిలీప్‌వర్మ, బీజేపీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్‌లు పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పద్మనాభం మండలం బిజెపీ ప్రధాన కార్యదర్శి మహంతి అప్పలరమణ మండలం బిజెపీ యువమోర్చ అధ్యక్షులు హంస మహేష్, ఆసుపత్రి సూపరిండెంట్‌లు, వైద్యులకు నాణ్యమైన వైద్యం అందించవలసిందిగా కోరారు.

## ఉద్యోగులకు నరకం చూపిస్తున్న జగన్‌రెడ్డి

### జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్



**అనకాపల్లి, జనవరి 22, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర గవర్నర్‌కు నివేదించడం దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్లో తొలిసారి అని జగన్‌రెడ్డి ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని తెలుగుదేశపార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ముఖ్యమంత్రి పని తీరుపై విరుచుకుపడ్డారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తామని డిఎలు సకాలంలో చెల్లిస్తామని మెరుగైన పిఆర్సి ఇచ్చి ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటుందని మాయమాటలు, కల్లబొల్లి కబుర్లు చెప్పి, నంగనాచి మాటలు చెప్పి అన్ని వర్గాలను నిలువున ముంచి వేశారని జరిగిన అన్యాయాల్ని ప్రశ్నిస్తే తట్టుకోలేక ఉద్యోగ వర్గాలని విభజించి రెండుగా చీల్చివారి జీవితాలతో ఆటలాడుకుంటూన్నారని ఇది జగన్‌కి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు తగదని అన్నారు. ఉద్యోగులకు పెన్షనర్లకు ఏనాడైనా ఒకటవ తేదీన జీతాలు చెల్లించవలసిన ఆర్థిక ప్రయోజనాలు విషయంలో ప్రభుత్వం ఉల్లంఘాలకు అనేక వేల మంది పదవి విరమణ చేసినప్పటికీ వారు దాచుకున్న రావలసిన ప్రావిడెంట్ ఫండ్ సరెండర్ లీవ్ జిఐఎస్ మొదలగు ఉద్యోగుల సొమ్మును 22వేల కోట్లను దారి మళ్లించడం జగన్ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటే జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు. అనేకమంది ఉద్యోగులు వారు దాచుకున్న పిఎఫ్‌ని వారి కుమార్తెలకు పెండ్లి ఖర్చుల నిమిత్తం అడ్వాన్సు పెట్టుకున్న అభ్యర్థులను నెలలు గడుస్తున్నా వివాహ సమయం దగ్గర పడుతున్న వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారు. తప్ప నేటికి చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా జగన్‌రెడ్డి తాత్కాలిక భృతి కంటే ఫిట్మెంట్ పిఆర్సి ఇచ్చారని తాత్కాలిక భృతి 27శాతం ఇస్తే పిఆర్సిలో నాలుగు శాతం తగ్గించి ఇచ్చిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. నాలుగు డిఏలు ఇవ్వలేనని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఏడు డిఏలు బకాయలు పెట్టారని చెల్లించని డిఏ లు మీద కూడా ఇన్కమ్ టాక్స్ కట్ చేసిన ఘనత ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఆదేవిధంగా సరెండర్ లీవులు మెడికల్ రీయంబర్స్మెంట్ ఎన్ క్యాష్ కావడం లేదని పోలీసులకు ఇచ్చిన ప్రధాన హామీ వీక్లీ ఆఫ్ అమలు కావడం లేదని అనేక సమస్యలతో సతమతం అవుతున్న ఉద్యోగ వర్గాలను మాట్లాడితే బెదరించడం విభజించడం వారు హక్కులను కాలరాయడం గతంలో ఎన్నడు లేని నిభందనలను పెట్టి వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. ఒక నియంత పాలనగా చూస్తున్నామని మండపడ్డారు. గవర్నర్ సిఎస్‌ను పిలిచి ఉద్యోగుల జీతాలు విషయం మాట్లాడడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా వారి సమస్యలను పరిష్కారం మార్గంగా గవర్నర్ చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఆర్థిక శాఖలో పెండింగ్ ఉన్న ఉద్యోగుల బిల్లులకు మోక్షం కలిగించే విధంగా గవర్నర్ తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, పార్లమెంట్ అధికార ప్రతినిధి కడీమిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

## తెలుగుభాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి
### -ఆదర్స్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయుడు గిడుగు వెంకట రామ్మూర్తి అని ఆదర్స్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతిని పురష్కరించుకొని ఆదర్స్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన గంటా నూకరాజు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడుగా గిడుగు వెంకట రామ్మూర్తి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. తెలుగును ప్రజలు వాడుక భాషలోకి తీసుకొని వచ్చి భాషలో ఉన్న అందాన్ని, విలును తెలియజెప్పిన మహనీయుడు రామ్మూర్తి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు వెంకట రామ్మూర్తి అని గంటా నూకరాజు అన్నారు. కృష్ణారావు మాస్టర్ మాట్లాడుతూ గిడుగు వెంకట రామ్మూర్తి బహుభాషా కోవిదుడని, శాస్త్రవేత్త, చరిత్ర కారుడు, సంఘ సాంస్కర్త అని అన్నారు. ఇంతటి మహానుభావుడు మనం పుట్టి పెరిగిన ఈ పుణ్యభూమిలో జన్మించడం మన అదృష్టమని అన్నారు. రామ్మూర్తి జీవిత చరిత్ర మీద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలిచిన విద్యార్థులకు గంటా నూకరాజు చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేయడం అయింది. నెహ్రూ పాఠశాల గణితశాస్త్రం ఉపాధ్యాయులు నాగభూషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాప్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలో రన్నర్‌గా నిలిచిన భీమిలి కేజిబివి



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
విజయవాడ ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో శాప్ ఆధ్వర్యంలో అండర్- 21 శాప్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, బాలికల విభాగంలో భీమిలి కేజిబివి పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.ప్రియాంకకు ద్వితీయ స్థానం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా పీఈటి లక్ష్మి, విద్యార్థిని ప్రియాంకను ప్రిన్సిపాల్ అభినందించారు. రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం చైర్మన్ రంబా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోసెఫ్, ఉమ్మడి కృష్ణా జిల్లా సంఘం కార్యదర్శి కిషోర్ బాబులు ముఖ్య అతిధిగా పాల్గొని విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారని ఆమె తెలియజేశారు.

## వైజాగ్ అల్ట్రా రన్స్‌లో భీమిలి కేజిబివి విద్యార్థినులు



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
ఫ్లూయింట్ గ్రిడ్ వైజాగ్ అల్ట్రా రన్నింగ్ వారు నిర్వహించిన 75 కిలోమీటర్ల రన్నింగ్ కార్యక్రమంలో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాల నుండి 100 మంది విద్యార్థినులు పాల్గొన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. ఉమెన్స్ హై పెర్ఫార్మెన్స్ రన్స్ పేరుతో ఫ్లూయింట్ గ్రిడ్ అల్ట్రా వైజాగ్ పేరుతో 75 కిలోమీటర్లు డిస్టెన్స్‌తో రన్నింగ్ ఏర్పాటు చేశారు. సమగ్ర సర్వ శిక్షా అభియాన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు సూచనలతో ఈ కార్యక్రమంలో భీమిలి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం నుండి రన్నింగ్‌లో పాల్గొనుటకు 50 మంది, వాలంటీర్లుగా 50 మంది సేవలందించారని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలియజేశారు. ప్రతీరోజు వాకింగ్, రన్నింగ్ చేయడం వలన మహిళల సామర్థ్యాలను పెంపొందించుకోవచ్చు అనే ఉద్దేశ్యంతో మహిళలో అవగాహన కల్పించుటకు ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆమే తెలియజేశారు. ఇంతటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వైజాగ్ అల్ట్రా వారికి, అన్ని విధాలుగా మాకు సహకారం అందించిన ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావుకి ధన్యవాదాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పీఈటి లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవి కాలం పొడగింపు





మాడుగుల జనవరి 22 ప్రభాతవార్త
రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి పదవీకాలం మరో రెండు సంవత్సరాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2020 డిసెంబర్ 22న ఆమె తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్ల పదవి కాలం అనంతరం మరల మరో రెండు సంవత్సరాలు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే కార్పొరేషన్‌కు కావలసిన నిధులు మంజూరు చేయాలని ఆమె ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని కోరుతున్నారు. తన పదవీకాలం పొడిగింపు పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు తదితరులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు.

## అమర్నాథ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ధర్మశ్రీ



మాడుగుల, జనవరి 22 ప్రభాతవార్త
రాష్ట్ర పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, ఐటీ, చేనేత పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా మింది వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి అనకాపల్లి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జనవరి 26 నుండి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం



విశాఖపట్నం, జనవరి 22 ప్రభాతవార్త
మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధిస్తున్నట్లు జీవిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు పేర్కొన్నారు. ఆయన జీవిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, నగరంలోని ఫ్లెక్సీ బ్యానర్ల ప్రింటింగ్ వ్యాపారస్తులు, వారి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలనుసారంగా కమిషనర్ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ బ్యానర్లు నగరంలో నిషేధిస్తున్నామని ఈ నెల జనవరి 26వ తేదీ నుండి బ్యానర్ల ప్రింటింగ్ దుకాణాదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసుకోవాలని నగరంలో జి-20 సదస్సు మార్చి నెలలో జరుగుతున్న దృష్ట్యా దేశవిదేశాల నుండి సుమారు 200 మంది ప్రతినిధులు వస్తారని అందుకు నగరాన్ని సుందరంగా ఉంచాల్సిన బాధ్యత మనదేనని, ప్లాస్టిక్ బ్యానర్లు తయారీదారులు సహకరించాలని, ప్రత్యామ్నాయ మార్గమైన క్లాత్ బ్యానర్లను ఉపయోగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.ఒ.హెచ్ డాక్టర్ ఎస్ కిషోర్, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ శంకరరావు, ఫ్లెక్సీ బ్యానర్ల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జి-20 సదస్సు ఏర్పాట్లపై నగర మేయర్ సమీక్ష



విశాఖపట్నం, జనవరి22 ప్రభాతవార్త
మార్చి నెలలో జరిగే జి-20 సదస్సు ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి జివిఎంసి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో కమిషనర్ పి రాజా బాబు, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్, వైఎస్ఆర్ సిపి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, జివిఎంసి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ మార్చి 28, 29 తేదీలలో ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే జి-20 సదస్సు ఏర్పాట్లలో ఎటు వంటి లోటుపాట్లు ఉండకూడదని ముఖ్యంగా ఏ శాఖ చేయవలసిన పనులు ఆ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించి పనులు పూర్తి చేయాలన్నారు. సుమారు 40 దేశ, విదేశాల నుండి 200 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతారని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రోటోకాల్ ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని వారు ఏఏ ప్రాంతాలలో అతిథ్యం ఉంటారో ఆయా ప్రాంతాలను జోనల్ అధికారులు పరిశీలించి ఆయా ప్రాంతాలలో పారిశుద్ధ్యం, విద్యుత్తు, రోడ్లు, నగర సుందరీకరణ లాంటి పనులతో పాటు పోలీసులు సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, వారి భద్రత లాంటి పనులు అందరూ ఒకే కుటుంబం లాగా కలసిమెలసి పనిచేయాలని ఆదేశించారు. కమిషనర్ మాట్లాడుతూ జి-20 సదస్సుకు జివిఎంసి తరఫున అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించామని ఒక ప్లాన్ ప్రకారం ప్రతి అధికారి కొన్ని బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని ఆయా పనులను ఆయా అధికారులు బాధ్యతతో చేయాలని అతిథులు ప్రయాణించే మార్గం అంతా పరిశుభ్రతతో పాటు సెంట్రల్ లైటింగ్, విద్యుత్తు లాంటి పనులు పూర్తి చేయాలని, నగరంలో ఉన్న పర్యాటక ప్రాంతాలతో పాటు పార్కులను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. వ్యర్థాలు పడే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో నిఘా ఉంచి వ్యర్థాలు వేయకుండా చూడాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ బ్యానర్లు ఏర్పాటు చేయకుండా క్లాత్ బ్యానర్ వాడే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్లు వై శ్రీనివాసరావు, ఎవిఎస్ వర్మ, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్, డి సి(రెవెన్యూ) ఫణిరాం, కార్యదర్శి నల్లనయ్య, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యుసిడి) పాపు నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫ్ ఆర్కిటెక్ట్ వాసుదేవ రెడ్డి, జెడి (అమృత్) విజయ భారతి, జోనల్ కమిషనర్లు, పర్యవేక్షక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు
### చోడవరంలో 116 మంది ఆబ్సెంట్ - లేట్ అభ్యర్థులకు సహకరించిన పోలీస్



చోడవరం జనవరి 22 ప్రభాతవార్త
రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించారు. దానిలో భాగంగా చోడవరంలో ఐదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 1810 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఆదివారం నాటి ప్రిలిమినరీ పరీక్షకు 1699 మంది అభ్యర్థులు హాజరు కాగా, 116 మంది అభ్యర్థులు పరీక్షలు హాజరు కాలేదు. సకాలంలో ఇంచుమించుగా అభ్యర్థులందరూ పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. అయితే కొందరు అభ్యర్థులు ఆలస్యం అవ్వడంతో వారికి స్థానిక పోలీస్ సిబ్బంది సహకరించి వారి వాహనాలపై అభ్యర్థులను పరీక్ష కేంద్రాలకు తరలించారు. మరో ఐదు అభ్యర్థులు ఆధార్ జిరాక్స్ తెచ్చుకోలేకపోవడంతో స్థానిక పోలీసు వారు ఆ అభ్యర్థులను లైన్‌లో పెట్టి వారికి కావలసిన జిరాక్స్‌లను అందజేసి సకాలంలో పరీక్షకు హాజరైయేటట్టు సహకరించారు. ఈ విషయంలో పోలీసులు అందించిన సహకారాన్ని అభ్యర్థులు ప్రశంసించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ పరీక్ష నిర్వహించారు. అంది పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. స్థానిక సీఐ బి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ గస్తీ ఏర్పాటు చేశారు. మొత్తం ఐదు కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహించారు. అభ్యర్థుల కావాల్సిన అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించారు.

## రేషన్ కార్డులో ఆధార్ నంబరు తప్పుగా నమోదు కావడమే పెన్షన్‌కు అనర్హురాలు : ఎంపీడీవో సీతయ్య



చింతపల్లి జనవరి 22 ప్రభాతవార్త
వైఎస్సార్ చేయూత పథకానికి పలుమార్లు తాను దరఖాస్తు చేసుకున్నప్పటికీ తనకు మంజూరు కాలేదని పాడేరు ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమానికి పాంగి భీమల ఫిర్యాదు చేయగా, భీమలకు న్యాయం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు ఎంపీడీవో లాలం సీతయ్య లంబసింగి పంచాయితీ లబ్బంగి గ్రామానికి చెందిన భీమలను పంచాయితీ కార్యదర్శి, విఆర్ఓ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ప్రజా ప్రతినిధులు, గ్రామ వాలంటీర్ సమక్షంలో విచారణ చేపట్టారు. రేషన్ కార్డులో భీమల ఆధార్ నెంబర్ తప్పుగా నమోదు కావడంతో వైఎస్ఆర్ చేయూత పథకానికి అనర్హురాలన్నారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డు నెంబర్ తప్పుగా ఉండటాన్ని సరిచేసి వైయస్సార్ చేయూత పథకానికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసి అర్హురాలుగా చేస్తామని భరోసా ఇచ్చారు. స్పందనలో ఫిర్యాదులను పరిశీలించి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ వివరాలను పంపిస్తామన్నారు. మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ ఎస్టీఆర్ రామారావు, పంచాయితీ కార్యదర్శి, విఆర్ఓ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, గ్రామ వాలంటీర్, సచివాలయం సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మై హోమ్ ఇండస్ట్రీస్‌కి గ్రీన్ టెక్ అంతర్జాతీయ పురస్కారం



యలమంచిలి, జనవరి 22 ప్రభాతవార్త
యలమంచిలి మండలం, ములకలాపల్లి గ్రామం నందు మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ)కి ఫ్యాక్టరీ నందు హెల్త్, ఎన్విరాన్‌మెంట్, సేఫ్టీ విభాగంలో అత్యున్నత ప్రమాణాలు పాటించినందుకు 2023సం.కు గాను గ్రీన్ టెక్ అంతర్జాతీయ పురస్కారం లభించిందని ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) వి.హెచ్.చౌదరి తెలిపారు. ఈ నెల 19న గ్రీన్ టెక్ ఫౌండేషన్, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో గోవా నందు జరిగిన కార్యక్రమం నందు ఈ అవార్డు డాక్టర్ భరత్ పాథక్, నేషనల్ కన్వీనర్ గంగ విచార్ మంచ్ నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగ చేతులు మీదుగా పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వి.హెచ్.చౌదరి, సేఫ్టీ డిపార్ట్‌మెంట్ హెడ్ సతీష్ రెడ్డి తీసుకోవడం జరిగిందని అన్నారు. పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ వి.హెచ్.చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి సిమెంట్ విభాగంలో హెల్త్, ఇన్విరాన్మెంట్, సేఫ్టీ విభాగంలో మై హోం పరిశ్రమ, వైజాగ్ గ్రైండింగ్ యూనిట్‌కి అంతర్జాతీయ అవార్డ్ రావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు. పరిశ్రమ నందు అత్యున్నత ప్రమాణాలు పాటించడం వలన, ఉద్యోగులు, కార్మికుల సమిష్టి కృషి ఫలితంగా ఈ అవార్డ్ వచ్చినదని తెలిపారు. ముందు ముందు కూడా ఇంకా మెరుగైన పనితీరుతో మరిన్ని విజయాలు సాధిస్తామని తెలిపారు.

## ఘనంగా సూర్యనమస్కారాలు



మాధవధార, జనవరి 22 ప్రభాతవార్త
మాఘ మాసం భానువారం ఆర్ట్ ఇఫ్ లవింగ్ ఆర్గనైజేషన్ వారు ఆధ్వర్యంలో 108 సూర్యనమస్కారాలు జరిగాయి. బాలభాను విద్యాలయం నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటి శాఖామంత్రి అమర్‌నాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



మాధవధార, జనవరి 22 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ఐటి, చేనేత వస్త్రాలు, వాణిజ్య, పరిశ్రమల శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ జన్మదినం అతని స్వగృహంలో ఘనంగా జరిగింది. అతని పుట్టినరోజు సందర్భంగా యన్నార్ ఈడీకాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్సార్సీపీ కన్వీనర్ కె.కె.రాజు, కార్పొరేటర్ రెయ్యి వెంకట రమణ, విశాఖ వైఎస్సార్సీపీ నాయకురాలు వై.వరలక్ష్మి పలువురు ఇతర నాయకులు, ప్రముఖులు అమర్నాథ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



మాధవధార, జనవరి 22 ప్రభాతవార్త
జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రధాన జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, సత్యం జంక్షన్ వద్ద రెండు బృందాలుగా ఏర్పడి రహదారి భద్రతకు సంబంధించిన స్టే కార్డులతో వాహన చోదకులకు ప్రతీ ఒక్కరూ రహదారి భద్రతను పాటించాలని, హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని, అలాగే నాలుగు చక్రాల వాహనం నడిపినప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అని అవగాహన కల్పించారు. అలాగే హెల్మెట్ ధరించి వాహనం నడిపిన వారిని, సీట్ బెల్ట్ ధరించి నాలుగు చక్రాల వాహనం నడిపిన వారిని అభినందిస్తూ, వారితో పాటు ఉన్న ఇతరులు కూడా స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు పువ్వులు, చాక్లెట్లను వారికి బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు బుచ్చిరాజు ప్రవీణ్ కుమార్, సుధీర్, రోఖీ మునిషా, ఎంఎస్‌వి ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్‌కు శుభాకాంక్షలు తెలిపిన వీసం



నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం అమర్నాథ్ పుట్టిన రోజు సందర్భంగా విశాఖలోని తన ఇంటి వద్ద కలిసిన రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్ ఉప్మాక మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, ఉప్మాక ఎంపిటిసి కొల్లాటి బుజ్జి, నక్కపల్లి వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను, ఉప సర్పంచ్ వీసం రాజు తదితరులు ఉన్నారు.

## ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 58వ ఉచిత హెూమియో మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపులో 101 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా హెూమియో మందులు ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి.జగన్నాధరావు, టి.జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్. మూర్తి, కె.చంద్రశేఖర్, కే.వి. భానోజిరావు, కే. శ్రీని వాసరావు, ఫౌండేషన్ సభ్యులు, వి.లక్ష్మణ రావు, వి.శ్రీనివాసరావు, వి రాంబాబు, ఎం శంకర్, ఎస్. అశోక్, జి.రాము, ఏ.రాజు పాల్గొన్నారు.

## పిల్లలకు పుస్తకాలు పంపిణీ



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ఎస్.ఒ.ఎస్. చిల్డ్రన్స్ హెూమ్ నందు రాష్ట్ర మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తనయుడు ముత్తంశెట్టి శివనందీష్ పుట్టినరోజు సందర్భంగా భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనగా ఎస్.ఒ.ఎస్. చిల్డ్రన్స్ హెూమ్ పిల్లలచే మహేష్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు, స్టేషనరీ, స్వీట్స్ పంచిపెట్టారు.

## ఆనాటి స్నేహం ఆనందగీతం..
### పాఠశాలలో సందడి చేసిన పండుటాకుల పూర్వ విద్యార్థులు -నక్కపల్లి ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం -విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు ఘనంగా సత్కారం







నక్కపల్లి జనవరి 22 ప్రభాతవార్త
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 1976-77లో చదువుకున్న ఆనాటి పూర్వ విద్యార్థులు (పండు టాకులు) సందడి చేశారు. వివిధ రంగాల్లో స్థిరపడి దేశవిదేశాల్లో ఉంటున్న వారంతా 45సం.ల విరామం అనంతరం ఆదివారం ఒకచోట కలసుకోవడం ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరికొకరు 40 సం.ల అనంతరం ఒక వేదికపై కలవడం మనవలను ఎత్తుకునే వయసులో గుర్తుపట్టని పరిస్థితుల మధ్య ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారి మధ్య జరిగిన సంభాషణ వెలకట్టలేనిది. ఆ సమయంలో కలిసి చదువుకున్న కొంతమంది కనిపించక పోవడం వారితోపాటు ఉపాధ్యాయులు కూడా కనిపించలేకపోవడంతో వారి కోసం తెలుసుకొని కన్నీరు పర్యంతో అయ్యారు. చదువుకున్న రోజులలో విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో పాటు, తమ స్నేహితులను కొంతమందిని కోల్పోవడంతో ముందుగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రతీఒక్కరి జీవితంలో గుర్తుండే ఆ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను, చేదు అను భవాలను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. చిన్నతనంలో చేసిన అల్లరి, ఆడిన ఆటలు, గురువులు బోధించే తీరు అన్నీ ఒకసారి నెమరువేసుకుంటూ ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆ సందర్భంలో ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమకు విద్యనేర్పిన విశ్రాంత ఉపాధ్యాయులు ఎ.రంగశాయి మాష్టారుతోపాటు కార్యాలయ సిబ్బంది కె.ప్రకాశరావులను ఘనంగా సత్కరించారు. ఆ పూర్వ విద్యార్థులను ఉద్దేశించి 46 సంవత్సరాల తర్వాత కలిసిన వేళ వారితో ఆనాటి బోధన జ్ఞాపకాలు పాఠశాల వాతావరణం క్రమశిక్షణ తీరు పట్ల విశ్రాంత ఉపాధ్యాయులు రంగ సాయి మాట్లాడుతూ కన్నీరు పర్వతం అయ్యారు. నక్కపల్లికి మంచి గుర్తింపు ఉందని, ఎప్పుడు నక్కపల్లి హైస్కూలు ఏదో కార్యక్రమానికి నిలయం అయ్యేదని, సుమారు 13సం.లు పనిచేశానని, ఈనాటికీ మర్చిపోలేనిదన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని నిర్ణయం తీసుకున్నామని కార్యక్రమ నిర్వాహకులు డి.వి.రామారావు, ఎన్.గోపాలాచార్యులు, పోలసానపల్లి నూకయ్యశెట్టి అన్నారు. పూర్వవిద్యార్థులు, డి.వి.రామారావు (విశ్రాంత రెవెన్యూ అధికారి) ఎన్.గోపాలాచార్యులు (విశ్రాంత పోస్ట్ మాష్టారు) పి.నూకయ్యశెట్టి (వ్యాపారవేత్త), రావు గోపాలకృష్ణ, మంచాల రమణ, అల్లు సత్యనారాయణ, శ్రీధరాల నాగేశ్వర రావు, పచ్చిపులుసు హనుమంతరావు, నరిశే వెంకటాద్రి, అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

## వైవిని కలిసిన వైకాపా నేత వీసం

నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర రీజియన్ కోఆర్డినేటర్ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా విశాఖలో కలిశారు. కలిసిన సందర్భంలో విశాఖ దక్షిణ నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలు మాట్లాడు తూ పాయకరావుపేట నియోజవర్గానికి సంబంధించిన పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రానున్న కాలంలో పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు.

## మంత్రి అమర్నాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గణేష్



నర్సీపట్నం జనవరి 22ప్రభాతవార్త
రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్‌కు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆదివారం అమర్నాథ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, మాకవర పాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మాకవర పాలెం మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పెట్ల భద్రాచలం, గోవిందరావు తదితరులు ఉన్నారు.

## నిరాధార కుటుంబానికి అండగా జనసేన

ఎస్.రాయవరం, జనవరి 22 ప్రభాతవార్త



కుటుంబాన్ని పోషించే యజమాని లేవలేని స్థితిలో వున్న నిరాధార కుటుంబానికి జనసేన నేనున్నానంటూ అండగా జనసేన నిలిచింది. ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు సేనాపతి బాబూరావు మాష్టారు నేతృత్వంలో జనసైనికులు పెదగుమ్ములూరు గ్రామానికి చెందిన పోలవరపు లోవరాజు కుటుంబానికి అండగా నిలిచారు. లోవరాజు గీతకార్మికుడు కాగా, గడచిన కొన్నిరోజులుగా కాళ్ళు చచ్చిబడిపోయాయి. దీంతో కుటుంబాన్ని పోషించే దారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసు కున్న జనసైనికులు ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచేదిశగా తమ వంతు పదివేల రూపాయల నగదు, నెలకు సరిపడా కిరాణాను అందించారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన జనసైని కులకు కుటుంబసభ్యులు తమ కృతజ్ఞతలు తెలిపారు. జనసైనికులు బాబూరావు మాష్టారుతో పాటు ప్రసాదుల గణేష్, మత్తి కార్తీక్, సమ్మెంగి శ్రీనువాస్, పెరుమాళ్ళ వెంకటేష్ పాల్గొన్నారు.

## వాలంటీర్ వ్యవస్థపై విషం జల్లుతున్న చంద్రబాబు, రామోజీరావు



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త
మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవిఏంసి 1వ వార్డ్ తగరపు వలస కూడలి వద్ద నిర్వహించిన పత్రిక సమా వేశంలో భాగంగా జీవీఎంసీ 1వ వార్డ్ కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రామునాయుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కల్లలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను నేరుగా గడప వద్దకే వాలం టీర్స్ వ్యవస్థ ద్వారా అందిస్తున్న ప్రభుత్వం, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ఇటువంటి వ్యవస్థని చూసి భవిష్యత్తులో జన్మభూమి కమిటీలకు ప్రాధా న్యత వుండదని భావించి చంద్రబాబు, రామోజీరావు తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు తనానికి నిదర్శనం అని తెలిపారు. కరోనా విపత్కరమైన పరిస్థితిలో చంద్రబాబు, రామోజీరావు ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకుంటే, వాలంటీర్స్ మాత్రం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వాక్సిన్ వేయించారని కొనియాడారు. జీవీఎంసీ 1వ వార్డ్ అధ్యక్షులు జగ్గుపిళ్ళ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి 1వ తారీకున పెన్షన్ అందజేస్తున్న ఘనత వాలంటీర్స్‌కు దక్కుతుందని తెలిపారు. సీనియర్ నాయకులు జీ.వి.రమణ మాట్లాడుతూ ఇంటింటా రేషన్ అందుస్తున్న ఘనత వాలంటీర్స్ దక్కుతుందని తెలిపారు. సీనియర్ నాయకులు పందిరి విజయకుమార్ మాట్లాడుతూ చంద్రబాబు, ఎల్లో మీడియా ఇటువంటి గొప్ప వ్యవస్థపై విషం కక్కడం, దౌర్భాగ్యం అని తెలిపారు. భవిష్యత్తులో చంద్రబాబు అండ్ కో త్వరలో రాష్ట్ర ప్రజలే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపాడ రమణ రెడ్డి, నాయకులు జీరు శ్రీనివాసరెడ్డి, నీలాపు రామిరెడ్డి, చింతగుంట శివ, గిడుతురి మురళి, గిడుతురి పూర్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ రాత పరీక్ష

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)
పోలీస్ కానిస్టేబుల్స్ అభ్యర్థుల ప్రిలిమినరీ రాత పరీక్ష 97 కేంద్రాలలో ప్రశాంతంగా జరిగింది. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదివారం పరీక్షా కేంద్రాలను పరిశీలించి, అక్కడ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించి, పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పరీక్ష ముగిసే వరకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్ వంటి ఎటువంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా పోలీసులు పరీక్షలను నిర్వహించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాలలోకి అనుమతించారు. నగర కమిషనర్ శ్రీకాంత్ ఆదేశాలతో అన్ని సబ్ డివిజన్‌లోని ప్రతి పరీక్షా కేంద్రం వద్దా డి.సి.పి-1(ఎల్ అండ్‌ఓ) సునీల్ సుమిత్ గరుడ్, డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, డి.సి.పి-2 (ఎల్ అండ్ ఓ) కే.ఆనంద రెడ్డి, ఎ.డి.సి.పి(అడ్మిన్) ఎం.ఆర్.కే రాజు పర్యవేక్షక అధికారులుగా, నోడల్ ఆఫీసర్‌గా ఉండి నిరంతరం పరీక్షా కేంద్రాల వద్ద పరిసర ప్రాంతాలలో పర్యవేక్షణ చేపట్టారు.

# తెదేపా హయాంలో అభివృద్ధి శూన్యం

7వపేజీ తరువాయి

అన్నారు. చంద్రబాబు హయాంలో సంతకాలు చేసిన ఎంవోయూలు (మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్) వల్ల జరిగిందేంటో రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. పార్లమెంట్ నూతన భవనం అత్యంత ఆకర్షణీయంగా ఉందని 135 కోట్ల భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యంపై పెట్టుకున్న నమ్మకానికి ప్రతీకగా దర్శనమిస్తోందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారతదేశ సంస్కృతి, ఆధునికతల సమే ్మళనం ప్రతిభింబిస్తోందని అన్నారు. విశాఖ నగరానికి చెందిన 11ఏళ్ల చెస్ క్రీడాకారిణి మీనాక్షికి క్రీడల విభాగంలో కేంద్ర ప్రభుత్వ బాల పురష్కర్-2023 అవార్డు లభించడం రాష్ట్రానికే గర్వకారణమని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ చెస్ చిచ్చరపిడుగు అండర్-12 కేటగిరీలో బాలికల విభాగంలో ప్రపంచంలోనే ప్రధమ స్ధానంలో ఉందని ఇది దేశానికే గర్వకారణమని అన్నారు. అండమాన్ ని కోబార్ ప్రాంతంలో నామకరణం చేయని 21 ద్వీపాలకు పరమవీర చక్ర అవార్డులు అందుకున్న భారతమాత ముద్దుబిడ్డలు, సైనిక అమరవీరులు పేర్లు పెట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించడం గర్వించదగ్గ విషయమని విజయసాయిరెడ్డి అన్నారు. దేశం కోసం వారు చేసిన త్యాగాలు చూపించిన సాహసం ఎప్పటికీ మరవలేమని అన్నారు. ఈ అమరవీరుల త్యాగాలు వీరోచిత కథలు తెలుసుకొని రానున్న తరాలవారు ఎంతగానో స్ఫూర్తి పొందుతారని ఆయన అన్నారు.

# వామ్మో.. సచివాలయం సిబ్బంది!

7వపేజ తరువాయి

సిబ్బంది సహకారంతో కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా రహదారులకు ఇరుపక్కల వుండే ఖాళీ స్ధలాలల్లో రాత్రికి రాత్రే షాపులు వెలిసిపోతుండడం వెనుక సచివాలయ సిబ్బంది చేతివాటమే కారణమని తెలుస్తుంది. అలాగే ప్రభుత్వ పోరంబోకు భూములు కూడా తప్పుడు సర్వే నంబర్లు, పక్కనే వున్న జిరాయితీ సర్వే నంబర్లతో మటుమాయమయిపోతున్నాయి. వీటిపై ఎవరైనా ప్రశ్నిస్తే చూస్తాం, చర్యలు తీసుకుంటామంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఆనక అవినీతిపరులకు సమాచారం చేరవేస్తున్నారు. దీంతో రంగంలోకి దిగిన సదరు కబ్జాదారులు ప్రశ్నించే వారిని నయానా భయానా తమ దారికి తెచ్చుకుంటున్నారు.

**అనధికార కట్టడాలు కోకొల్లలు:**

నగర పరిదిలో అనధికార నిర్మాణాలు కోకొల్లలుగా వెలుస్తున్నాయి. జివిఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను సంబంధిత టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది కూడా నియంత్రించాల్సి వుంది. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రతి సచివాలయంలో సిబ్బందిని కేటాయించారు. వీరిలో అధిక శాతం సిబ్బంది దగ్గర వుండి మరీ అనధికార అంతస్తులను ప్రోత్సహిస్తూ దండిగా దండుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పత్రికలు, మీడియా ప్రశ్నిస్తే కాకమ్మ కబుర్లు చెబుతూ కాలం గడుపుతున్నారే తప్ప చర్యలు చేపట్టకపోవడం వెనుక ముడుపుల భాగోతమే కారణమన్నది బహిరంగ రహస్యం. ఇటీవలే టౌన్‌ప్లానింగ్ విభాగంలో కీలకంగా వ్యవహరించే వార్డు ఛైర్మన్లను తొలగించిన విషయం తెలిసిందే. దీంతో సచివాలయ సిబ్బందికి అడ్డే లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో పర్యటించే అవకాశం తక్కువ వున్న బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లను సచివాలయ సిబ్బంది మభ్యపెట్టడం, లేదా మచ్చిక చేసుకోవడం పరిపాటిగా మారిందన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

**లబ్ధిదారులపై చిరాకులు పరాకులు:**

ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు వారధిగా వుండే సచివాలయ సిబ్బంది వారిపై చిరాకులు పరాకులు పడుతున్నట్టు వినికిడి. లబ్ధి చేకూరాలంటే తమ చేతులు తడపాల్సిందేనంటూ డిమాండుకు దిగుతున్నట్టు పలువురు లబ్ధిదారులు వాపోతున్న సంఘటనలు అనేకం. తమను సంతృప్తి పరచకుంటే ఏదో వంకన మీ పధకాన్ని రద్దు చేసేస్తామంటూ కొందరు సచివాలయ సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నట్టు సమాచారం.

ఏది ఏమైనా పరిపాలన సౌలభ్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను పెంచాల్సిన సచివాలయ సిబ్బంది నిర్వాకం వల్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల విశ్వాసం కోల్పోయే పరిస్ధితి దాపురించే ప్రమాదముంది. ఇప్పటికైనా అక్రమాలకు పాల్పడుతున్న సచివాలయ సిబ్బందిపై కొరడా ఝుళిపించి పారదర్శకమైన పరిపాలన సాగేలా చూస్తే జగనన్న ప్రభుత్వానికి మరింత ఆదరణ లభిస్తుందనేది నిర్వివాదాంశం.

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను కొనసాగించాలి

## కాంగ్రెస్ నాయకుల డిమాండ్

జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త



విశాఖ నగర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆద్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ఈనెల 23వ తేదీతో పూర్తవుతుందని, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌ను ఆపకుండా దాన్నే కొనసాగించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ విభాగం నాయకులు రాకేష్‌రెడ్డి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్రకో ఛైర్మన్ గాధం మహేష్, స్టేట్ వైస్‌ఛైర్మన్ (గాజువాక) ఎం.స్వర్ణ, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నగర ఛైర్మన్, కస్తూరి వెంకటరావు, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు జిజిఎన్ నాగఫణి తదితరులు పాల్గొని ప్రసంగించారు. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇది ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌నాడు కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి మన్‌మోహన్‌సింగ్, అలాగే రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రికిరణ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు బాలరాజు, కొండ్రుమురళీ ఆనాడు బడ్జెట్‌లో పేదప్రజలకు అందేలాచూడాలని పెట్టారన్నారు. రాబోయే ఆర్థిక బిల్లులో కాంగ్రెస్ ప్రవేశపెట్టే బిల్లులో మళ్ళీపది సంవత్సరాల వరకు ఉండేలా బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాస్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు గొంపాగోవింద్, సేవాదళ్ నాయకులు బొమ్మిడి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతచట్టంగా మార్చాలి

## అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ

జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త



పదేళ్ళ కాలపరిమితి కలిగిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌చట్టాన్ని శాశ్వత చట్టంగా మార్చాలని దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ డిమాండ్ చేసారు. ఆదివారం రామాటాకీస్ సమీపంలో గల అంబేడ్కర్ భవన్ ఆవరణలో జరిగిన దళిత హక్కుల సమాఖ్య సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 23తో ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ కాలపరిమితి ముగుస్తుందని అందువల్ల ప్రస్తుతం ఉన్న ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్‌ను శాశ్వతచట్టంగా మార్చాలని ఆయన డిమాండ్ చేసారు. ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి కార్యక్రమాలు కాగితాలకే పరిమితమయ్యాయని, వారిలో అభివృద్ధి తగినంతగా లేదని ఆవేదనను వ్యక్తం చేసారు. ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్‌నిధులు నవరత్నాలకో, మరోక పథకానికో తరలించడం తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎం.ధర్మారావు, ఎస్సీ రావు, జి.సూర్యనారాయణ, బి.అప్పారావు, ఎ.రాజేష్, డి.వి.గాంధీ, డి.బ్రహ్మయ్య, ఎన్.ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# విశేష సేవలందించిన వారితో ఆత్మీయ సమ్మేళనం



జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీస్వామి వివేకానంద జయంతోత్సవాలలో అనేక రకాలుగా వివిధ రూపాల్లో సంస్థకు చేయూతనందిస్తు, సంస్థలో జరిగే కార్యక్రమాలకు చేదోడువాదోడుగా ఉంటు ఉచితంగా సేవలందించిన వివిధ విభాగాల సేవకులకు ఆదివారం సాయంత్రం సంస్థలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఘనంగా సన్మానించి, కండువా, మెమెంటో, శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం విచ్చేసిన ప్రతిఒక్కరికి భోజన ఏర్పాట్లను సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, ఆహ్వానితులు పాల్గొన్నారు.

# అలరించిన శ్రీశివసాయి సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 22, ప్రభాతవార్త




శ్రీశివసాయి 14వ సినీ సంగీత విభావరి కార్యక్రమాన్ని మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో 'చెట్టులెక్కగలవా ఒ నరహరి..పుట్టలెక్కగలవ...పేరిట సినీ సంగీత విభావరిని సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు నిర్వహణలో ఆద్యంతం అలరించే విధంగా సినీ సంగీత విభావరిని నడిపించి కార్యక్రమంలో చెట్టులెక్కగలవా ఒ నరహరి..పుట్టలెక్కగలవ పాటను వి.ఎం.గోపాలరావు, సంతోషి ఆలపించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా శ్యాంసుందర్ వ్యవహరించారు. దీనిలో భాగంగా వి.బంగార్రాజు, వి.ఎం.గోపాలరావు, మహమ్మద్‌ఖాన్, పి.రాము, బొమ్మిడి సత్యనారాయణ, యాదగిరిరెడ్డి, హేమంత్‌కుమార్, యస్.యస్.యన్‌రాజు, వెంకట్, నాయుడు, మహాదేవ మూర్తి, లక్ష్మీనారాయణ, యం.కనకారావు, సంతోష్, దాసు, వాసంతి, జె.స్వేత, కె.రాధమ్మ, లక్ష్మీసాత్విక, గీత, మనునపల్లి, మీనాకుమారి, సావిత్రి, పద్మజ, జాస్మిన్, ఆశామధు తదితర గాయనీ గాయకులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

# గిరిజన గ్రామ ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎల్లవేళలా అధికారులు సన్నద్ధం కావాలి

7వపేజీ తరువాయి

మంచి నీటి కొళాయిలు ఏర్పాటు అదనంగా 60వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కొత్తూరు కి 8.5 లక్ష రూపాయలతోనూ, డొర్రా చెరువుకి 8.5 లక్షల రూపాయలతో, కించుమండ గ్రామానికి 25 లక్ష రూపాయలతోను అదేవిధంగా భవిష్యత్నీటి అవసరాల దృష్ట్యాప్రతి గ్రామానికి 10వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌లను నిర్మించనున్నట్టు మంత్రి తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం పరిశీలించి అక్కడి చిన్నారులతో ముచ్చటించారు. సంబంధిత అధికారులకు పనితీరు మెరుగు పరుచుకోవాలని, పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కేంద్రానికి అందవలసిన అన్ని పోషక ఆహార పదార్థాలు విరివిగా అందుబాటులో ఉంచుకోవాలని సూచన చేశారు.

నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా 16 లక్షల రూపాయలతో రూపుతిద్దుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అదనపు గదులను, 6.7 లక్షల రూపాయలతో నిర్మించిన స్కూల్ కాంపౌండ్ నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనివార్య కారణాల వల్ల నిలిచిపోయిన పలు సమస్యలను గుర్తించి వెంటనే అధికారుల ద్వారా సమస్యలను పరిష్కారం చేశారు. గ్రామంలో 426 కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా 9.78 కోట్ల రూపాయల లబ్ధి, ఈ కార్యక్రమంలో మండల గ్రామ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టిపై అవగాహన సదస్సు నిర్వహించడం సంతోషదాయకం

7వపేజీ తరువాయి

లాభం చేకూరిందని అన్నారు. జిఎస్‌టి టాక్స్ పేయర్స్-2017లో సుమారు 90 వేల కోట్లు ఉంటే ఇప్పుడు సుమారు 1.50 వేల కోట్లు దాటిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అండతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పురోభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమాలు నిర్వహణలో తమవంతు సహకారం తప్పక ఉంటుందని శిద్దా రాఘవరావు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రపభత్వానికి, వ్యాపార వర్గాలకు వారధిగా చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యవహరిసు ంతి. అని జిఎస్‌టి సమస్యలపై ప్రతి జిల్లాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్టు కృష్ణప్రసాద్ తెలిపారు. ఒంగోలులో ఈ సదస్సు ఏర్పాటుకు సహకారాన్ని అందించిన డైరెక్టర్ శిద్దా సుధీర్‌కుమార్‌కి, మాజీ మంత్రి శిద్దా రాఘవరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు తెలిపారు. జిఎస్‌టి వల్ల ఎదుర్కొంటున్న సమస్యల పట్ల అవగాహన కలిపంచాలని ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో చాంబర్ ఆఫ్ కామర్స్‌కు ప్రాతినిధ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ మహిళా ఎంటర్ప్రెన్యూర్ వింగ్ ఏర్పాటు చేసినట్టు కృష్ణప్రసాద్ తెలిపారు. ఎంఎస్‌ఎంఇ పెండింగ్ ఇంటెన్సివ్ సుమారు 942 కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రిలీజ్ చేసినట్టు పైడా కృష్ణప్రసాద్ తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ జిఎస్‌టి అవగాహన కార్యక్రమం విచ్చేసి విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు అన్నారు. అనంతరం ప్రముఖ ఆడిటర్ చుండూరు సుధీర్ జిఎస్‌టి సమస్యలపై పలు సందేహాలను నివృత్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ చాంబర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ సాధించిన విజయాలు, కేంద్ర రాష్ట్రప్రభుత్వాల గుర్తింపు చాంబర్స్‌లో సభ్యుడిగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలపై వీడియో ప్రెజెంటేషన్ ప్రదర్శించారు. రాయలసీమ జోన్ విజయకుమార్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్తలు శిద్ధాహనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావు, స్పీకర్ చుందూరు సుధీర్, ఒంగోలు, చామకుర్తికి చెందిన గ్రానైట్ పారిశ్రామికవేత్తలు, ఒంగోలు నగర వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా సుదధీర్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.

# లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి షరతులు విధిస్తున్నారు

7వపేజీ తరువాయి

సృష్టిస్తున్నారని విమర్శించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వం జగన్ పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా భద్రత కల్పించిన విషయం జగన్మోహన్‌రెడ్డి గుర్తెరగాలని సూచించారు. తల్లి విజయమ్మ మీడియాతో పాదయాత్రలపై చేసిన వ్యాఖ్యలు చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. కోర్టులు ఎన్ని మొట్టికాయలు వేసిన పోలీసులు తమ తీరు మార్చుకోకుండా వైసీపీ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పోలీసుల నుమతి లభించినా లభించకపోయినా తమ నేత లోకేష్ పాదయాత్ర జరుగుతుందని నజీర్ ఘంటాపధంగా ప్రకటించారు.

# వేంపాడులో టీడీపీ మహిళా నేత అనితకు

## ఘన స్వాగతం ... హారతులు పట్టిన మహిళలు

నక్కపల్లి, జనవరి 22 ప్రభాతవార్త



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేంపాడు గ్రామానికి వచ్చిన రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గపు ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు, వేపాడు ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, పల్లా రాంబాబు, కళ్లేపల్లి వెంకటపతిరాజు, కళ్లేపల్లి బుజ్జి, రాముదాజు, అప్పలరాజు (దత్తుడు) అయినంపూడి రవిరాజు, శ్రీనురాజు, ఎంపీటీసీ కుంచెమధు, కొల్లి వెంకన్న, పల్లా నాగరాజు, కమ్మెల శివరామరాజు,



అయినంపూడి చింతామణిరాజు, దావీదు, పాపారావు, అట్ల పెదఅబ్బాయి, కళ్లేపల్లి అప్పలరాజు, జగన్నాధరాజు, అయినంపూడి సూరిబాబు (మిల్లు సూరి), మైనేరు రాజులతోపాటు మహిళలు ఘన స్వాగతం హారతులు పట్టి పలికారు. ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ మన రాష్ట్రానికి పట్టిన ఈ ఖర్మ నుంచి బయట పడాలంటే 2024లో చంద్రబాబును సీఎం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా టీడీపీ మాజీ నాయకులు, స్వర్గీయ కళ్లేపల్లి సత్యనారాయణరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనతంతరం అందరినీ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి కొండబాబు, పార్టీ మండల జిల్లా నాయకులు గింజాల లక్ష్మణరావు కొండ్రకాసులు, వైయిబోయిన రమణి, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, గింజాల శ్రీను, జానకిశ్రీను, అకేటి శాంతి, తిరుమలరాజు రమాదేవి, బాబ్జీ, ఏడిద సత్యనారాయణ, గరికిన సింహాద్రి, గూడపు సింహాద్రి, తిరుమల రాజు అప్పలరాజు, కొప్పిశెట్టి జగదీష్, దేనుకొండ సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.





మండలంలోని వేంపాడు గ్రామంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ స్వర్గీయ ఎన్‌టిఆర్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన రాష్ట్ర టీడీపీ మహిళా నేత, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత దృశ్యం (ప్రభాతవార్త-నక్కపల్లి)

# చందక కూడలి రోడ్డు మధ్యలో నీటి గుంత

## పట్టించుకోని అధికార యంత్రాంగం

ఆనందపురం, జనవరి 22 ప్రభాతవార్త



ఆనందపురం- బోని రోడ్డులో చందక జంక్షన్ వద్ద రోడ్డు మధ్యలోనే ఏర్పడిన నీటి గుంత వలన వాహనదారులు ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆనందపురం నుండి బోని రోడ్డులో నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ప్రతి రోజు రైతులు వేకువ జామున ఆటోలు బైకులపై కూరగాయలు వివిధ పనుల కొరకు మార్కెట్‌కి వస్తుంటారు. రాత్రి వేళలో ప్రయాణాలు సాగించేటప్పుడు రోడ్డుపై ఏర్పడిన గుంత కనబడక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయని రోడ్డు ఏర్పాటు చేసేటప్పుడు ఈ ప్రాం తంలో నీరు పోవడానికి కల్వర్టు ఏర్పాటు చేయవలసి ఉన్నదని అప్పట్లో నీటి గుంతలపై పలు పేపర్లో కథనాలు కూడా విలువడ్డాయని అయినా కాంట్రాక్టర్ ఈ జంక్షన్‌లో రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో నీటి నిల్వలు పెరిగి నీటి గుంతలుగా తయారయ్యాయని స్థానికులు వాపో తున్నారు. దీంతో వేసిన రోడ్డు నీటి ప్రవాహానికి గురై గుంతలపడి ప్రమాదాలకు నిలయంగా మారిందని ఈ రోడ్డు ద్వారా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం ప్రయాణించినా చూసి చూడనట్టు వదిలేయడంతో చందక గ్రామస్తులు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ గుంతను పూడ్చి ఎగువ నుండి వచ్చే నీరు పోవడానికి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# తప్పుడు ప్రచారాలు మానాలి : మైలపల్లి



భీమునిపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

ఇటీవల తెదేపా పార్టీ వాలంటీర్ వ్యవస్థ గురించి తప్పుడు ప్రచారాలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమేనని భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో 3వ వార్డు ఇన్‌చార్జి మైలపల్లి షణ్ముఖరావు, 2వ వార్డు ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి అన్నారు. ఈ విషయం గురించి 3వ వార్డు ఇన్‌చార్జి మైలపల్లి షణ్ముఖరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు పిచ్చి పట్టిందా అన్న విధంగా మాట్లాడుతున్నారని జగన్ మూడున్నర పరిపాలనలో ప్రవేశపెట్టిన వాలంటీర్ వ్యవస్థ బాగుందా లేక 14సం.లు పరిపాలించిన చంద్రబాబు పరిపాలన బాగుందా అని పబ్లిక్‌లోకి వెళ్లి అడగమనండి ప్రజలే మీకు బుద్ధి చెబుతారన్నారు. గతంలో మీరు పెట్టిన జన్మభూమి కమిటీలు దళారులు కంటే హీనంగా ఇంటింటికి వెళ్లి వారికి వచ్చిన పథకాలలో కమీషన్లు దండుకొని ప్రజలను ఎలా హింసించారో మర్చిపోయారా అటువంటి దోపిడీ జన్మభూమి కమిటీలను తీసివేసి ప్రజలకు సేవ చేయుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ వాలంటీర్, సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన అందించినందున ప్రజలు ఎంతో ఆనందిస్తున్నారని ఇంటింటికి వెళ్లి లంచాలు లేకుండా పథకాలు, పెన్షన్లు అందిస్తున్న స్వచ్ఛంద సేవకులైన వాలంటీర్స్‌ని విమర్శిస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. 2వ వార్డ్ ఇన్‌చార్జి శిల్లా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులకు గౌరవ వేతనం కల్పించి ప్రజలకు సేవకులుగా నియమించినందున వాలంటరీ వ్యవస్థ ప్రజలకు అందిస్తున్న సేవలను చూసి తెలుగుదేశం నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే వచ్చే ఎన్నికలలో ఈ వాలంటీర్ వ్యవస్థను సచివాలయ వ్యవస్థలను తీసివేస్తామని మీ మేనిఫెస్టోలో పెట్టి 2024 ఎన్నికలకు వెళ్ళగలరా అని 2019లో వచ్చిన 23 సీట్లు కూడా మీకు రావని సవాల్ చేశారు. 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ వాలంటీర్లు 50 ఇళ్లకు ఒక బంధువుగా సేవే పరమావధిగా ప్రజలకు సేవా దృక్పథంతో పని చేస్తుంటే తట్టుకోలేక తెలుగుదేశం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కాదు ప్రజా సేవకులు, జగన్ అభిమానులు, జగన్ ప్రభుత్వ వల్ల వాలంటీర్లకు గౌరవం దక్కిందని మీ జన్మభూమి కమిటీల మాదిరిగా దోచుకుని తినలేదని అటువంటి వాలంటీర్లు గురించి విమర్శిస్తే రానున్న 2024 ఎన్నికల్లో మీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. 2వ వార్డ్ అధ్యక్షులు చిల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జన్మభూమి కమిటీలు మాదిరిగానే ఈ వాలంటీర్ వ్యవస్థ ఉంటుందని వారంతా భావించినట్లు ఉన్నారని అందుకు భిన్నంగా ప్రజల నుండి ఎటువంటి లంచాలు తీసుకోకుండా సేవలందిస్తున్న వాలంటీర్స్‌ను చూసి తట్టుకోలేక ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇటువంటి ప్రచారాలు మానకపోతే మీ పార్టీకి పతనం తప్పదని అన్నారు. భీమిలి వైఎస్ఆర్సిపి నాయకులు, బింగి హరి కిరణ్ రెడ్డి, వాసుపల్లి ఎల్లాజీరావు, శిల్లా వంశీ రెడ్డి, బి.రాజారావు, సిరపు శ్రీరాములు, వాసుపల్లి హరిబాబు, ఎస్.శివాంజనేయ, యేరుసు అప్పారావు, మునకాల ఆదినారాయణ, అప్పికొండ బాలకృష్ణ పాల్గొన్నారు.

# తండ్రినే కడతేర్చబోయింది..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కన్న కూతురే తండ్రి పాలిట యమపాశంగా మారబోయింది. అల్లారు ముద్దుగా పెంచుకొస్తున్న కన్న కూతురే ప్రియుడి మోజులో పడి తండ్రిని కడతేర్చబోయింది. నిద్రిస్తున్న తండ్రిపై హత్యాయత్నంకు ఒడిగట్టింది. ఈ సంఘటన నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఫోర్త్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని శంకర మఠం రోడ్డులో నివసిస్తున్న శ్రీనివాస్ అనే వ్యక్తికి 17ఏళ్ల కుమార్తెతో పాటు ఓ కుమారుడు కూడా ఉన్నాడు. ఇంటర్ సెకండియర్ చదువుతున్న ఆమె పాలిటెక్నిక్ చదువుతున్న యువకుడితో ప్రేమలో పడింది. ప్రియుడి మాటలు నమ్మి ఇంట్లో ఉన్న లక్షల విలువైన బంగారం, డబ్బు కూడా ఇచ్చేసింది. ఇదేంటని కూతురిని ప్రశ్నించిన తండ్రిపై కక్ష పెంచుకుంది. ప్రియుడితో కలిసి తన తండ్రి అడ్డును తొలగించడానికి చర్చించింది. ఈ మేరకు ఈ నెల 20న నిద్రిస్తున్న తండ్రిపై వంటగదిలో ఉన్న కత్తి తీసుకుని దాడి చేసింది. మెలకువ వచ్చిన తండ్రి నిర్ఘాంతపోయి ఆమె చర్యల్ని అడ్డుకున్నాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కూతురిని అదుపులోకి తీసుకుని, ఆమెతో పాటు ప్రియుడిపైనా కేసు నమోదు చేశారు. మైనర్ కావడంతో జువైనల్ హోంకు తరలించారు. సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో కేసు దర్యాప్తు చేపట్టారు.

# సికింద్రాబాద్ - అగర్తల - సికింద్రాబాద్ దీపావళి ప్రత్యేక రైలు

విశాఖపట్నం, జనవరి 22 ప్రభాతవార్త

అదనపు రద్దీని క్లియర్ చేయడానికి, సికింద్రాబాద్ - అగర్తల - సికింద్రాబాద్ దీపావళి ప్రత్యేక రైళ్లను పొడిగించాలని రైల్వే నిర్ణయించింది రైలు నెం.07030 సికింద్రాబాద్ - అగర్తల సికింద్రాబాద్ నుండి 6 నుంచి 27 ఫిబ్రవరి వరకు నడుస్తుందని ఇది సోమవారం సాయంత్రం 4.35ని.లకు బయలుదేరి మరుసటి రోజు 04.20 గంటలకు విశాఖపట్నం చేరుకుని 04.40 గంటలకు బయలుదేరి గురువారం మధ్యాహ్నం 03.00 గంటలకు అగర్తలకు చేరుకుంటుందని రైలు నెం. 07029 అగర్తల - సికింద్రాబాద్ ప్రత్యేక రైలు శుక్రవారం 10 నుండి 3 మార్చి వరకు నడుస్తుందని అగర్తలాలో శుక్రవారం 6.10ని.లకు బయలుదేరి శనివారం తెల్లవారుజామున 03.05 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుందని అక్కడ నుంచి 03.15 గంటలకు బయలుదేరి ఆదివారం 16.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుందని ఇది గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్డు, శ్రీకాకుళం, శ్రీకాకుళం రోడ్డు , కటక్, భద్రక్, బాలాసోర్, ఖరగ్‌పూర్, దంకుని, రాంపూర్ హాట్, మాల్దా టౌన్, కిషన్‌గంజ్, న్యూ జల్పైగురి, న్యూ కూచ్ బెహార్, న్యూ అలీపుర్‌దువార్, న్యూ బొంగైగావ్, కామాఖ్య, గౌహతి, న్యూ హాఫ్ పొడవు, బదర్‌పూర్, న్యూ కరీంగంజ్, ధర్మనగర్, అంబాసా స్టేషన్‌లు రెండు వైపులా ఉన్నాయని ఈ ప్రత్యేక రైళ్లలో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయని రైళ్లు రీషెడ్యూల్ చేయబడ్డాయని రాయగడ-విజయనగరం లైన్‌లో భద్రతా సంబంధిత ఆధునికీకరణ పనుల కారణంగా, రైలు నెం.08546 విశాఖపట్నం-కోరాపుట్ రైలు జనవరి23న 3 గంటలకు రీషెడ్యూల్ చేయబడుతుందని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు.

# 5వ వార్డులో పలు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 22, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్ 2 పరిధిలో 5వ వార్డులో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పలు శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు వార్డులో జీవీఎంసీ నిధులతో చేసిన అభివృద్ధి పనులు సిసి రోడ్ల నిర్మాణం డ్రెయినేజీ వ్యవస్థ నిర్మాణాలు, విద్యుత్ సరఫరా సదుపాయాలు తిరిగి పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన 5వ వార్డు పరిధిలో శారదానగర్ వివేకానందనగర్ ముత్యాలమ్మ కాలనీలో నీటి పైపు లైన్‌లకు 1కోటి 15లక్షలు వ్యయంతో శంకుస్థాపన చేయడంజరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ 5వ వార్డు జోన్ 2లో దశాబ్దాలు గడుస్తున్నా ఈ ప్రాంత వాసులకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారని నేను త్వరలోనే ఇంటింటగికి మంచినీటి సౌకర్యం కలి స్తానని హామీ ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని నియోజకవర్గంకి స్దానికుడైన నేను భీమిలిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. నా బలం నియోజకవర్గం ప్రజలే అని లంచం నేరం అంటూ లంచం లేని రాజ్యం రావాలని సినిమాల్లో అందరూ డైలాగ్‌లు చెబుతారని అన్నారు. కాని నిజజీవితంలో చేయడం చాలా కష్టం అలాంటి సుసాధ్యమైన దానిని ఎలాంటి అవినీతి లేనిపాలన అందించడం ఒక్క ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి కే చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయనకు మరో అవకాశం ఇస్తే ఇంతకు మించి పాలన అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ ప్రభుత్వ అధికారులు, వార్డు ఇంచార్జిలు, వార్డు ప్రసిడెంట్‌లు, సచివాలయం కన్వీనర్‌లు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కానిస్టేబుల్స్ రాత పరీక్ష

## – ఎస్పీ ఎం.దీపిక స్వీయ పర్యవేక్షణలో పటిష్ట భద్రత



విజయనగరం క్రైం జనవరి 22 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెన్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు (ఎ.పి.ఎస్.ఎల్.పి.ఆర్.బి.) ఆధ్వర్యంలో పోలీసు కానిస్టేబులు ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 21,626 మంది అభ్యర్థులు హాజరు కావల్సి ఉండగా 20,569మంది రాత పరీక్ష రాశారు.1057 మంది గైర్హాజరైనట్లు ఎస్పీ ఎం.దీపిక చెప్పారు. అభ్యర్థుల సౌకర్యార్ధం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు.జంక్షన్ వద్ద రెండు బస్సులను ఏర్పాటు చేసి, సుదూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులను ఉచితంగా జె.ఎన్.టి.యు. పరీక్షా కేంద్రానికి తరలించారు.ఈ ఉచిత బస్సు సర్వీసులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం, జె.ఎన్.టి.యు. పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఎం.దీపిక సందర్శించి, అభ్యర్థుల హాల్ టిక్కెట్స్‌ను పరిశీలించి, పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. రాత పరీక్ష ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1 గంటతో ముగిసింది. జిల్లా ఎస్పీ జె.ఎన్.టి.యు., సీతం ఇంజనీరింగు, లెండి ఇంజనీరింగు ఎం.వి.జి.ఆర్. ఇంజనీరింగు కాలేజ్ లను సందర్శించి, భద్రత ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించి, సంబంధిత పోలీసు అధికారులకు ఎప్పటికప్పుడు భద్రతాపరమైన పలు సూచనలు చేసారు. ఈ ప్రాథమిక పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఎస్.ఎల్.పి.ఆర్.బి. అధికారుల ఆదేశాల మేరుకు తదుపరి శారీరక సామర్ధ్య పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ ఎం. దీపిక తెలిపారు.పరీక్ష నిర్వహణలో విజయనగరం డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ బి.మోహనరావు,డిటిసి డిఎస్పీ ఆర్.వీరకుమార్, దిశ మహిళా పిఎస్ డిఎస్పీ ఎం.వెంకటేశ్వర్లు, ఎఆర్ డిఎస్పీ ఎల్.శేషాద్రి, ఎస్బి సిఐలు జి.రాంబాబు, సిహెచ్. రుద్ర శేఖర్, భోగాపురం సిఐ కె.కె.వి.విజయనాథ్, 1వ పట్టణ సిఐ బి. వెంకటరావు, గజపతినగరం సిఐ ఎల్. అప్పలనాయుడు, 2వ పట్టణ సిఐ సిహెచ్. లక్ష్మణరావు, ఎస్.కోట సిఐ ఎస్.సింహాచలం నాయుడు, రూరల్ సిఐ టి.వి. తిరుమలరావు, బొబ్బిలి సిఐ ఎం.నాగేశ్వరరావు, బొబ్బిలి రూరల్ సిఐ ఎస్. తిరుమలరావు, రాజాం రూరల్ సిఐ హెచ్. ఉపేంద్ర, సిసిఎస్ సిఐ ఎస్.కాంతారావు, రాజాం సిఐ రవి కుమార్, సిఐ బి.వి.జె. రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొని, పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను పర్యవేక్షించారు.

### ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న

# వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలి



గజపతినగరం, జనవరి 22 (ప్రభాత వార్త) : ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. ఆదివారం సాయంత్రం గజపతినగరం పట్టణంలోని దిగువీధిలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కూని చేశారన్నారు. అన్ని రంగాల్లో ప్రబుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లంక చిన్నమనాయుడు, లంక సత్యనారాయణ, మిత్తి రెడ్డి వెంకటరమణ, జగ్గినేని సత్తిబాబు, కర్రి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి : సిపిఎం డిమాండ్



పాచిపెంట, జనవరి 22 ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని మండల నాయకులు కోరాడ ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం పాచిపెంట మండలంలో మెట్టవలస, కొత్తవలస, శిల, గుమ్మ కోట, గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని, వ్యవసాయ పంపుసెట్లుకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ఆలోచన విరమించు కోవాలని ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తు ఇవ్వాలని ప్రచార కార్యక్రమం చేయడమైన జరిగింది. సిపిఎం మండల నాయకులు సూకురు అప్పలస్వామి జిల్లా కమిటీ సబ్యులు కోరాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు సూకురు అప్పలస్వామి కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రబుత్వం తీసుకొస్తున్న సంస్కరణలను బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే వ్యతిరేకిస్తుంటే మన రాష్ట్రంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేయడానికి పూనుకున్నారని దీనివలన వినియోగదారుల పైన వేల కోట్ల రూపాయలు భారాల మోపుతున్నారని విమర్శించారు. వ్యవసాయ మీటర్లు వినియోగదారులపై 6000 కోట్ల రూపాయలు భారం పడుతుందని తెలిపారు. కమిషన్ అనుమతి లేకుండా ఏకపక్షంగా మీటర్లను కొనుగోలు చేశారని అన్నారు. హరిత ఎమర్జెన్సీ పేరుతో 75 వేల ఎకరాలు భూములు అదానికి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పూనుకుంటుందని తెలిపారు. 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఈ సమస్యల పైన ప్రజలకు అవగాహన కలిగించేందుకు గ్రామాల్లో తిరిగి ప్రచారం చేయడం జరుగుతుందని రానున్న కాలంలో ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కలిసికట్టుగా ప్రజలంతా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు కళ్యాణ్ సుబ్బారావు జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కన్వీనర్లే రథ సారధులు : ఎమ్మెల్యే శంబంగి



బొబ్బిలి, జనవరి 22 ప్రభాతవార్త : కొత్తగా నియమించిన పార్టీ కన్వీనర్లే పార్టీ విజయానికి రథ సారదులని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు వెల్లడించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కన్వీనర్లు, వార్డు కౌన్సిలర్లు, ముఖ్య నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనముఖ్యమంత్రి చిన్నవాడనుకున్నాం అతను చిన్నవాడు కాదు పరినితి చెందిన నాయకుడే అన్ని వర్గాలకు ఆదర్శం పొందిన మన ముఖ్యమంత్రి అని ఆయన కొనియాడారు. కులమత బేదాలు లేక అన్ని కులాలకు, మతాలకు సమన్వయం చేస్తూ పాలన చేస్తున్న నాయకుడన్నారు. మీరు ప్రతీ ఇంటికివెళ్లి వారికి మనం మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఇంకా వారి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ వార్డుల్లో ఉన్న సమస్యలను నాదృష్టికి తేవాలని అన్నారు. ఇక్కడ రాజులు పాలన ఎలా ఉందో గతంలో చూశారు కదా అని అన్నారు. నేను బేబినాయనతో ఓడిపోతానని అంటుండం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎవరు ఓడిపోతారే కాలమే నిర్ణయిస్తుందన్నారు. కొంతమందికి అపోహాలు ఉండవచ్చు బొబ్బిలి పట్టణానికి ఎవరు అభివృద్ధి చేసారో మీకే తెలుసునన్నారు. వచ్చే ప్రజా క్షేత్రంలో తేల్చుకొవాడానికి సిద్దంగా ఉండాలనిఅన్నారు. ఒక్క మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నపుడు ఎన్ని ప్రజా సమస్యలుకు హాజరయ్యారని అన్నారు. మాకు కార్యకర్తలే అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పదవులు కాదు ముఖ్యం ప్రజా సమస్యలు వచ్చినపుడు వాటిపై స్పందించడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, చైర్మన్ ఎఎంసి బొమ్మి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇంటి గోపాలరావు, మండలపార్టీఅధ్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు. శంబంగి శ్రీకాంత్, జెసిసి కన్వీనర్ రేజేటి ఈశ్వరరావు, పట్టణ వైసిపి నాయకులు, వార్డు కౌన్సిలర్లు పార్టీ ముఖ్యులు పాల్గొన్నారు.

**రేజేటి విష్ణుకు ఘన సన్మానం :**

ఇటీవల ముఖ్యమంత్రి జగనమోహనరెడ్డి సచివాలయం కన్వీనర్లుగా నియమించారు. బొబ్బిలి పట్టణ కన్వీనరుగా కాపుసామాజిక కులస్తులు రేజేటి విస్ను జేసిసి కన్వీనర్‌గా నియమించినందున ఆవార్డుకు చెందిన పార్టీకార్యకర్తలు కులస్తులు శాలువ కప్పి సన్మానించారు.

# ప్రారంభమైన శంబర పోలమాంబ జాతర







మక్కువ, జనవరి 22 ప్రభాతవార్త : భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా పేరు గడించిన శంబర పోలమాంబ అమ్మ వారి జాతర నేటి నుండి ప్రారంభం కానుంది. సోమవారం తొలేల్ల ఉత్సవం, మంగళవారం సినిమానోత్సవం, బుధవారం అంపక ఉత్సవం జరగనుంది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ ఈవో రాధాకృష్ణ, ట్రస్ట్ బోర్డు చైర్మన్ దాలినాయుడు ఆధ్వర్యంలో భక్తులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. గ్రామంలోని చదురుగుడి వద్ద, వనం గుడి వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పాటు అయిన మొట్టమొదటి గిరిజన జాతర కావడంతో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తమ శాఖ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ జాతర విజయవంతమయ్యేలా పటిష్ట చర్యలు చేపట్టారు.

**జాతర ఏర్పాట్లపై పరిశీలించిన దేవాయ శాఖ డిసి సుజాత :**

జాతర ఏర్పాట్లను మన్యం జిల్లా దేవాదాయ శాఖ డిసి సుజాత ఆదివారం శంబర గ్రామాన్ని సందర్శించి పరిశీలన చేశారు. లడ్డు ప్రసాదాలను క్యూలైన్లను టికెట్లు పంపిణీ విధానాలను ఈవో రాధాకృష్ణను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కె.ఎల్.శోభారాణి పాల్గొన్నారు.

**14,000 లడ్డు ప్రసాదాల సిద్ధం :**

అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తుల కోసం లడ్డు, పులిహోర ప్రసాదాలను సిద్ధం చేసినట్లు ఈవో రాధాకృష్ణ తెలిపారు. ఇందుకోసం 14000 లడ్డు ప్రసాదాలను పులిహోర ప్యాకెట్లను సిద్ధం చేశామన్నారు. లడ్డు ధర 15 రూపాయలు పులిహోర ధర పది రూపాయలుగా నిర్ణయించి ఆన్‌లైన్ టికెట్లు విధానం చేపట్టమన్నారు. నేరుగానే క్యూలైన్ల వద్ద ఆన్‌లైన్‌లో టికెట్లు విక్రయించే ఏర్పాట్లు చేస్తామన్నారు. 10,50 రూపాయలు టికెట్లతో పాటు ఉచిత దర్శనం కూడా ఏర్పాటు చేశామన్నారు. వృద్దులు వికలాంగుల కోసం నేరుగా పోలీసు వారు అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక వాహనాలు కూడా ఏర్పాటు చేశారని ఆయన అన్నారు.

**700 మంది పోలీసులు 200 ఆర్టీసీ బస్సులు :**

జాతర సందర్భంగా 700 మందితో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్యూలైన్‌లో సీసీ కెమెరాలతో పాటు గ్రామంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. సినిమాను గ్రామంలో తిరగటం సందర్భంగా డ్రోన్ కెమెరాలతో కూడా చిత్రీకరించనున్నారు. రోడ్డు రవాణా సంస్థ విజయనగరం పార్వతీపురం జిల్లాల నుండి 200 ఆర్టీసీ ప్రత్యేక బస్సులను శంబర గ్రామానికి నడపనుంది.

**బైండోవర్ మరియు వేలంపాటపై సీఐ సమీక్ష :**

జాతర సందర్భంగా సినిమాను తిప్పేందుకు వేలంపాట నిర్వహించి విధానంపై గ్రామస్తులు విభిన్న అభిప్రాయాలు ఏర్పడడంపై ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సాలూరు సిఐ ధనుంజయ్‌రావు గ్రామస్తులతో సమీక్ష నిర్వహించారు. పోలమాంబ అమ్మవారితో శంబర గ్రామం వెలుగులోకి వచ్చింది. జాతరలో ఏ విధమైన పొరపాట్లు లేకుండా అంతా సహకరించాలని ఆయన అన్నారు. సిరిమాను తిప్పేందుకు 40 మందిని మాత్రమే అనుమతిస్తామని, దీనికి సంబంధించి వెంటనే జాబితా సిద్ధం చేయాలని చైర్మన్‌కు తెలియజేశారు. సినిమాను సందర్భంగా ఏవిధమైన అవాంఛనీయ ఘటన జరిగితే సంబంధిత వేలం పాటదారునిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు.

# వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి!



నెల్లిమర్ల, జనవరి 22 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైసిపి పాలనకు చరమగీతం పాడాలని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకుడు పతివాడ నారాయణ స్వామినాయుడు అన్నారు. మండలంలోని గరికిపేట, కొండగుంపాం, పూతిక పేట గ్రామాల్లో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పతివాడతో పాటు పార్టీ నాయకలు వీధుల్లో ఇదేం ఖర్మ ర్యాలీలు నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ పాలనపై వారి అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమ ంత్రి పతివాడ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని అన్నారు. ప్రజలకు ఉద్యోగులకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసే సంస్కృతికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, పతివాడ అప్పలనాయుడు, పోతల రాజప్పన్న, బొంతు వెంకటరమణ, చింతపల్లి సత్యనారాయణ, తాడ్డి సత్యనారాయణ, పతివాడ పోతునాయుడు, పతివాడ గోవిందరావు, రెడ్డి సత్యం, పతివాడ కృష్ణ, పతివాడ సూర్యనారాయణ ఎం.సూర్యనారాయణ, దన్నాన రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు సినిమా ఉన్నంత కాలం

# 'అక్కినేని'కి మరణం లేదు

### అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటుబుక్త దుర్గాప్రసాద్



విజయనగరం, జనవరి 22 (ప్రభాత వార్త) : నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వర రావు తొమ్మిదో వర్ధంతి సందర్భంగా స్థానిక కోట జంక్షన్ వద్ద ఆదివారం ఉదయం కీర్తిశేషులు అక్కినేని నాగేశ్వర రావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కినేని ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటుభుక్త దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నంత కాలం, తెలుగు సినిమా బతికున్నంతకాలం అక్కినేని అమరజీవని, ఆయన మనతోనే ఉంటారని, నాగేశ్వరావు చేయని పాత్రలేదు, అందుకోని అవార్డులు లేవని అన్నారు. నటనకు భాష్యం చెప్పిన మహానటుడు, దాదా ఫాల్కే అవార్డ్ గ్రహీత నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అక్కినేని అబిమానులు ధార వెంకట్, అంకం కిరణ్, అంజి, రాధాకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి నిరాకరించడం దారుణం!



గరివిడి, జనవరి 22 ప్రభాతవార్త : టిడిపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు అనుమతి నిరాకరించడంపై విజయనగరం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువగళం ద్వారా గళం వినిపిచేందుకు సనన్నద్దమవుతున్న లోకేష్ పాదయాత్ర అనుమతికి శవాలక్ష కొర్రీలు వేయడంపై కిమిడి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విధానాలపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను హరించే జీవోలు తీసుకురావడంలో సిద్దహస్తులుగా ఉన్న జగన్ సర్కార్‌ని ప్రజలు తరిమే రోజులు ఆసన్నమయ్యాయని ఆయన ఆరోపించారు. పత్రికలు, ప్రతిపక్షాలు గొంతు నొక్కే చీకటి జీవోలు తెచ్చే జగన్ ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. శాంతి భద్రతలు క్షీణించి రాష్ట్రం తిరోగమన దిశలో పయనిస్తుందని ఆయన ఆక్షేపించారు. లోకేష్ పాదయాత్రకు అనుమతివ్వకపోయినా లోకేష్ ప్రజాబలంలో కొనసాగిస్తారని నాగార్జున అన్నారు. జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వ ధోరణి విడనాడక పోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. వెకైపా సభలకు ఒక చట్టం, ప్రతిపక్షాల సభలకు వేరే చట్టం అమలు చేయడం వైకాపా నీయకల నీతికి నిదర్శనమన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

సోమవారం, 23 జనవరి 2023

# చిరుధాన్యాలతో ఆరోగ్య సిరులు

## – డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి



విజయనగరం (ప్రభాత వార్త) : చిరుధాన్యాలు ఎంతో ఆరోగ్య దాయకమని, వీటిని ప్రతీ ఒక్కరూ వినియోగించాలని శాసనసభ డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామితో పాటు పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండ స్ట్రీస్, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీల ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్రస్థాయి మిల్లెట్ మహోత్సవం, స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభమయ్యింది. చిరుధాన్యాలతో చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, వంటల ప్రదర్శన, విక్రయాలను 25 స్టాల్స్ ద్వారా ప్రారంభించారు. చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను తయారు చేసే పద్దతులను వివరించే పుస్తకాలను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డిప్యుటీ స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ చిరుధాన్యాలను సిరి ధాన్యాలుగా పేర్కొన్నారు. గతంతో పోలిస్తే మన ఆహార అలవాట్లలో మార్పు రావడం వల్ల, చిరుధాన్యాల వాడకం క్రమంగా తగ్గిపోయిందన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతలు కూడా మెరుగుపడ్డంతో, చిరుధాన్యాలకు బదులుగా బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం అలవాటయ్యిందన్నారు. దీనివల్ల మధుమేహం, రక్తపోటు లాంటి జీవనశైలి వ్యాధులు పెరిగిపోయాయని చెప్పారు. గతంలో మాదిరిగా చిరుధాన్యాలను అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే చిరుధాన్యాల ఆహారాన్ని అలవాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి, రైతుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, చిరుధాన్యాల సాగును, వినియోగాన్ని పెంచడానికి ఇదే తగిన సమయమన్నారు. చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు కృషి చేస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కోలగట్ల అభినందించారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం చిరుధాన్యాల వినియోగాన్ని పెంచాల్సి ఉందని స్పష్టం చేశారు. ఒకప్పుడు బియ్యం కొరత ఎక్కువగా ఉండేదని, అప్పట్లో చిరుధాన్యాలను ఆహారంగా తీసుకొని, ప్రజలు ధృడంగా ఉండేవారన్నారు. ఇటీవల కాలంలో కోవిడ్ తరువాత ప్రజల దృక్పథంలో మార్పు వచ్చిందని, చిరుధాన్యాల వినియోగం కూడా పెరిగిందని చెప్పారు. జిల్లాలో చిరుధాన్యాల సాగును, మార్కెటింగ్ ప్రోత్సహించడానికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. చిరుధాన్యాల సాగు రైతులకు లాభసాటిగా ఉన్నప్పుడే, ఉత్పత్తి కూడా పెరుగుతుందని సూచించారు. జిల్లాలో వరి తరువాత అధికంగా సాగయ్యే మొక్కజొన్న పంట కోసం, మెరకముడిదాంలో మొక్కజొన్న ప్రాసెసింగ్ పరిశ్రమను ఏర్పాటు కానుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ చిరుధాన్యాలను ఎక్కువగా వినియోగించే మన పాత సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను మళ్లీ ఇప్పుడు మొదలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పాలిష్ చేసిన తెల్లబియ్యం తినడం వల్ల, వివిధ రకాల జీవనశైలి వ్యాధులు ఎక్కువైపోయాయన్నారు. చిరుధాన్యాలను పెంచాలి, తినాలి, పంచాలని పిలుపునిచ్చారు. పౌర సరఫరాల సంస్థ ద్వారా చిరుధాన్యాలను పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తోందని చెప్పారు. చిరుధాన్యాలు ఎంతకాలమైనా నిలువ ఉంటాయని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా రాగి అంబలిని పంపిణీ చేయాలని కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. చిరుధాన్యాలకు కూడా మద్దతు ధరను ప్రకటించిన ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్య సమితికి చేసిన విజ్ఞప్తి మేరకు, 72 దేశాల అంగీకారంతో ఈ ఏడాదిని చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం జరిగిందని చెప్పారు. దేశంలో చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు ప్రధాని ఎంతగానో కృషి చేస్తున్నారని, ఇటీవలే చిరుధాన్యాల ఆహార పదార్థాలతో పార్లమెంటులో విందు భోజనాన్ని కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. జిల్లాలో చిరుధాన్యాలు ఎక్కువగా పండుతున్నాయని, ప్రతీఒక్కరూ వీటిని వినియోగించడంపై దృష్టి సారించాలని కోరారు. ఎంఎల్‌సి ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ మన పెద్దల ఆరోగ్యానికి చిరుధాన్యాలే కారణమని పేర్కొన్నారు. క్రమంగా వీటి వినియోగం తగ్గిపోవడం వల్ల, నేటి తరం శారీకంగా బలహీనపడిందన్నారు. చిరుధాన్యాల ప్రాచుర్యాన్ని, వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా సేంద్రీయ ఉత్పత్తులకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ డి.ప్రవీణ్ మాట్లాడుతూ ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, వీటికి ప్రాచుర్యం కల్పించేందుకు, 20 రాష్ట్రాల్లో మిల్లెట్ మహోత్సవాలను నిర్వహించనున్నామని చెప్పారు. మొదటి ఉత్సవం మధ్యప్రదేశలో జరిగిందని, దేశంలో రెండో ఉత్సవాన్ని, రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఇప్పుడు విజయనగరంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. చిరుధాన్యాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని చెప్పారు. ఎపిఎఫ్‌పిఎ సిఇఒ శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేందుకు, ప్రచార కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా నిర్వహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయని తెలిపారు. చిరుధాన్యాలను వినియోగిస్తే, వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారుతారని చెప్పారు. చిరుధాన్యాలకు ప్రభుత్వం మద్దతు ధరను పెంచిందని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే, ప్రభుత్వం సబ్సిడీని కూడా ఇస్తోందని వెల్లడించారు. ఫ్లిప్‌కార్ట్ కార్పొరేట్ రిలేషన్స్ ఆఫీసర్ గిరిధర్ మాట్లాడుతూ ఫ్లిఫ్‌కార్ట్ గ్రోసరీస్ ద్వారా చిరుధాన్యాల ఉత్పత్తులను దేశవ్యాప్తంగా మార్కెటింగ్ చేయనున్నామని వెల్లడించారు. దీనికోసం త్వరలో రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయు కూడా జరగబోతోందని చెప్పారు. దేశంలో సుమారు 40 కోట్ల మంది ఫ్లిప్‌కార్ట్‌లో రిజిష్టర్ అయి ఉన్నారని, కాబట్టి చిరుధాన్యాల ఉత్పత్తులకు మార్కెటింగ్‌కు అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్ వెంకటలక్ష్మి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం స్థాపకులు కుమారస్వామి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి త్రినాధస్వామి, ఉద్యానశాఖాధికారి జమదగ్ని, ఎడి జగన్నాధరావు, సీనియర్ సైంటిస్ట్ అనురాధ, ఎపిసిఎన్‌డి జిల్లా మేనేజర్ ఎం.ఆనందరావు, ఆకాంక్ష తదితరులతో పాటు డిఆర్‌డిఏ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రి తాగుతున్నాడని కూతురు ఆత్మహత్య



బాడంగి (ప్రభాత వార్త) : మండలంలోని జికెఆర్‌పురం గ్రామానికి చెందిన ముద్దాడ శ్రవంతి(15) తన తండ్రి మద్యానికి బానిసవడంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. గతంలో తన తండ్రి, తల్లికి గొడవకాడంతో తల్లి కుమారుడుని తీసుకుని కన్నవారింటికి వెళ్లిపోగా శ్రవంతి మాత్రం తండ్రి వద్దనే ఉండిపోయింది. అయినప్పటికీ తండ్రిలో ఎటువంటి మార్పూ రాకపోవడంతో ఈ నెల 18వ తేదీన తన ఇంట్లో చీమల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. వెంటనే ఆమెను బాడంగి పిహెచ్‌సికి అక్కడి నుంచి జిల్లా కేంద్రాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె ఆదివారం మృతి చెందింది. తల్లి ముద్దాడ పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఉమా మహేశ్వరరావు కేసు నమోదు చేశారు.

## గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన వైసీపీ ప్రభుత్వం



**నెల్లిమర్ల, జనవరి 22 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న 12,918 గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయ కుండా వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 14,15 ఆర్థిక సంఘాల నిధులు 8660 కోట్ల రూపాయలు సర్పంచ్‌ల ఖాతాలోనికి జమ చేయాలని రాజారావు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వ నిధులను వైసిపి ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నదని విమర్శించారు. గ్రామీణ ఉపాధిహామీ నిధులు పాత పద్దతిలో సర్పంచ్‌లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత మూడున్నరేళ్ళుగా పంచాయతీలకు ప్రభుత్వం నిలిపివేసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 12 డిమాండ్ల సాధనకు అఖిల పక్షాలతో 23న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం జరుగున్నదని రాజారావు వెల్లడించారు. ఈ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన బయలుదేరి వెళ్ళారు.

## రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**విజయనగరం క్రైం జనవరి 22 ప్రభాతవార్త :** విజయనగరం పట్టణంలోని మహిళా ప్రాంగణం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి ఆదివారం రైలు ప్రమాదంలో మృతి చెందాడు. సుమారు 40 సంవత్సరాలు వయస్సు కలిగిన మృతుడి ఆచూకీ ఇంకా తెలియ రాలేదు. సదరు ముతుడికి ఎడమ చేతి పైన రాజ్ అని పచ్చబొట్టు, కుడిచేతి మోచేతి మీద శివుని యొక్క త్రిశూలం సింబల్‌తో కూడిన పచ్చ బొట్టు ఉందని రైల్వే పోలీసులు పేర్కొన్నారు. మృతుడు నీలం రంగు ట్రాక్ ను, సర్ఫ్ రంగు తో కూడినటువంటి రౌండ్ నెక్ టీ షర్ట్ ధరించాడు. సదర మృతుడు యొక్క ఆచూకీ తెలిసినవారు ఫోన్9666555214, 9490617089 తెలియపరచాలని కోరారు.

## ఆంగ్ల పుస్తకాలు గ్రంథాలయాని పంపిణీ



**సంతకవిటి, జనవరి 22 ప్రభాతవార్త :** పుస్తకాల వితరణ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందరాడ పాఠశాల గ్రందాలయానికి ఆ గ్రామానికి చెందిన ఎన్నారై లెంక జగన్, లెంక శైలజ,సోమర్కలు సుమారు పది వేల రూపాయలు విలువ చెసే ఆంగ్ల పుస్తకాలను పాఠశాల ప్రదానోపాద్యాయులు కృష్ణారావు, గ్రంధాలయ ఇన్‌ఛార్జి, ఉపాధ్యాయులు దామోదరరావులకు అందజేశారు. విద్యార్దులకు ఆకర్షణీయమై చిత్రాలతో కూడిన పంచతంత్ర కథలు, భూగోళం కథలు మ్యాజిక్ పుస్తకాలు,గూష్‌బంప్ కథలు,డిస్నీ బొమ్మల కథలు,సైన్సు కు సంబంధించిన కథలు, ఆంగ్ల పదజాల పుస్తకాలు ఉన్నాయి. వీటి విద్యార్థులు విరివిగా ఉపయోగించుకొవాలని కోరారు. విద్యార్థులు హర్షాతిరేకం తెలిపారు.

## రహదారి సౌకర్యం కల్పించండి!

### మద్దువలస నిర్వాసిత గ్రామ ప్రజలు మొర!!



**వంగర, జనవరి 22 ప్రభాతవార్త :** మద్దువలస నిర్వాసిత గ్రామానికి సరైన రహదారి సౌకర్యం లేదు. గత నాలుగేళ్ళ క్రితం రోడ్డు మంజూరైనప్పటికీ నిధులు సమ స్యతో మధ్యలో రోడ్డు పనులు నిలిచి పోయి తీవ్ర ఇబ్బందులు చవిచూస్తున్నారు. అప్పట్లో మొదటి లేయర్ మెటల్ రోడ్డు పనులు పూర్తి చేసినప్పటికీ ప్రభుత్వం మారటం వలన పనుల మధ్యలో నిలిచిపోయాయి. ఆ రోడ్డు పనులు పూర్తి చేసిదెప్పుడు అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఆ గ్రామస్తులకు బయట ప్రంచానికి చేరుకోవాలంటే రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాల్సి న అవసరం ఉంది. ప్రస్తుతం రహదారి సౌకర్యం నామమాత్రంగా ఉన్నందున ప్రయాణీకులు తదితరులు నిత్యం ఇబ్బందులు పడుతు న్నామని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ గ్రామానికి చుట్టు పక్కల రహదారి సౌకర్యాలు ఉన్నాయి. కానీ పట్టువర్ధనం గ్రామానికి ఒకే ఒక్క రహదారి సౌకర్యమే ఉంది. ఉన్న రహదారిని కొత్తగా వేయాల్సి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. సరైన రోడ్డు సౌకర్యం లేక పోవటం వల్ల ఆ గ్రామస్తులకు రహదారి ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నటువంటి ఒకే ఒక్క రహదారి నిర్మించా లని 2019లో 2.30 కోట్ల రూపాయలతో పట్టువర్ధనం నుంచి భాగింపేట వరకూ రోడ్డు నిర్మాణం నకు శ్రీకారం చుట్టారు. మెటల్ రోడ్డు వరకూ సజావుగా పనులు సాగాయి. అనంతరం అప్పట్లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పనులు నిలచి పోయాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారిన తరువాతను మెటల్ ఫస్ట్‌లోయర్ వరకూ వేసిన రోడ్డు పనులకు బిల్లు చెల్లించకపోవటం వల్లనే ఆ రోడ్డు పనులు గత మూడున్నరేళ్ళుగా నిలిచి పోవటంతో నిర్వాసిత గ్రామ ప్రజలకు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

## చెట్టును ఢీకొన్న టాటా మ్యాజిక్ వాహనం

### – ఒకరు మృతి, మరో 8 మందికి గాయాలు



**వీరఘట్టం, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని తూడి గ్రామం జంక్షన్ సమీపంలో ఆది వారం టాటా మ్యాజిక్ వాహనం చెట్టును ఢీకొని శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం యరక య్యపేట గ్రామానికి చెందిన అల్లబోయిన మల్లేశ్వరరావు (40) అక్కడికక్కడే మృతి చెందగా మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఒకే కుటుంబానికి చెందిన చెందిన వీరంతా శనివారం ఒడిశా రాష్ట్రం రాయఘడలోని మజ్జి గౌరమ్మతల్లిని దర్శించుకుని ఆదివారం ఉదయం తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టాటా మ్యాజిక్ వాహనం చెట్టును బలంగా ఢీకొనడంతో వాహనం పల్టీ కొట్టింది. అదే దారిన వెళ్తున్న కొందరు వాహనాన్ని పైకి లేపి 108కు, పోలీసులకు సమా చారాన్ని అంగీకరించారు. గాయపడిన వారిని పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించామని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.హరికృష్ణ విలేకర్లుకు తెలిపారు.

## పలు గ్రామాల్లో మాజీ మంత్రి కోండ్రు పర్యటన



**వంగర, జనవరి 22 ప్రభాతవార్త :** వంగర మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో రాజాం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి కొండ్రు మురళీమోహన్ ఆదివారం పర్యటించారు. ముందుగా వంగర గ్రామంలో దేవకివాడ రాంబాబు, వరలక్ష్మి దంపతుల కుమార్తె కావ్య పుష్పా లంకరణ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం శివం గ్రామానికి చెందిన ఏనుగుతల అప్పలనాయుడు, అంబళ్ల సూరపనాయుడు ఇటీవల మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఇదే మంలం చంద్రం పేట గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త మెడక జగన్నాథం ఇటీవల మరణిం చారు. వారి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ కొల్ల అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పి.మోహనరావు, మాజీ జడ్పీటీసీ బి.వాసు దేవరావు నాయుడుడు, వంగర మండల ఎస్.సి నాయకులు మజ్జి గణపతిరావు, అరసాడ పెట్రోల్ బంకు ఓనర్ ఆ గ్రామ సర్పంచ్ ప్రతినిధి లచ్చుబుక్తు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్‌ల పదవీకాలం పొడిగింపు హర్షణీయం



**విజయనగరం (ప్రభాత వార్త) :** బీసీ కార్పొరేషన్‌ల పదవీకాలం పొడిగింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో బీసీ వర్గాలలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయనగరం నియోజక వర్గంలో ఆయా బీసీ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు ఆదివారం శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్ర స్వామిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛమిచ్చి, శాలువా కప్పి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లా డుతూ ప్రజారంజక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీల పక్షపాతి అని, తన పాదయాత్రలో బీసీలకు అన్ని విధాల న్యాయం చేస్తానని ఇచ్చిన హామీలకు అనుగుణంగా అధికారం చేపట్టిన తర్వాత బీసీలకు ప్రాధాన్యం ఇచ్చే అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు. సంక్షేమంలో 50% బీసీలకు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఆయా బీసీ కార్పొరేషన్‌ల ద్వారా బీసీ వర్గాలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయా బీసీ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తమ ధన్యవాదాలు తెలియజేశారు. తమను అన్ని విధాలా ప్రోత్సహించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల కూడా తమ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో 54 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా, బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు ప్రాధాన్య మిస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్లను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో రాష్ట్ర నాగవంశపపు కార్పొరేషన్ డైరెక్టర్ ఆవనాపు లక్ష్మణరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ రౌతు భాస్కరరెడ్డి, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్ బోగి కుసుమ కుమారి, రాష్ట్ర చాత్తద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ దాస్యం వామనాచారి, శ్రీరామమూర్తి, నాగవంశ సంఘ ప్రతినిధులు కాళ్ళ సూరిబాబు, కాళ్ళ సత్యనారాయణ, బేరి సత్యనారాయణ, అవనాపు రాజు, కాళ్ళ సునీల్, మొకర సతీష్,కాళ్ళ ఆనంద్, కాళ్ళ సుధాకర్ ఉన్నారు.

## నేటి నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



**విజయనగరం (ప్రభాత వార్త) :** 66వ అండర్17 రాష్ట్ర స్థాయి కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు నెల్లిమర్ల మండలం అలుగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే కబడ్డీ పోటీలకు ఇప్పటికే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కోర్టులు, వేదికలు సిద్ధం చేశారు. గుంటూరు, కర్నూల్, కడప, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జట్లు ఆదివారం సాయంత్రానికే చేరుకున్నాయి. మిగిలిన జట్లు సోమవారం ఉదయానికి చేరుకోనున్నాయి. పోటీల నిర్వహణకు నాలుగు కోర్టులు సిద్ధం చేశారు. సోమవారం ఉదయం జిల్లా ప్రజాప్రతినిధులు పోటీలను ప్రారంభించనున్నారు.

## నాడు-నేడు పనులకు ఎమ్మెల్యే బడ్డుకొండ శంకుస్థాన



**భోగాపురం (ప్రభాత వార్త) :** మండలంలోని అమటాం రావి వలస గ్రామ పంచాయతీ అమటాంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల్లో రూ. 65లక్షలతో ప్రారంభ కానున్న నాడు-నేడు పనులకు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ నిధులతో 5 అదనపు తరగతి గదులు నిర్మించనున్నారని చెప్పారు. ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ, పడాల భానుప్రకాశ్, వైస్ ఎంపిపి రావాడ బాబు, సవరవల్లి సర్పంచ్ ఉప్పాడ విజరు భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి పట్న తాతయ్యలు, పడాల శ్రీను, దాట్ల శ్రీను రాజు, ఉప సర్పంచ్ నడుపూరి సత్య నారాయణ నాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్లు, గాబు వెంకటరమణ, బండారు సూరిబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువగళాన్ని విజయవంతం చేయాలి



**సీతంపేట (ప్రభాత వార్త) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన యువగళాన్ని విజవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు పడాల భూదేవి కన్నెధార కొండల్లో వెలసిన ముక్కిడి పోలమ్మను వేడుకున్నారు. ఆమెతో పాటు పాలకొండ పట్టణ మహిళా నాయకులు లక్ష్మీ, దుర్గమ్మ, చిలకమ్మ కూడా ముక్కిడిపోలమ్మను దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లోకేష్ చేపడుతున్న యువగళం విజయవంతం కావాలని ప్రార్థించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా 2024లో టిడిపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ధీమ వ్యక్తం చేశారు.

## రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**వంగర జనవరి 22 (ప్రభాత వార్త) :** రెండు బైకులు ఢీ కొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... వంగర మండలం మద్దివలస గ్రామ శివారులో జరిగిన ఈ ఘటనలో కొత్తవలస గ్రామానికి చెందిన గర్భాపు అప్పయ్య అనే వ్యక్తికి తీవ్రంగా గాయాలయ్యాయి. కొన్న ఆదినారాయణ అనే వ్యక్తికి స్వల్ప గాయాలు అయ్యాయి. గర్భాపు అప్పయ్య అనే వ్యక్తి ఎం.సీతారమపురం నుండి రైస్ బ్యాగ్ పట్టుకొని ఇంటికి వస్తున్న తరుణంలో మద్దివలస గ్రామ శివారులో ఆదినారాయణ అనే వ్యక్తి వెనుక నుండి బలంగా ఢీ కొట్టడంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. సంఘటన వివరాలు 108కి తెలిసిన వెంటనే వంగర 108 సిబ్బంది ఈయంటీ జగదీష్, పైలట్ సంతోష్‌లు హుటాహుటిన స్పందించి బాధితులకు సపర్యలు చేసుకుంటూ దగ్గరలో ఉన్న రాజాంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ఎవరికి ప్రాణాపాయం లేదు.

## ఏగోటివలసలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



**సీతానగరం (ప్రభాత వార్త) :** మండలంలోని లక్ష్మీపురం సచివాలయ పరిధిలోని ఏగోటి వలసలో ఆదివారం గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎ.జోగారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురిటి రాధాకృష్ణ, ఎంపిటిసి సభ్యులు టి.సత్యవతి, ఎంపిపి బి.రమణమ్మ, శ్రీరామనాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు మామిడి బాబ్జీ, వైసిపి నాయకులు బి.చిట్టిరాజు, డి.నాగరత్నం, సర్పంచులు బి.తిరుపతిరావు, అప్పారావు, మండల నాయకులు ఈశ్వరనారాయణ, సత్యనారాయణ, కె.రత్నాకర్, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

### పాదయాత్రను అడ్డుకోవడం

## ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే



**పార్వతీపురం (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపే గొంతులు నొక్కే ప్రయత్నం జరుగుతుందని, చీకటి జీవోలతో పాదయాత్రలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులుతో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించే పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే టిడిపి శ్రేణులతో పాటు ప్రజలూ తిరగబడతారని అన్నారు. గతంలో వైఎస్ జగన్ పాదయాత్రకు బేషరుతుగా అనుమతులిచ్చి చంద్రబాబు తన గొప్పతనాన్ని చాటుకున్నారని, ఈ ప్రబుత్వంలో పాదయాత్రకు అనుమతులు అడిగితే పాల్గొనే వారి జాబితాలు ఇమ్మని నిబంధనలు పెట్టడం హాస్యాస్పదమని అన్నారు. పాదయాత్రలో పాల్గొనే వారి సంఖ్య ఎవరికైనా ముందుగా తెలుస్తుందా అని ప్రశ్నించారు. లేనిపోని సాకులు చూపి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఇంకా చచ్చిపోలేదని, ప్రజలే తిరగబడి దాన్ని పరిరక్షించుకుంటారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.వెంకటనాయుడు, ఉదయభాను, కోలా వెంకటరావు, రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి కుల బహిష్కరణ



**మెంటాడ (ప్రభాత వార్త) :** మండలంలోని రాబంద గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి కొర్రాయి కళావతి కుల బహిష్కరణకు గురయ్యారు. బాధితురాలు కళావతి ఈ అమానుషాన్ని ఆదివారం ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ఎదుట వెల్లడించి కన్నీటి పర్యంతమయ్యారు. ఆయన స్పందించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. రాబంద గ్రామంలో 30 వరకు దళిత కుటుంబాలున్నాయి. కళావతిని అదే తరగతికి చెందిన వ్యక్తి. రెండో భార్యగా వివాహం చేసుకున్నాడు. ఆయన మొదటి భార్యకు బాబు, పాప ఉన్నారు. కళావతికి ఇద్దరు కుమార్తెలు కలిగారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన.. రెండో భార్య కళావతి వద్దే ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆయనకు, మొదటి భార్యకు, ఆమె సంబంధీకులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. అవి శ్రుతిమించి బాధితురాలు కళావతిని చుట్టుముట్టాయి. మొదటి భార్య, ఆమె కుటుంబీకులు కళావతి పట్ల కఠిన నిర్ణయం తీసుకున్నారు. దళిత నాయకులతో మాట్లాడి ఆమెను కులం నుంచి బహిష్కరించినట్టు ప్రకటించారు. ఆరు నెలల క్రితమే ఈ అమానవీయ ఉదంతం చోటుచేసుకుంది. దళితురాలైన ఆశా కార్యకర్తను కూడా వారు బెదిరించినా ఆమె మానవతా దృక్పథంతో కళావతి భర్తకు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామంలోని ఇతర సామాజిక తరగతుల వారిని కూడా అడ్డుకోవాలని చూసినా వారు పట్టించుకోకుండా కళావతి కుటుంబానికి సాయపడుతున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తను దృష్టిలో ఉంచుకుని కళావతి కష్టాలను దిగమింగుకుంటూ వస్తున్నారు తప్ప ఎక్కడా ఫిర్యాదు చేయలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో కళావతి ఆదివారం పొరుగు గ్రామమైన మీసాలపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి రాజన్నదొరను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. దీనిపై తాను మాట్లాడతానని ఆమెకు ధైర్యం చెప్పారు. కొంత ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎంపిపి కుల బహిష్కరణ ఉదంతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ విషయాన్ని పలువురు ఖండిస్తున్నారు. ఈ అనాగరిక నిర్ణయంపై ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. కళావతి కుటుంబానికి న్యాయం కోసం పోరాడుతామని ఆ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు. ఈ విషయమై తమకు ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదూ అందలేదని పోలీసులు తెలిపారు.


## అథ్లెటిక్స్‌లో జిల్లా విద్యార్థులకు పతకాల పంట



**విజయనగరం (ప్రభాత వార్త) :** ఈ నెల 20, 21 తేదీలలో శ్రీకాకుళంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన 66వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలలో విజయనగరం జిల్లా విద్యార్థులు 28 పతకాలు సాధించారు. అందులో 5 బంగారు, 15 రజత, 8 కాంస్య పతకాలు ఉన్నాయి. పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్, మేనేజర్లను డిఇఒ లింగేశ్వరరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఎల్‌వి రమణ, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అభినందించారు.

## ప్రతి ఇంటికి ఇంటెర్నెట్ సౌకర్యం అందించడమే లక్ష్యం

### ఎ.పి.ఎస్.ఎఫ్.ఎల్.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిల్లా జగన్మోహనరావు




**విజయనగరం (ప్రభాత వార్త) :** ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌఖర్యం అందించడమే లక్ష్యంగా పని చేయాలని ఎ.పి.ఫైబర్ ఎక్జిక్యూటివ్ డైరక్టర్ పిళ్లా జగన్మోహనరావు అన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీ ఫైబర్ కేబుల్ ఆపరేటర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీ ఫైబర్ గ్రిడ్‌ను మరింత విస్తృతం చేసి, పటిష్టం చేసామన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి ఫైబర్ లైన్‌లు వేసామని, అక్కడ ఆప్టికల్ లైన్ ట్రాన్సిమిటర్‌లను అమర్చనున్నట్టు తెలిపారు. దీనివలన మారు మూల గ్రామీణ ప్రాంతంలోని గ్రామ సచివాలయాలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, స్కూల్స్ కి, ఆస్పత్రిలకు, ఆయా గ్రామాల్లోని ఇళ్లకు ఇంటర్నెట్ సౌఖర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. ఇళ్లకు ఇంటర్నెట్ కనక్షన్ నెలకు కనిష్టంగా 190 రూపాయిల నుండి వివిద ప్యాక్‌లలో అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్రంలో ఏపీ ఫైబర్ మాత్రమే టి.వి.ఛానల్స్, ఇంటర్నెట్, టెలిఫోన్ సౌఖర్యాలతో కూడిని ట్రిపుల్ ప్లే సర్వీసులను అత్యంత నాణ్యంగా అందిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో 80 లక్షల ఇళ్లకు సర్వీసులు అందివ్వడానికి లక్ష్యం ఏర్పరుచుకున్నామన్నారు. ఇందుకు కావలసిన సెట్ టాప్ బాక్స్ లు, ఇతర పరికరాలు సంస్థ సమకూర్చుతోందన్నారు. ప్రబుత్వ లక్ష్యం నెరవేర్చడానికి క్షేత్ర స్థాయిలో ఉన్న కేబుల్ ఆపరేటర్‌లు సహకరించి, ప్రబుత్వరంగ సంస్థ అయిన ఏపీ ఫైబర్ సేవలను విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా కేబుల్ ఆపరేటర్‌లు నెట్ వర్క్‌లో ఎదరువుతున్న బిల్లింగ్ సమస్యలు, సాంకేతిక సమస్యలు, నెట్ వర్క్ విస్తరణకు కావలసిన పరికరాలు అవశ్యకతను ఇ.డి. జగన్మోహనరావు దృష్టికి తీసుకువెళ్లారు. కేబుల్ ఆపరేటర్‌ల సమస్యలు పరిష్కరించి, సూచనలు పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా మార్కెటింగ్ మేనేజర్ పిళ్ళా సతీష్, టెక్నికల్ మేనేజర్ షణ్ముఖ్ ఎంటర్‌ప్రైసెస్ మేనేజర్ సాయి, బిల్లింగు మేనేజర్ రాంశ్రీనివాస్, ఫైబర్ ఇంచార్జి జనార్దన్, ఎంటర్‌ప్రైసెస్ చంద్రశేఖర్, రవి, రమేష్ తదితర ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ జిల్లా స్టాఫ్‌తో పాటు జిల్లా నలుమూలల నుండి వచ్చిన కేబుల్ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

## కొర్నిలో వెయ్యి మందికి అన్న సమారాధన

గార, జనవరి 22 ప్రభాతవార్త



షిర్డిసాయి వార్షికోత్సవం సందర్భంగా కొర్నిలోని సాయిమందిరం వద్ద వెయ్యి మందికి అన్న ప్రసాదాలు అందించారు. తొలుత సాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. ఆ తర్వాత సాయి ప్రతిమను చమళ్ల రమణమ్మ ఆధ్వర్యంలో ఊరేగించారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహించారు. పై కార్యక్రమంలో సర్పంచ్ గోవిందరాజులు, పండి మల్లేశ్వరరావు, ప్రగడ గణపతిరావు, కోరాడ శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పశువులతో నష్టపోతున్న రైతులు

సోంపేట, జనవరి 22 ప్రభాతవార్త



సోంపేట మండలం జింకిభద్ర గ్రామపంచాయతీ, జింకిభద్ర గ్రామంలో రైతులు పండిస్తున్న టమాటా పంటలను సోంపేట పట్టణంకు చెందిన ఆవులు, గేదెలు పంటలను నాశనం చేసి రైతులకు తీవ్ర నష్టం జరగడం వల్ల వారి యొక్క ఆవేదన అర్థం చేసుకుని రైతుల కోసం సోంపేట పంచాయతీ సర్పంచ్‌తో కలిసి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ జరిపి రైతులకు న్యాయం చేస్తామని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ దాసుతో సర్పంచ్ ప్రతినిధి తామాడ చంద్రశేఖర్, పాతిన బైరాగి, తెలుకల బాబూరావు, గ్రామ రైతులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన ఎంపీపీ

సోంపేట, జనవరి 22 ప్రభాతవార్త



మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీలో గల రంగోయి భీమారావు, బారువ మేజర్ పంచాయతీలో గల రామచంద్ర పాణిగ్రాహి ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మరణించినందున వాళ్ల కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాడ సానుభూతిని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు తెలిపారు. ఈయనతో పాటు జింకిభద్ర సర్పంచ్ ప్రతినిధి తామాడ శేఖర్, బారువ సర్పంచ్ ఎర్ర రజిని, బిఆర్‌సిపురం సర్పంచ్ బుద్దాన శ్రీకృష్ణ, గుర్రాల శ్రీను, భువనేశ్వర్ పాణిగ్రాహి, బాబూరావు, భీమారావు, షణ్ముఖరావు, లక్ష్మణరావు, రవి, వార్డు మెంబర్లు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సంఘీభావం

పలాస, జనవరి 22 ప్రభాతవార్త



గ్రామీణ నీటి సరఫరా ఔట్‌సోర్సింగ్ కార్మికులు 24 నెలలుగా జీతాలు అందక నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా కార్మికుల సమస్యలు విని వారికి మద్దతుగా మాజీ మంత్రి, పలాస శాసనసభ్యులు గౌతు శ్యామసుందర శివాజీ, పలాస మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వజ్జ బాబూరావు, బావన దుర్యోధన, బమ్మిడి కర్రయ్య, లబ్బ రుద్రయ్య, తమ్మినేని గంగారాం, రాజశేఖర్ తలగాన మరియు తామాడ ధర్మారావులు వెళ్లి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది.

## ఆత్మీయ సమ్మేళనం



మందస, జనవరి 22 ప్రభాతవార్త

మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.ఆర్.పురంలో 1979-80 సంవత్సరం బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులందరూ పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వివిధ ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగస్తులు వ్యక్తిగత పరిచయాలు చేసుకున్నారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎర్రన్నాయుడు మాట్లాడుతూ ఇది అపూర్వ కలయిక అని అన్నాడు. బ్యాచ్‌లో మరణించిన సుమారు 13 మందికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భోజనాలు చేసి రిటైర్డ్ ఉద్యోగస్తులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, దండుగోపాలపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన (1993-94) బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమం పూర్వ విద్యార్థి ధర్మవరపు పుల్లారావు ఆధ్వర్యంలో జరిగింది. 30 ఏళ్ల తర్వాత కలుసుకున్న వీరంతా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు చదువులు చెప్పిన గురువులు పంగ అప్పారావు, పొన్నాడ అప్పారావు, సనపల మల్లేశ్వరరావు, వైకుంఠరావు మాస్టారులకు శాలువాలు కప్పి సన్మానించి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై లాంటి దూర ప్రాంతాల నుంచి కూడాపూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఆటపాటలు, విందు భోజనాలతో పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా మారింది. తమ సహచరులు ఎవరైనా పేదరికంలో ఉంటే అలాంటి వారి పిల్లల పెళ్లిళ్లకు, పిల్లల చదువులకు, ఆరోగ్య ఖర్చులకు అందరూ కలిసి చందాలు వేసుకుని ఆదుకుందామని ఏకగ్రీవంగా పూర్వ విద్యార్థులంతా తీర్మానించారు.

## బాధితురాలికి స్పందన ఫౌండేషన్ సాయం

సంతబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి పంచాయతీలో గల శివరాంపురం గ్రామానికి చెందిన గొరకల ఉత్తరమ్మ అనే బాధితురాలుకి ఆదివారం స్పందన ఫౌండేషన్ పది వేలు ఆర్థిక సాయం అందించారు. రహదారి ప్రమాదానికి గురైన ఈమె వెన్నెముకకు తీవ్ర గాయం కావడంతో గత మూడు నెలలుగా మంచానికే పరిమితం అయ్యింది. తనకున్న ఒకానొక కుమారుని పోషించుకోలేని స్థితిలో తనకు వైద్యం చేయించుకోలేని స్థితిలో దయనీయ స్థితిలో ఉండి స్పందన ఫౌండేషన్ సాయం కోరగా ఫౌండేషన్ సభ్యులు బాధితురాలుని పరామర్శించి వారి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ పండ్లు మరియు వైద్య ఖర్చులకు తక్షణ సాయంగా 10వేల రూపాయలు సాయం అందించారు. అలాగే బాధితురాలు కుమారుడు చదివితే బాధ్యత మేమిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే మరికొంత మంది దాతలు ఈ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్పందన ఫౌండేషన్ అధ్యక్షులు షణ్ముఖరావు, సిమ్మన్న, శివారెడ్డి, జైరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కలయిక

సారవకోట, జనవరి 22 ప్రభాతవార్త



సారవకోట జెడ్పీహెచ్ స్కూల్లో 1978లో చదివిన పదవ తరగతి పూర్వవిద్యార్థుల కలయిక ఆదివారం జరిగింది. అప్పటి ఉపాధ్యాయులు బి.శ్రీరాములునాయుడు, బొటాజా శ్రీరాములు, పొన్నాడ బైరాగి, జి.అప్పారావు, సిమ్మ జగన్నాధరావు, స్కూల్ అసిస్టెంట్ కె.ఎస్.ప్రకాశరావులను సన్మానించారు. ఈ బ్యాచ్‌లో 52 మందికి గాను 12 మంది పరమపదించగా మిగిలిన 40లో 35 మంది హాజరయ్యారు.

## సహజ వనరులతో కషాయాలు తయారీ

ఆమదాలవలస, జనవరి 22 ప్రభాతవార్త



శ్రీకాకుళం మండలం నైర గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలోరైతులు మొక్కజొన్న పంటకు అగ్నిఅస్త్రం కషాయాన్ని రైతుభరోసా కేంద్రం వద్ద తయారు చేసుకున్నారు. ముఖ్యంగా ఈ కషాయం తయారీలో రైతులకి ఏ విధమైన ఖర్చు ఉండదు. ఈ కషాయాన్ని పంటపై పిచికారి చేయడం వలన పంటను ఆశించే గొంగలిపురుగులు మరియు కాండం తొలుచు పెద్ద పురుగులు నివారణ అవుతాయి. సేంద్రియ ఎరువులు పురుగు మందులకి అయ్యే పెట్టుబడి ఖర్చు ఈ ప్రకృతి సేద్య విధానంలో తయారు చేసిన కషాయాలను ఉపయోగించడం వలన పంట పెట్టుబడి తగ్గి దిగుబడి పెరుగుతుంది మరియు ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడం చాలా సులభతరం అని ఈ సహజ సేద్యపద్ధతితో రైతులందరూ పంటలను పండించాలని రైతులకు సిబ్బంది ఈశ్వర్, ఢిల్లేశ్వరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ పల్లవి, కర్రి కృష్ణమోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలోవోక్స్‌వేగన్ సేల్స్, సర్వీస్ టచ్‌పాయింట్

సరుబుజ్జిలి, జనవరి 22 ప్రభాతవార్త

రాజమండ్రి నగరంలో నూతన 3ఎస్ (సేల్స్ సర్వీస్, స్పేర్స్) సదుపాయాలతో వినియోగదారులకు సమగ్రమైన టచ్ పాయింట్ సెంటర్‌ను ప్రారంభించినట్లు వోక్స్ వేగన్ పాసెంజర్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. ఎస్‌యువీడబ్ల్యు టైగన్ మాడల్‌నే ఆకట్టుకునే ఉత్పాదకశీల వర్చుస్, అంతర్జాతీయంగా అత్యుత్తమ సెల్లర్‌గా నిలిచిన టిగున్‌ను బెల్జాపిత భారతీయ వినియోగదారుల కోసం షోరూంలో మూడు కార్ల డిస్ప్లే ఏరియాతో వోక్స్ వేగన్ ప్రదర్శిస్తుందన్నారు. ఈ టచ్ పాయింట్ ప్రారంభంతో ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత అందుబాటు ధరల్లోనే బ్రాండ్‌గా నిలిచినందుకు వోక్స్‌వేగన్ ఇండియాకు రాష్ట్రంలో మొత్తం మీద 8 టచ్ పాయింట్లు ఉన్నాయన్నారు. రాజమండ్రిలో ఎన్‌హెచ్ 16, ఓఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్ వెనుక ఈ నూతన 3ఎస్ సదుపాయాన్ని వోక్స్ వేగన్ డీలర్ పార్టనర్ పార్వోమోటి నేతృత్వంలో నిర్వహించనున్నారని చెప్పారు.

## రేపటి ప్రయోజనం ఫౌండేషన్ ఆర్థిక సాయం

ఆమదాలవలస, జనవరి 22 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం ఐజె నాయుడు కాలనీకి చెందిన కాయల కాళీదాసు గత కొంత కాలంగా గెయింట్ సెల్ క్యాన్సర్ అనే వ్యాధితో బాధ పడుతున్నాడు. సరుబుజ్జిలి మండలం రేపటి ప్రయోజనం ఫౌండేషన్ వారు రూ.10వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇందులో ఆర్‌పి ఫౌండేషన్ సభ్యులు పేడాడ రామ్మో హనరావు (ఆమదాలవలస నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జ్) మరియు భార్గవ్, లంకలపల్లి సురేష్, రమేష్, పైడి మురళీమోహన్, సతీష్. సురేష్, గణేష్, మణి, రాధాకృష్ణ పాల్గొని ఈ విరాళం అందజేయడం జరిగింది.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం



మందస, జనవరి 22 ప్రభాతవార్త

ఎన్నో ఏళ్ల నుంచి ఉద్దానం ప్రాంతంలో జీవనాధారమైన కొబ్బరి, జీడి పంట పండిస్తున్న రైతన్నల సమస్యలకి అండగా ఉండాలని మూడు మండలాల్లోని వివిధ రైతాంగ కమిటీలన్నీ పోరాటాల పురిటిగెడ్డ పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో ఏకమైన ఒక నూతన రైతాంగ కమిటీ ఏర్పాటు సందర్భంగా మందస మండల రైతాంగ కమిటీ సభ్యునిగా డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన యూనివర్శిటీ బోర్డ్ మెంబర్‌గా నామినేటెడ్ బత్తిని లక్ష్మణ్‌ని ఆహ్వానించారు. లక్ష్మణ్ మాట్లాడుతూ జీడి కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం సిద్ధం ఉందని అన్నారు. మంత్రి అప్పలరాజు ప్రత్యేక ప్రణాళికలతో ఉద్దానం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ కూలీలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఇంటెల్‌కోర్ ప్రాసెసర్ శక్తితో లెనెవో ల్యాప్‌టాప్

ఎల్.ఎన్.పేట, జనవరి 22 ప్రభాతవార్త

అంతర్జాతీయంగా సాంకేతిక అగ్రగామి సంస్థ లెనెవో నేడు దేశంలో మొట్టమొదటిసారిగా అత్యాధునిక 13వ తరపు ఇంటెల్‌కోర్ ప్రాసెసర్స్‌తో తీర్చిదిద్దిన ల్యాప్‌టాప్‌ను విడుదల చేసింది. ప్రీమియం లెనెవో యోగా 9ఐను వైవిధ్యత కోసం తీర్చిదిద్దారు. దీనిలో ఇంటెల్ యొక్క అత్యాధునిక ప్రసెసర్లు ఉన్నాయి. ఇది హైబ్రిడ్ ఆర్కిటెక్చర్ పనితీరుపై ఆధారపడి అత్యంత ఆకర్షణీయమైన పనితీరును అందిస్తుంది. ఇంటెల్ ఇవో ప్లాట్‌ఫామ్‌తో కూడిన ఈ ల్యాప్‌టాప్ ప్రీమియం మొబైల్ అనుభవాలను సృజనాత్మకంగా అందించేలా తీర్చిదిద్దారు. అదే సమయంలో ఇది సిస్టమ్ బ్యాటరీ లైఫ్, స్పందన లేదా కనెక్టివిటీపై ప్రభావాన్ని ఇది తగ్గిస్తుంది. ఆకర్షణీయమైన డిజైన్ మరియు సాటి లేని వినోదం అతి సన్నటి మరియు తేలికపాటి కన్వర్టబుల్ ల్యాప్‌టాప్ లెనెవో యోగా 9ఐ. దీనిని సౌకర్యం కోసం అత్యంత ఆకర్షణీయమంగా డిజైన్ చేశారు.

## కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు పెయింటింగ్ పోటీలు

ఆమదాలవలస, జనవరి 22 ప్రభాతవార్త




విద్యార్థుల సృజనాత్మక వ్యక్తీకరణలను ప్రోత్సహించడానికి కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఈ నెల 23వ తేదీ సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితంపై విద్యార్థులలో స్ఫూర్తి నింపేందుకు వారిలో దేశభక్తి నింపేందుకు ఆయన జయంతి రోజున పరాక్రమ దివస్‌గా పాటిస్తున్నారు. అదే సమయంలో విద్యార్థులలో పరీక్షల ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఒక ప్రత్యేక చొరవతో దేశవ్యాప్తంగా 500 వేర్వేరు కేంద్రీయ విద్యాలయాల్లో పెయింటింగ్ పోటీ నిర్వహించబడుతోంది. ఈ పోటీలు శ్రీకాకుళం కేంద్రీయ విద్యాలయంలో నిర్వహిస్తున్నట్లు మరియు 100 మంది విద్యార్థులు పాల్గొనబోతున్నట్లు స్థానిక కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ కె.శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థూలంగా జిల్లాలోని స్టేట్‌బోర్డ్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, నవోదయ పాఠశాల మరియు కేంద్రీయ విద్యాలయ అన్ని కలిపి పదేసి మంది విద్యార్థులు చొప్పున ఈ పోటీల్లో పాల్గొంటారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు స్వాతంత్ర్య సమర యోధుల పుస్తకాలు మరియు సర్టిఫికేట్లు అందజేస్తామని ప్రిన్సిపాల్ కె.శంకరయ్య తెలిపారు.

## సీతయ్య ఫౌండేషన్‌కు రోటరీ సహాయం

కంచిలి, జనవరి 22 ప్రభాతవార్త



కంచిలి మండలం మండపల్లి దగ్గరలో గల సీతయ్య ఫౌండేషన్‌కు రోటరీక్లబ్ సహాయం అందజేసింది. ఉద్దానం ప్రాంత నిరుపేద ప్రజల వైద్య సహాయార్థం నిర్మిస్తున్న ప్రాజెక్టుకు రోటరీ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు రోటరీ తరపున సహాయాన్ని అందజేస్తామని చెప్పారు. అలాగే సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమం సందర్శించారు. అంతే గాక మెడికల్ ప్రాజెక్టుకు కవిటి కొత్తూరు గ్రామానికి చెందిన పూడి రామారావు కూడా ఆర్థిక సహాయం అందజేస్తానని తెలియజేశారు. వీరికి సీతయ్య పౌండేషన్ అభినందనలు తెలిపారు.

## కొత్తమ్మతల్లి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులుగా 'బాడాన'

కోటబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మతల్లి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితునిగా మండలంలోని దంత గ్రామానికి చెందిన బాడాన గోవిందరావు 2వ సారి నియమింపబడ్డారు. ఈ మేరకు మెంబర్ సెక్రటరీ ధర్మాదాయ శాఖ విజయవాడ వారి నుంచి ఉత్తర్వులు అందాయి. ఈయన పదవీకాలం ధర్మకర్తల మండలి ట్రస్టు బోర్డు పదవీ కాలం వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అమ్మవారి ఆలయం అభివృద్ధి కొరకు 2వసారి ప్రత్యేక ఆహ్వానితునిగా నియమించి ఉత్తర్వులు ఇచ్చినందుకు గాను ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్‌కు నరసన్నపేట నియోజకవర్గం సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గొండు మురళికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వెలమల కుమార్, చల్ల తిరుపతిరావు, తదితరులు గోవిందరావు పదవి పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ప్రశాంతంగా రాత పరీక్ష

కోటబొమ్మాళి, జనవరి 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ల రాత పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు ఎస్సై షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 మంది అభ్యర్థులు పరీక్షలు రాయగా వంశధార ప్రైవేటు జూనియర్ కళాశాలలో 240మంది, డిగ్రీ కళాశాలలో 240మంది పరీక్షలు రాసారన్నారు. అలాగే విక్టరీ ప్రైవేటు జూనియర్ కళాశాలలో 288 మంది అభ్యర్థులకు గాను ఒక అభ్యర్థి 10 నిమిషాలు లేటుగా వచ్చినందున పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదని ఆయన తెలిపారు.

## అడ్డంగిలో 104 మొబైల్ మెగా మెడికల్ క్యాంప్

కొత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త



కొత్తూరు మండలం గొట్టిపల్లి గ్రామ పంచా యతీలోనే ఎత్తయిన కొండ ప్రాంతం అడ్డంగి గ్రామంలో 104 మొబైల్ మెడికల్ క్లీనిక్ ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవే శపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెగా మెడికల్ క్యాంపుకు గొట్టిపల్లి చుట్టుప్రక్కల గిరిజన తండాలకు చెందిన ఆదివాసీలు పెద్దఎత్తున పోటెత్తారు. మెడికల్ క్యాంపుకు హాజరైన వారందరికీ బి.పి, షుగర్, ఈసిజీ, హెచ్‌బి, పరీక్షలు జరిపి వారిలో సుమారు 125 మంది ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారందరికీ మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది. వీరితో పాటు 15 మంది గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. దీంతో పాటు అడ్డంగి గ్రామ ప్రజలకు గుట్కా, బీడీ, పొగ త్రాగడం వలన కలిగే నష్టాలను మద్యపానం వలన కలిగే అనర్థాలు, నష్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో హిరమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి సాయి గీత, సిబ్బంది, 104 ఎంఎంసి సిబ్బంది, డీఈఓ ధర్మాన కిరణ్ సిబ్బందితో పాటు మరియు అడ్డంగి గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలస్థాయి ప్రతిభా పరీక్ష

కొత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త



ఈ నెల 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తూరు మండలంలోని పారాపురం ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 5వ తరగతి విద్యార్థులకు ఆదివారం మండల స్థాయి ప్రతిభా పరీక్ష (మండల్ లెవల్ టాలెంట్ టెస్ట్) నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌ను ఓఎంఆర్ విధానంలో జరిపినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రతిభా పరీక్షలో మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలల నుంచి 126 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రతిభా పరీక్షలో పిహెచ్ హస్వంత్ (పారాపురం) 68 మార్కులతో ప్రథమస్థానంలో నిలవగా 66 మార్కులతో ముగ్గురు విద్యార్థులు బి.జ్యోత్స్న (మెట్టూరు), జి.దినేష్ (గులివిందలపేట), బి.సాయి సాద్విక్ (పారాపురం) ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎంతో పారదర్శకంగా నిర్వహించిన ప్రతిభా పరీక్ష పేపర్లను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, సర్పంచ్ కుంచాల రత్నం పారాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ కొమనాపల్లి మోహిని, వైస్‌చైర్మన్ యందవ రవికుమార్, మండలంలోని మిగిలిన పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో సీల్ తీసి ప్రదర్శించిన అనంతరం విద్యార్థులకు ప్రశ్నావళిపత్రం ఇవ్వడమైంది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, సర్పంచ్ కుంచాల రత్నం, పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు, పాఠశాల సిబ్బంది, పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## సీతారాంపల్లి గ్రామంలో గడపగడపకు

పాతపట్నం, జనవరి 22 ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం బూర్గం సెగ్మెంట్ పరిధిలో సీతారాం పల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. అలాగే జగనన్న సంక్షేమపథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందజేస్తున్నామని అన్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో అర్హులైన లబ్ధిదారులకు అందకపోతే సచివాలయంలో ధరఖాస్తులుచేసుకుని తన దృష్టికి తెస్తే తక్షణం పరిష్కరించి అదే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం మనందరి ప్రభుత్వమని కొనియాడారు. గడపగడపకు కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువై ప్రజలతో మమేకమై ప్రజల మధ్య ఉండడం ఆనందంగా ఉందని తెలిపారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## రెండేళ్లుగా జీతాలు లేక అవస్థలు పడుతున్న మెగా వాటర్‌సప్లయ్ వర్కర్స్

కొత్తూరు, జనవరి 22 ప్రభాతవార్త




గడచిన రెండేళ్లుగా జీతాలు లేక కుటుంబాలతో రోడ్డున పడ్డామని కొత్తూరు మండలానికి చెందిన మండలంలోని మెగా వాటర్ సప్లయ్ పంపు వాల్ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మెగా వాటర్ సప్లయ్ మండల సూపర్‌వైజర్ చల్లా ఆనందరావు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో మా ప్రాణాలు సైతం పణంగా పెట్టి గ్రామాలకు వెళ్లి ప్రజలకు తాగునీరు అంతరాయం కలగకుండా మంచినీరు కొరత లేకుండా ఏ ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు రానీయకుండా బాధ్యతగా పని చేసినందుకు ప్రభుత్వం మాపై మొండి వైఖరి చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై గ్రామసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు దగ్గరికి వెళ్లి మా కష్టాలు విన్నవించినా వినే నాధులే లేరన్నారు. ఎంత మందికి అర్జీలు చేస్తున్నా ఏ ఒక్కరూ మాకు న్యాయం చేయుటకు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. నాటి నుంచి నేటి వరకు మా కుటుంబాలకు అప్పులతో నెట్టి కొస్తున్నామని తమ గోడు వినిపించారు. రెండేళ్లుగా ప్రజలకు సేవ చేస్తున్న మా పట్ల ప్రభుత్వం మాకు ఇచ్చిన గుర్తింపు ఇదేనా అని సూటిగా ప్రశ్నించారు. కావున జనవరి 20వ తేదీ నుంచి జిల్లా యూనియన్ పిలుపు మేరకు మా ఆధీనంలో ఉన్న ఏ గ్రామానికి మంచినీరు అందించుటకు వీలు లేకుండా మేమంతా ఐక్యతతో బంద్ ప్రకటిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మా జీతాలు తక్షణమే చెల్లించి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈఎఫ్ మరియు పిఎఫ్‌తో సత్కరించి మా సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్ చల్లా ఆనందరావు, నివగాం గ్రామ పంప్ ఆపరేటర్ కలగాటి సురేష్, వసప గ్రామ పంప్ ఆపరేటర్ బుచ్చి భాస్కరరావు, పారాపురం గ్రామ ఆపరేటర్ గేదెల శ్రీను, వాలు ఆపరేటర్లు వండాన గణపతిరావు, గేదెల రాజు తదితరులు పాల్గొన్నారు.˜త్తూరు 3:

## పెద్దకోట గ్రామదేవత ఉత్సవాల్లో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, జనవరి 22 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం ఎల్ఎన్‌పేట మండలం పెద్దకోట గ్రామప్రజలు ఆహ్వానం మేరకు విచ్చేసిన టీడీపీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావును టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎఎంసి చైర్మన్ కాగాన మన్మధరావు గజమాల వేసి స్వాగతించి సాలువతో సత్కరించారు. అనంతరం కాగాన మన్మధరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరుపేదలకు అండగా ఉంటూ గ్రామ గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టలకు పని చేస్తూ, ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న మామిడి గోవిందరావుతో ప్రయాణం చేస్తామని తెలిపారు. ఆయనలాంటి నాయకుడు నియోజకవర్గానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం కోటదుర్గమ్మ గ్రామదేవత ఉత్సవాలలో మామిడి గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు కోటదుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని అందరు కూడా ఆయురారోగ్యాలతో బాగుండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పెద్దకోట గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ యువసేన సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మోహనరావకు భరోసాగా మాతృమూర్తి సంఘం



కవిటి, జనవరి22ప్రభాతవార్త:

మండలం బొ గొనపపుట్టుగ గ్రామానికి చెందిన మల్లారపు మోహనరావుకు భరోసాగా కుసుంపురం గ్రామా నికి చెందిన మాతృమూర్తి యువజనసేవాసంఘం నిలిచింది. ఈమేరకు ఆదివారంనాడు యువజన సేవా సంఘం అధ్యక్షులు నాగు,కార్యదర్శి సురేష్, రామ క్రిష్ణ,రమేష్, కేశవరావులు బొ గొనపపుట్టుగ గ్రామానికి రైలు ప్రమాద బాధితుడు మోహనరావుకు 4500రూపాయిల నగదుతోపాటు నెలకు సరిపడే నిత్యావసర వస్తు వులను ఆ కుటంబానికి అందించి ఆదుకున్నారు.దీంతో ఆకుటుంబం మాతృమూర్తి యువజనసేవాసంఘంవారికి తమ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భముగా నాగు మాట్లాడుతూ ఈ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు

## పేదలకు అండగా నర్తు చారిటబుల్ ట్రస్ట్

కవిటి, జనవరి22ప్రభాతవార్త:



పేదలకు అండగా నర్తు రామారావు చారిటబుల్ ట్రస్ట్ నిలుస్తుంది.ఈమేరకు ఆదివారంనాడు కవిటిమండలంకే ంద్రంలో నర్తు స్వగృహం ప్రాంగణంలో చిన్న,పెద్ద కర్రివానిపాలెం గ్రామాల్లో నివసిస్తున్న నిరుపేదలకు దుప్పట్లు అలానే బియ్యం పంపిణీ చేసే కార్యక్రమము జరిగింది.ఈ కార్యక్రమములో గ్రీన్ అండ్‌భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు,ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్,మాజీ ఎంపిపి పిఎం తిలక్,ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన,వైసిపి నేతలు బెందాళం రమణమూర్తి,కర్రి శేషయ్యలతోపాటు పలువురు వైసిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెజ్జిపుట్టుగలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు



కవిటి, జనవరి22ప్రభాతవార్త:

మండలం బెజ్జిపుట్టుగ గ్రామములో శ్రీచక్రధరయువజనసంఘం అద్వర్యలో జనవరి24వతేదీనుంచి25వతేదీ వరకు జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు పొందల మురళీక్రిష్ణ ఒక ప్రకటనలో తెలుపుతూ ఆదివారంనాడు కరపత్రాన్ని విడుదల చేసారు.ఈ పోటీల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతుల తోపాటు ఉత్తమ ప్రతిభ కనబరిచనవారికి ప్రత్యేక బహుమతులు అందిస్తున్నట్లు తెలిపారు.ఆదివారంనాడు కరపత్రాలు విడుదల చేసినవారిలో మాజీ జెడ్‌పిటిసి పొందల క్రిష్ణారావు,సర్పంచ్ ఎస్‌పి నారాయణస్వామి,పి జానకిరామయ్య,జి ప్రశాంత్,ఎస్ సుధాకరరావు,ఎస్‌పి ప్రవీణ్,గుర్రాల దివాకర్,మధన్, విజయరామరాజులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ పదవీ కాలం పొడిగింపు

ఇచ్ఛాపురం, జనవరి 22 ప్రభాతవార్త




రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావురెడ్డి పదవీకాలం మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో 56 బిసి కులాలకు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ కాగా గత ఏడాది డిసెంబర్ 15తో వీరి పదవీకాలం ముగియడంతో తాజాగా మరో రెండేళ్ల పాటు పొడిగిస్తూ 2024 డిసెంబర్ 15 వరకు ఉత్తర్వులు విడుదల చేశారు. డైరెక్టర్లుగా సీరపు అప్పలరెడ్డి, బోర సుభాషిణి, కె.రాంబాబు, ఉప్పాడ కోటారెడ్డి, జి.భాగ్యలక్ష్మి, రౌతు భాస్కరరావు, పిట్ట పావని, చల్ల కృష్ణవేణి, కె.భానుప్రకాష్‌రెడ్డి, సుగ్గు రాజకుమారిలను నియమించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపి విజయసాయిరెడ్డి, రాష్ట్ర మంత్రులు బొత్స సత్యన్నారాయణ, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, స్పీకర్‌తమ్మినేని సీతారాం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం తనకు అందించిన బాధ్యతతో మరింత ఉత్సాహంగా పని చేసి రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తానని అన్నారు.



ఆట

# ఐసిసిర్యాంకుల్లో టీమిండియా దూకుడు!

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్ జట్టుపై వరుసగా రెండు వన్డేలు గెలిచిన టీమిండియా ఐసిసి ర్యాంకుల పరంగాకూడా దూసుకుపోతోంది. సిరీస్‌ను కోల్పోయిన కివీస్ వన్డేల్లో రెండోస్థానానికి పడిపోయింది. తాజాగా ఐసిసి విడుదలచేసిన ర్యాంకింగ్స్‌లో భారత్‌మూడోస్థానానికి ఎగబాకింది. ప్రస్తుతం ఇంగ్లండ్ 113 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటే కివీస్, భారత్‌లు కూడా 113 పాయింట్లతో సమంగా ఉన్నప్పటికీ కొద్దిపాటి తేడాతో రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి. ఆస్ట్రేలియా 112, పాకిస్థాన్ 106 పాయింట్లతో టాప్ ఐదుస్థానాల్లో ఉన్నాయి. భారత్‌కివీస్ రెండో వన్డేకుముందు న్యూజిలాండ్ 115 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండేది. భారత్ 111 పాయింట్లతో ఐదోస్థానంలోకొనసాగేది. అయితే కివీస్ ఓడిపోవడం భారత్ విజయం సాధించడంతో ఇంగ్లండ్‌కు కలిసొచ్చింది. కివీస్‌ఖాతాలో రెండుపాయింట్లు కోతపడగా టీమిండియాకి 2పాయింట్లు అదనంగా యాడ్ అయ్యాయి. దీనితో భారత్‌మూడోస్థానంలోకి దూసుకువచ్చింది. కివీస్‌రెండోస్థానంలోకి పడిపోయింది. 24వ తేదీ జరిగే చివరి వన్డేలోనూ టీమిండియా విజయంసాధిస్తే అగ్రస్థానంలోకి దూసుకువెళుతుంది. అలాగే వచ్చేనెలలో ఆస్ట్రేలియాతోజరిగే నాలుగు టెస్టులసిరీస్‌నూ భారత్ సొంతంచేసుకుంటే సుదీర్ఘఫార్మాట్‌లోనూ అగ్రస్థానంలోకి వచ్చే ఛాన్స్ ఉంది. కివీస్‌పై డబుల్‌సెంచరీసాధించిన శుభ్‌మన్‌గిల్ 6724 పాయింట్లతో ఏకంగా పదిర్యాంకులు ఎదబాకి 26వ స్థానంలోకి వచ్చాడు. స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ 750పాయింట్లతో నాలుగుస్థానాలు మెరుగుపడి నాలుగోస్థానంలోకివచ్చాడు. టి20ల్లో మాత్రం సూర్యకుమార్ యాదవ్ 908 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే.




## బయోపిక్‌నుంచి తప్పుకుంటున్నా!

### పాక్ మాజీ పేసర్ షోయబ్ అఖ్తర్

**కరాచి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్‌గా ముద్రపడిన పాకిస్థాన్ పేసర్ షోయబ్ అఖ్తర్ బయోపిక్ తీస్తుండటంపై ఆయన అగ్రహం వ్యక్తంచేసారు. తన జీవితకథ ఆధారంగా రావల్పిండి ఎక్స్‌ప్రెస్ బయోపిక్‌నిర్మిస్తున్నారు. ఏడాదిచివరిలో ఈచిత్రం విడుదకావాలి. అయితే ఈప్రాజెక్టునుంచి తానువైదొలుగుతున్నట్లు అక్తర్‌ప్రకటించాడు. రావల్పిండి ఎక్స్‌ప్రెస్ రన్నింగ్ అగనెస్టది ఆడ్స్ పేరిట చిత్రాన్ని ప్రకటించారు.

మోషన్‌పోస్టర్‌కూడా అక్తర్ విడుదలచేసాడు. ఈ చిత్రం ఈ ఏడాది నవంబరు 13న విడుదకావాల్సి ఉంది. అయితే ఈలోపే అక్తర్ ప్రాజెక్టు నుంచి తప్పుకుంటున్నట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. మరోవైపు ఈబయోపిక్‌కొనసాగించినా తనపేరుపయోగించినా తన జీవితానికి సంబంధించిన ఘటనలు వాడుకున్నా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించాడు చాలారోజులపాటు జాగ్రత్తగాపరిశీలించిన తర్వాతనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. రావల్పిండిఎక్స్‌ప్రెస్‌నుంచివైదొలుగుతున్నాను. రకచ్చితంగా ఇది నా కలల ప్రాజెక్టే ఇందులో కొనసాగడానికే ప్రయత్నించా కానీ అనుకున్నట్లు జరగలేదు. ఒప్పంద ఉల్లంఘనలుజరిగాయి. విభేదాలు పరిష్కరించలేదు. దీనితో నేను ఈ చిత్రంతో నాబంధాన్ని తెంచుకుంటున్నాను చట్టపరమైన అన్ని నిబంధనలు పాటించాకే ఈప్రాజెక్టునుంచి వైదొలిగినట్లు వెల్లడించారు. 46 టెస్టులు, 163 వన్డేలు,1 5 టి20లు ఆడిన అఖ్తర్ క్రికెట్‌లో ఆతడు సాధించిన వికెట్ల కంటే ఆతడు వేసిన అత్యంత వేగవంతమైన బంతులద్వారానే పేరుతెచ్చుకున్నాడు. ఆతడు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని విసిరిన రికార్డు అక్తర్‌పేరిట ఉంది. అందుకే ఆతడిని రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అని పిలుస్తారు.

## ఆసీస్‌గ్రాండ్‌స్లామ్‌లో ఇగాస్వీటెక్ ఓటమి!



**మెల్‌బోర్న్:** టెన్నిస్‌కు పెట్టిందిపేరుగా నిలిచిన ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరుగుతున్న ఆసీస్ ఓపెన్‌గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సంచలనాలు నమోదవుతున్నాయి. పురుషులసింగిల్స్‌లో ఇప్పటికే డిఫెండింగ్ ఛాంపియన్ రాఫెల్‌నాదల్ ఓటమి చవిచూడగా మహిళల సింగిల్స్ విభాగంలో వరల్డ్‌నంబర్ వన్‌క్రీడాకారిణి ఇగా స్వీటెక్ కూడా అదే బాటలోనడిచింది. ఆదివారంజరిగిన నాలుగో రౌండ్‌లో స్వైటెక్ 4:6, 4:6 తేడాతో ఎలెనా రెబాకినా చేతిలో ఓటమిపాలయింది. కేవలం గంటన్నరలోనేముగిసిన ఆట విజేతను తేల్చింది. తొలిసెట్ కోల్పోయిన స్వీటెక్ రెండోసెట్లో పుంజుకుంటుందని అంచనా వేసారు. పేలవమైన ఆటతీరుతో మూల్యం చెల్లించింది. రెబాకినా గత ఏడాది వింబుల్డన్ గెలిచి సత్తా చాటింది. ఆసీస్ ఓపెన్‌లోనూ అదేజోరుచూపిస్తోంది. రెబాకినా జెలెనా ఓస్టాపెంకో, కోకోగాఫ్‌లమధ్య జరిగేమ ఆ్యచ్ విజేతతో క్వార్టర్‌ఫైనల్స్‌లో తలపడుతుంది. అటుపురుషుల సింగిల్స్‌లో గ్రీస్ ఆటగాడు స్టెఫానో సిట్సిపాస్ క్వార్టర్స్‌కు ప్రవేశించాడు. మూడోసీడ్ సిట్సిపాల్ ఆదివారం ఐదుసెట్లపాటు కొనసాగిన మ్యాచ్‌లో6:4,6:4, 3:6, 4:6, 6:3 తేడాతో ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్‌పై గెలిచాడు. తొలిరెండుసెట్లు సులువుగా నెగ్గిఇన సిట్సిపాస్‌కు తర్వాత రెండుసెట్లలో సిన్నర్‌నుంచి మంచి ప్రతిఘటన ఎదురయింది.సిన్నర్ వరుసగా రెండుసెట్లు నెగ్గి మ్యాచ్‌ను ఐదోసెట్‌కు లాక్కెళ్లాడు. అయితే సిట్సిపాస్ తనట్రేడ్‌మార్క్‌పవర్‌గేమ్‌తో సిన్నర్‌నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలిగాడు. చివరిసెట్‌లో భార్కీసర్వీసులు బలమైన గ్రౌండ్‌షాట్లతో సిన్నర్‌ను అచేతనంగా మార్చగలిగాడు.

## 'రెండో వన్డే ఓటమి కివీస్‌ను వెంటాడుతోంది'



రాయ్‌పూర్: భారత్‌తోజరిగిన రెండో వన్డేలో న్యూజిలాండ్ అత్యంత ఘోరంగా ఎదుర్కొన్న ఓటమి వారిని వెంటాడుతుందని మాజీ క్రికెటర్ ప్రముఖ బ్యాటింగ్‌కోచ్ సంజయ్ బంగర్ అన్నారు. కేవలం రెండు వికెట్లునష్టానికి 179 పరుగులుచేసి టీమిండియా విజయం సాధించింది. దీనిపై బంగర్ మాట్లాడుతూ ఇలాంటి ఓటములుఏజట్టుకైనా పీడకలలేనని అన్నాడు. ఇవి చాలా కాలం ఆ జట్టును వెంటాడి తీరతాయని అన్నారు న్యూజిలాండ్ అంటేనే సీమ్‌పిచ్‌లు గుర్తొస్తాయని, అలాంటిజట్టును భారత పేసర్లు ఇబ్బందిపెట్టడం అనేది చాలా కఠినమైన వాస్తవమని బంగర్‌చెప్పాడు. కివీస్‌జట్టు జీర్ణంచేసుకోడం కుదరదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్లు ఆజట్టును ఇబ్బందిపెట్టడం సాధారణవిషయం కాదని అన్నాడు. కివీస్ బ్యాటర్లకు భారత బౌలర్లందరూ చిక్కులు తెచ్చారని, భవిష్యత్తులో రెండు జట్లు ఏదైనా నాకౌట్‌మ్యాచ్ ఆడితే ఈపీడకల వాళ్లను కూర్చోనీయదని అన్నారు. ఇది ఆటగాళ్ల మనసులపై మానసికఒత్తిడిని పెంచుతుందన్నాడు. భారత జట్టును ఓడించడం అసాధ్యం అనిపిస్తుందని అన్నాడు. ఇలాంటి విజయాలు ఓడిన జట్టుపై చాలా కాలం ప్రభావంచూపిస్తాయని బంగార్ వివరించాడు. భారత పేసర్లు తమను ఇబ్బందిపెట్టారన్న నిజం కివీస్‌జట్టు చాలాకాలం జీర్ణించుకోలేదని, వరుసగా రెండు మ్యాచ్‌ల్లో భారత పేసర్ల దెబ్బకు ఆ జట్టు విలవిల్లాడటం ఆజట్టు ఇపుడిపుడే మరిచిపోలేదని స్పష్టంచేసాడు.

# 5జితో భారీగా పెరిగిన కాల్‌డ్రాప్స్!

**ముంబై, జనవరి 22:** 5జి మొబైల్ నెట్‌వర్క్ వినియోగదారులు ప్రతి ఇద్దరిలో ఒకరు కాల్ డ్రాప్స్, కనెక్షన్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం టెలికం కంపెనీలు సాధ్యమైనంత ఎక్కువగా 5జిని అన్ని



ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాయి. కానీ నాణ్యత విషయంలో వినియోగదారుల అంచనాలను ఏ మాత్రం అందుకోలేకపోతున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలకు మాత్రమే పరిమితమైన ఈ సమస్యలు ఇప్పుడు ఢిల్లీ, ముంబై సహా మెట్రో నగరాలకు కూడా విస్తరించాయని వినియోగదారులు పేర్కొంటున్నారు. దేశంలోని 185 జిల్లాల్లో మొత్తం 34 వేల మంది మొబైల్ వినియోగదారులపై లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సర్వే నిర్వహించింది. వారిలో 11వేల మంది 5జి వినియోగదారులు కాగా మిగిలిన వారు 3జి/4జి ఉపయోగిస్తున్నారు. మొత్తం 5జి వినియోగదారుల్లో వారిలో సగం మంది తమ కాల్స్‌లో 25 శాతానికిపైగా కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు అందులో చెప్పారు. తమ కాల్స్‌లో 50శాతానికిపైగా ఇదే విధమైన నాణ్యతా ఇబ్బందులు అనుభవిస్తున్నట్లు సర్వేలో పాల్గొన్న సగం మంది పేర్కొన్నారు. సేవల్లో నాణ్యతా లోపంపై టెలికం కంపెనీలు లోతైన విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం ఉందని సర్వే అభిప్రాయ పడింది. వివిధ రకాల సేవల వినియోగంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలంది. అక్టోబర్‌లో 5జి సేవలు ప్రారం భించినప్పుడు, 58 శాతం మొబైల్ వినియోగదారులు కాల్ కనెక్షన్, కాల్ డ్రాప్ విషయంలో మెరుగుదలని ఆశిస్తున్నట్లు చెప్పారు. 51శాతం మంది డేటా వేగం కోసం ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారని వెల్లడించింది. 5జి అనంతరం డేటా వేగం మెరుగుపడినట్లు అనేక మంది భావించడం శుభసూచికంగా కనిపిస్తుండగా, నాణ్యత విషయంలోనే ప్రభు త్వం, టెల్కోలు తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. టెలికం ఆపరేటర్లతో టెలికమ్యూనికేషన్స్ విభాగం అధికారులు గత నెలలో సమావేశం నిర్వహించారు. సేవలు, ప్రమా ణాల నాణ్యతను మెరుగుపరచాలని కంపెనీలను కోరారు. ప్రభుత్వ తరపున పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఫోన్ల నాణ్యతాలోపం, చట్టవిరుద్ధంగా అక్రమ బూస్టర్ లు, జామర్ల వినియోగమూ కాల్ డ్రాప్స్, డేటా సేవలపై తీవ్ర ప్రభావితం చూపుతున్నట్లు టెల్కోలు అభిప్రాయ పడ్డారు.

## నిమిషం ఇంటర్ నెట్ ఆగితే ఎంతో నష్టం!

**న్యూఢిల్లీ, జనవరి 22:** భోజనం లేకుండా మనిషి బతకొచ్చేమో కానీ సోషల్ మీడియాపుణ్యమా అని ఇంటర్ నెట్ లేనిదే క్షణం గడపడం లేదు. అదే కొంతకాలం పాటు పూర్తిగా అంతర్జాల సేవలు ఆపేస్తే, తలచుకోవడానికే భయమేసోంది. ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్నెట్ షట్ డౌన్‌కు సంబంధించిన డేటాను 'టాప్10విపిఎన్' అనే సంస్థ విశ్లేషించింది. ఆయా సమయాల్లో అంతర్జాల వినియోగం నిలిపివేయడం వల్ల ఎంత మేర నష్టం జరిగిందో పేర్కొంటూ ఓ నివేదికను విడుదల చేసింది. కోట్లాది మంది వినియోగిస్తున్న గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టా సేవలు ఆగిపోతే అన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం పడిపోతుందో చుద్దాం. భారత్‌లో 2022కిగానూ 1,533 గంటలు ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడం వల్ల 184మిలియన్ డాలర్లకుపైగానష్టపోయినట్లు టాప్10 విపిఎన్ తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు నిమిషానికి లక్షా 63వేల రూపాయలన్న మాట. 2021లో 1,157 గంటలకుగాను ఈ ఖర్చు 582.8 మిలియన్ డాలర్లుగా తేలినట్లు పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా 2022లో 50వేల95 గంటలకుగాను మొత్తం 23.8బిలియన్ డాలర్లు ఖర్చయినట్లు పేర్కొంది. 2021తో పోలిస్తే ఇది 45 శాతం అధికం కావడంవిశేషం. ఇందులో మొదటి స్థానాన్ని రష్యా ఆక్రమిం చగా, ఇరాన్, కజకిస్థాన్‌లు వెనువెంటనే ఉన్నాయి. పరిస్థితులకు అనుగుణంగా ఇంట ర్నెట్ షట్‌డౌన్‌పై ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేస్తుంటాయి. ఆయా జిల్లాలు,నగరాలు, గ్రామాల్లో కూడా అల్లర్లు, శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశమున్న చోట ప్రభుత్వాలే అంతర్జాల వినియోగాన్ని కొంత కాలం పాటు పూర్తిగా అడ్డుకుంటాయి. 2019నుంచి చూస్తే 53 దేశాల్లో ప్రధానంగా 380 సార్లు ఇంటర్నెట్ షట్‌డౌన్‌లు జరిగాయి. తద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు 41.5 బిలియన్ డాలర్ల నష్టం జరిగినట్లు అంచనా. దేశంలో 2022కి గాను 120 మిలియన్లు, 2021లో 59 మిలియన్ల జనాభా ఈ ఇంటర్నెట్ సేవలు నిలిపివేత వల్లప్రభావితమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా ఈసంఖ్య 710మిలియన్లుగా ఉంది. 2021తో పోలిస్తే 41శాతం అధికం.మొత్తం సోషల్ మీడియా 82 గంటలు బ్లాక్ చేయబడగా, ఎక్కువగా నిలిపి వేసిన సామాజిక మాధ్యమంగా ట్విట్టర్ రికార్డు సృష్టించింది.




## ప్రభుత్వ బ్యాంకుల్లో 'ఇన్వెస్కో' పెట్టుబడులు

**ముంబై, జనవరి 22:** ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ డిసెంబరు 2022లో బ్యాంకు ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల్లో వాటాలను కొనుగోలు చేసింది. డిసెంబర్ 31, 2022 నాటికి అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ షేర్ హోల్డింగ్ డేటా ప్రకారం, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 56,061 బ్యాంకు షేర్లను కొనుగోలు చేసింది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 3,21,764 షేర్లను కొనుగోలు చేసింది. ఈ రెండు స్టాక్‌లు కాకుండా, ఇన్వెస్కో మ్యూచువల్ ఫండ్ తన పోర్ట్‌ఫోలియోలో మరో ఆరు స్టాక్‌లను జోడించింది. ఆరు కొత్త పోర్ట్‌ఫోలియో స్టాక్‌లలో గెయిల్, బెర్గర్ పెయింట్స్, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు ఉన్నాయి. గత కొన్ని నెలల్లో పిఎస్‌యు బ్యాంకు షేర్లు పెట్టుబడిదారులకు భారీ రాబడిని అందించాయి. డాలర్ రేట్లు పెరగడం వల్ల క్రెడిట్ లైన్ కోసం విదేశాలకు మారిన పెద్ద కార్పొరేట్లు తమ ప్రాజెక్టు లకు క్రెడిట్ లైన్ కోసం ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకుల వైపు చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెపోరేటు పెంచు తుండడంతో పిఎస్‌యు బ్యాంకులకు సంబంధించి మార్కెట్ సెంటిమెంట్లు సానుకూలంగా ఉన్నాయి. 2023 బడ్జెట్‌కు ముందు పిఎస్‌యు బ్యాంకు షేర్లలో పెరుగుదలను ఆశిస్తున్నట్లు మోతీలాల్ ఓస్వాల్‌లోని డెరివేటివ్ అండ్ టెక్నికల్ అనలిస్ట్ చెప్పారు.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, జనవరి 22:** వ్యాపార సేవల్లో టెక్నాలజీ వినియోగాన్ని గణనీయంగా పెంచుకోవడంపై అత్యధిక శాతం స్టాక్ బ్రోకర్లు దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా తమ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) బృందంలో ఉద్యోగుల సంఖ్యను పెంచుకునే యోచనలో ఉన్నారు. బ్రోకరేజీ సంస్థల సమాఖ్య అసోసియేషన్ ఆఫ్ నేషనల్ ఎక్స్ఛేంజెస్ మెంబర్స్ ఆఫ్ ఇండియా (ఎఎన్ఎంఐ) నిర్వహించిన సర్వేలో సుమారు

## టెక్నాలజీపై స్టాక్ బ్రోకర్ల ఫోకస్

71శాతం బ్రోకరేజీలు ఈ అభిప్రాయాల ను వెల్లడించాయి. ఎఎన్ఎంఐలో 900 సంస్థలకు సభ్యత్వం ఉంది. స్టాక్ బ్రోకింగ్ పరిశ్రమలో ఆర్థిక సాంకేతికత ల పాత్ర, వాటి వల్ల ఒనగూరుతు న్న ప్రయోజనాలపై ఎఎన్ఎంఐ గత నెలలో స్టాక్‌టెక్ సర్వేను నిర్వహించింది. అధునాత రీతు ల్లో సైబర్ దాడులు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో వాటి బారిపడకుండా తమను, కస్టమర్లను రక్షించుకునేందుకు ఆర్థిక సంస్థలు టెక్నాలజీపై మరింతగా ఇన్వెస్ట్ చేయాల్సి వస్తోందని ఇందులో వెల్లడైంది. గతేడాది 39శాతం స్టాక్‌బ్రోకింగ్ కంపెనీలు ఐటి సంబంధ సమస్యలు ఎదుర్కొన్నాయి. ఎక్కువగా సాంకేతికతతో పనిచేసే ఫిన్‌టెక్ కంపెనీలు పెరుగుతుండడంతో వాటితో దీటుగా పోటీపడేందుకు సాంప్రదాయ ఆర్థిక సంస్థలు కూడా తమ టెక్నాలజీ సామర్థ్యాలను



పెంచు కోవాల్సి వస్తోంది. 2022-23లో సగటున 30శాతం పెట్టుబడులు సాంకేతికతపైనే వెచ్చించవచ్చని అంచనాలు ఉన్నాయి. సర్వే ప్రకారం వ్యాపార ప్రక్రియల్లో 33శాతం భాగం ఫిజికల్ నుంచి డిజిటల్‌కు మారాయి. డిజిటల్‌కు మారడం వల్ల ట్రేడింగ్ లావాదేవీల సమర్థత, వేగం పెరగడం, వ్యయాల తగ్గుతుండడం, అందుబాటులో ఉండే పరిస్థితి మెరుగుపడడం వంటి అంశాలు ఇందుకు కారణం.

## మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్..

**న్యూఢిల్లీ, జనవరి 22:** బ్యాంకింగ్ రంగం లో అన్ని రకాల విధాన పరమైన నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు తీసుకుంటుంది. అయితే ఈ క్రమంలో బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూల్స్ మారిన విషయం చాలా మందికి తెలియదు. గతంలో డిపాజిట్ చేసిన కాల వ్యవధి పూర్తైతే బ్యాంకు ఆటోమెటిక్‌గా అదే కాలానికి వాటిని తిరిగి రీ డిపాజిట్ చేసేది. దీనివల్ల పెట్టుబడిదారులకు ప్రయో జనం కలిగేది. కానీ మారిన రూల్స్ ప్రకారం ఇలా చేస్తే నష్టపోవాల్సి ఉంటుంది. భారత సెంట్రల్ బ్యాంకు గతకొన్ని నెలలుగా తన వడ్డీరేట్లను పెంచుకుంటూ పోతోంది. అయితే ఈ సమయంలో వడ్డీ నష్టపోకుండా ఉండాలం టే మారిన ఫిక్స్‌డ్ డిపాజిట్ రూల్స్ మనం తప్పక తెలుసుకోవాల్సిందే. లేదంటే నష్టాన్ని తప్పక భరించాల్సి ఉంటుంది. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నియమాలను మార్చింది. మారిన నిబంధనల ప్రకారం, ఇప్పుడు మీరు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత ఆ డబ్బు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే దానిపై గతంలో కంటే తక్కువ వడ్డీ పొందుతారు. అది మీ మామూలు సేవింగ్ అకౌంట్ బ్యాలెన్స్‌పై బ్యాంకు చెల్లించే తక్కువ వడ్డీకి సమానమైనదిగా ఉంటుంది. ప్రస్తుతం వడ్డీరేట్లు టర్మ్ డిపాజిట్లపై గరిష్టంగా 9% వరకు ఉండగా, సేవింగ్స్ ఖాతాలకు చెల్లించే వడ్డీ దాదాపు 4% వరకు ఉంది. రిజర్వ్ బ్యాంకు తెచ్చిన మార్పులు దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వాణిజ్య బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకుల్లో చేసే డిపాజిట్లకు వర్తిస్తుం ది. మారిన రూల్స్ ప్రకా రం డిపాజిట్ కాలం ముగిసిన తర్వాత డిపా జిటర్ దానిని క్లెయిమ్ చేయకపోతే దానికి సేవిం గ్స్ అకౌంట్‌కు చెల్లించే వడ్డీరేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిలకు సూచించిన వడ్డీరేటులో ఏది తక్కువై తే దానిని సదరు బ్యాంకు చెల్లిస్తుంది. దీని వల్ల మన డబ్బు బ్యాంకు వద్దే ఉన్నప్పటికీ, వడ్డీ ఆదాయాన్ని నష్టపోవాల్సి ఉంటుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.